RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 48, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 20 - మే - 2026 , వెల రూ.5/-

# ఈ నెల 28 నుంచే అమలుకు సన్నాహాలు

## 3 రకాలుగా సాగు భూముల విలువ సవరణ!

ఎకరా ప్రభుత్వ విలువ రూ.1.75 లక్షల నుంచి రూ.2.75 లక్షలకు

ఓఆర్ఆర్ లోపల కనిష్ఠంగా రూ.15 లక్షలు

అపార్టుమెంట్లలో చదరపు అడుగు రూ.6 వేలు



హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ భూముల ప్రభుత్వ విలువను మూడు రకాలుగా సవరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామీణ ప్రాంతాలు, జాతీయ, ప్రధాన రహదారులు, మండల కేంద్రాలు, పట్టణాలకు సమీపంలోని భూముల విలువను సవరించనున్నారు. బాహ్య వలయ రహదారి(ఓఆర్ఆర్) లోపల ప్రాంతాల్లో బహిరంగ ధరలకు, మార్కెట్ విలువకు అంతరం భారీగా ఉంది. దీంతో స్థానిక పరిస్థితులను బట్టి మార్కెట్ విలువను సవరించాలని అంచనాకు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వచ్చినట్లు తెలిసింది. మొత్తంగా సాగు, సాగేతర, స్థిరాస్తుల విలువ 50% వరకు సవరించనున్నట్లు తెలిసింది. ఈ నెల 28 నుంచి కొత్త ధరలను అమల్లోకి తీసుకురావాలని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నిర్ణయించినట్లు సమాచారం. కొద్దిరోజులుగా ఈ విషయంపై శాఖ కమిషనర్ రాజీవ్‌గాంధీ హనుమంతు యంత్రాంగంతో కసరత్తు చేస్తున్నారు. సోమవారం రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలపై ఒకేసారి ఎక్కువ మొత్తం భారంపడకుండా మిగతా..2లో



## తెలంగాణలో భానుడి భగభగలు

2లో

### ప్రజలకు బిగ్ అలర్ట్

- 45 డిగ్రీ సెల్సియస్ కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు
- ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో వడగాలులు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి
- వడగాడ్పులు ఆరోగ్య సమస్యలను కలిగించే అవకాశమున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

హైదరాబాద్: రాష్ట్రంలో రానున్న వారం రోజులపాటు గరిష్ట




2లో

### నెలరోజుల పాటు తెలంగాణ రక్షణ సేన జెండా పండగ

పార్టీ జెండా గద్దె నమూనాను ఆవిష్కరిస్తున్న కవిత

ఈ నెల 20 నుంచి జూన్ 20 వరకు నెలరోజుల పాటు జెండా పండగ నిర్వహించాలి మిగతా..2లో

# విశాఖను ఏఐ, డేటా సెంటర్ల హబ్‌గా అభివృద్ధి చేసే ప్రణాళిక

## డేటా సెంటర్ల చుట్టూ పూర్తిస్థాయి తయారీ ఎకోసిస్టమ్ నిర్మాణం

న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో ఏపీని నమ్మకమైన భాగస్వామిగా నిలుపుతాం: ఢిల్లీలో మంత్రి లోకేష్

ఢిల్లీలో 'యూఎస్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ మిషన్ టు ఇండియా" సదస్సు

పునరుత్పాదక ఇంధన రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యం

అమెరికా-భారత్ అణుశక్తి సహకారంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుందన్న లోకేష్




అమరావతి: భవిష్యత్ అణు ఇంధన (న్యూక్లియర్ ఎనర్జీ) ఆర్థిక వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్‌ను నమ్మకమైన ప్రపంచ భాగస్వామిగా నిలబెట్టడమే తమ ధ్యేయమని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ప్రపంచ న్యూక్లియర్ ఎనర్జీ పరిశ్రమ కొత్త దశలోకి ప్రవేశిస్తున్న మిగతా..2లో

## అదానీకి భారీ ఊరట.. అమెరికాలో కేసులన్నీ క్లోజ్

గౌతమ్ అదానీ, సాగర్ అదానీలపై కేసులు రద్దు





2లో

మళ్లీ కేసే వేయడానికి వీల్లేకుండా కొట్టివేత

ఆధారాలు, యూఎస్‌కు సంబంధాలు లేవని వెల్లడి

సివిల్ కేసుల కోసం 18 మిలియన్ డాలర్లు చెల్లించిన అదానీలు

## కాలిఫోర్నియా మసీదు వద్ద దారుణం.. ముగ్గురిని చంపి, ఆత్మహత్య చేసుకున్న టీనేజర్లు



2లో

కాలిఫోర్నియాలోని ఇస్లామిక్ సెంటర్ వద్ద కాల్పులు

సెక్యూరిటీ గార్డు సహా ముగ్గురు మృతి

దాడికి పాల్పడిన ఇద్దరు టీనేజర్లు ఆత్మహత్య

విద్వేషపూరిత దాడిగా పోలీసుల అనుమానం

## వాహనదారులకు షాక్.. మళ్లీ పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు

సగటున లీటర్‌పై 90 పైసలు పెంపు



2లో

అంతర్జాతీయ మార్కెట్లో 100 డాలర్లు దాటిన బ్రెంట్ క్రూడ్

హైదరాబాద్‌లో 99 పైసలు పెరిగి రూ.111.88కి చేరిన పెట్రోల్

ఢిల్లీలో రూ.98.64, ముంబయిలో రూ.107.59కి చేరిన పెట్రోల్

### మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల

# రూపు రేఖలు మార్చడమే మా లక్ష్యం

## నిర్దేశిత లక్ష్యంలోగా మావోయిస్టులను నిర్మూలించాం

మావోయిస్టులను నిర్మూలించడంలో తెలంగాణ పోలీస్ అధికారులు కీలకంగా వ్యవహరించారు

కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వెల్లడి

యాంటీ నక్సల్స్ ఆపరేషన్స్‌లో పాల్గొన్న అధికారులకు సత్కారం



హైదరాబాద్: రాబోయే ఐదేళ్లలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల రూపురేఖలు మార్చడం తమ తదుపరి లక్ష్యమని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించారు. నిర్దేశిత లక్ష్యం 2026 మార్చి 31లోగా దేశంలో మిగతా..2లో

### 'అమ్మ' క్యాంటీన్లను ఆధునికీకరించాలని

# సీఎం విజయ్ ఆదేశాలు

క్యాంటీన్ల మౌలిక సదుపాయాలను, ఆహార పదార్థాల నాణ్యతను పెంచాలని ఆదేశం

ఆహార నాణ్యత, రుచి ఆశించిన స్థాయిలో ఉండటం లేదని తన దృష్టికి వచ్చినట్లు వెల్లడి

ప్రజలకు రుచికరమైన భోజనం అందేలా చూడాలన్న విజయ్




తమిళనాడు : అన్నాడీఎంకే ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన 'అమ్మ క్యాంటీన్ల'ను రాష్ట్రవ్యాప్తంగా ఆధునికీకరించాలని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ సోమవారం ఆదేశించారు. క్యాంటీన్ల మౌలిక సదుపాయాలను, ఆహార పదార్థాల మిగతా..2లో




2లో

## ఏపీలో 16,000 ఇ-సైకిళ్లు..

### ఉద్యమంగా మార్చాలన్న సీఎం చంద్రబాబు

- ఏపీలో విద్యుత్ వాహనాల వినియోగాన్ని ఉద్యమంగా మార్చే యోచన
- స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాలకు 16,000 ఇ-సైకిళ్లు
- ఈవీ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- సులువైన రుణాల కోసం ప్రత్యేక ఎస్పీవీ ఏర్పాటుకు నిర్ణయం
- ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తామన్న ప్రభుత్వం



2లో


## జూన్ 15 నుంచి ఏపీలో ఎస్ఐఆర్ జరుగుతుందన్న సజ్జల

- ఏపీలో 'ఎస్ఐఆర్'.. అలర్ట్ గా ఉండాలంటూ పార్టీ శ్రేణులకు సజ్జల ఆదేశం
- అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు సూచన
- సమర్థవంతంగా పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని వెల్లడి

# సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే ప్రభుత్వ ధ్యేయం

## ప్రజల అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచన

- 40 వేల మందితో చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్.. సీఎంతో మాట్లాడడంపై ఉద్యోగుల హర్షం
- అవినీతి రహిత పారదర్శక పాలన అందించాలి
- వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి




అమరావతి: సుపరిపాలన, సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఒకే బృందంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. అమరావతిలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి మిగతా..2లో

## అదానీకి భారీ ఊరట.. అమెరికాలో కేసులన్నీ క్లోజ్

ఢిల్లీ: ప్రముఖ వ్యాపారవేత్త, బిలియనీర్ గౌతమ్ అదానీ, ఆయన సోదరి కుమారుడు సాగర్ అదానీలకు అమెరికా న్యాయస్థానంలో భారీ ఊరట లభించింది. న్యూయార్క్‌లో వారిపై నమోదైన హై-ప్రొఫైల్ సెక్యూరిటీస్, వైర్ ఫ్రాడ్ క్రిమినల్ కేసులను అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్ శాశ్వతంగా ఉపసంహరించుకుంది. అదానీలపై మోపిన ఆరోపణలను నిరూపించడానికి తగిన ఆధారాలు లేవని, ఈ కేసులో అమెరికాకు ఎటువంటి ప్రత్యక్ష సంబంధాలు కనపడలేదని ప్రాసిక్యూటర్లు తేల్చిచెప్పారు. దీంతో అదానీ గ్రూప్‌పై అమెరికాలో సాగుతున్న అన్ని రకాల చట్టపరమైన విచారణలకు పూర్తిగా తెరపడింది. ఈ కేసును 'విత్ ప్రిజుడీస్' కింద కోర్టు కొట్టివేసింది. అంటే ఈ కేసును భవిష్యత్తులో మళ్లీ రీ-ఓపెన్ చేయడానికి వీలుండదు. అమెరికా క్రిమినల్ నిబంధనల్లో ఇలాంటి ఉపసంహరణలు చాలా అరుదుగా జరుగుతుంటాయి. ఈ కేసులో మరింత సమయాన్ని, వనరులను వృథా చేయదలచుకోలేదని న్యాయస్థానానికి సమర్పించిన పత్రాల్లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ పేర్కొంది. 2024 చివరలో నమోదైన ఈ కేసు.. అదానీ గ్రూప్ అంతర్జాతీయ విస్తరణ ప్రణాళికలకు పెద్ద అడ్డంకిగా మారిన తరుణంలో ఈ తీర్పు రావడం గ్రూప్‌నకు కలిసొచ్చే అంశం. భారతదేశంలో సౌర విద్యుత్ కాంట్రాక్టుల కోసం అదానీ రూ.2,000 కోట్లకు పైగా లంచాలు ఇచ్చారని, ఆ విషయాన్ని అమెరికా ఇన్వెస్టర్ల దాచారని అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. ఈ కేసు పూర్తిగా క్లోజ్ కావడానికి ముందు అదానీ గ్రూప్ అమెరికా ప్రభుత్వ విభాగాలతో కొన్ని సివిల్ సెటిల్‌మెంట్లు చేసుకుంది. సోలార్ ప్రాజెక్టుల డిస్‌క్లోజర్ల వివాదంలో గౌతమ్ అదానీ 6 మిలియన్ డాలర్లు, సాగర్ అదానీ 12 మిలియన్ డాలర్ల జరిమానా చెల్లించడానికి యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్‌తో ఒప్పందం కుదుర్చుకొన్నారు. అలాగే ఇరాన్ నుంచి ఎల్పీజీ దిగుమతుల ద్వారా అమెరికా ఆంక్షలను ఉల్లంఘించారనే ఆరోపణలపై అదానీ ఎంటర్‌ప్రైజెస్.. యూఎస్ ట్రెజరీ విభాగానికి 275 మిలియన్ డాలర్లు చెల్లించి ఆ వివాదాన్ని కూడా పరిష్కరించుకుంది. ఈ సెటిల్‌మెంట్లు అన్నింటిలోనూ అదానీ గ్రూప్ తమ తప్పును అంగీకరించకుండానే వివాదాలను ముగించడం గమనార్హం. అదానీ తరపున రంగంలోకి దిగిన సలివన్ - క్రామ్‌వెల్ వంటి ఐదు టాప్ అమెరికన్ న్యాయ సంస్థలు ఈ కేసు అమెరికా పరిధిలోకి రాదని గట్టిగా వాదించాయి. నిందితులు భారతీయులు, ప్రాజెక్టులు భారతదేశంలోనే జరిగాయి.. అలాగే బాండ్ల వల్ల ఇన్వెస్టర్లకు ఎలాంటి నష్టాలు రాలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. లంచం ఆరోపణలను మోపడానికి తగిన ఆధారాలు లేకపోవడంతోనే ప్రాసిక్యూటర్లు దీనిని సెక్యూరిటీస్ ఫ్రాడ్‌గా మార్చారని అదానీ లాయర్లు వాదించారు. చివరికి ఈ వాదనలతో ఏకీభవించిన అమెరికా న్యాయశాఖ.. కేసును పూర్తిగా కొట్టివేస్తూ నిర్ణయం తీసుకుంది.

## నెలరోజుల పాటు తెలంగాణ రక్షణ సేన జెండా పండగ

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: ఈ నెల 20 నుంచి జూన్ 20 వరకు నెలరోజుల పాటు జెండా పండగ నిర్వహించాలని తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.. తమ శ్రేణులకు సూచించారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర జనరల్ బాడీ సమావేశంలో జెండా గద్దెల నమూనాను ఆమె ఆవిష్కరించారు. పార్టీ జెండా గద్దె దిగువభాగం ఒక అడుగు ఎత్తులో, పైభాగం మరో రెండు అడుగుల ఎత్తులో ఉంటుందని తెలిపారు. జెండా గద్దె అడుగు భాగంలో ఆకుపచ్చ రంగు, పైభాగంలో ఉండే జెండా గద్దెకు పసుపురంగు.. దాని మధ్యలో తెలంగాణ పటం నీలిరంగులో ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ పటం మధ్యలో ఆంగ్ల అక్షరాల్లో టీఆర్ఎస్ అని రాయాలని చెప్పారు. గద్దె అడుగు భాగంలో ఉండే ఆకుపచ్చ రంగు మధ్యలో తెలుగులో తెలంగాణ రక్షణ సేన అని రాయాలన్నారు.

## జూన్ 15 నుంచి ఏపీలో ఎస్ఐఆర్ జరుగుతుందన్న సజ్జల

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం నేపథ్యంలో వైసీపీ తన క్యాడర్‌ను ఈ కార్యక్రమం కోసం సిద్ధం చేస్తోంది. పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్లమెంటరీ పరిశీలకులతో నిర్వహించిన కీలక సమావేశంలో వైసీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ ఓటర్ల సవరణ ప్రక్రియ జూన్ 15న ప్రారంభమై సెప్టెంబర్ వరకు అత్యంత కీలకమైన దశల వారీగా సాగనుందని ఆయన వివరించారు. సజ్జల వెల్లడించిన షెడ్యూల్ ప్రకారం, జూన్ 15 నుంచి జులై 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా ఇంటింటి సర్వే నిర్వహిస్తారు. అనంతరం జులై 21న ముసాయిదా (డ్రాఫ్ట్) ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరుగుతుంది. ఆ తర్వాత ఓటర్ల నుంచి వచ్చే అభ్యంతరాల స్వీకరణ, వాటి పరిష్కార ప్రక్రియను పూర్తి చేసి, చివరగా సెప్టెంబర్ 22న తుది ఓటర్ల జాబితాను అధికారికంగా విడుదల చేస్తారు. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాగే ఈ ఎస్ఐఆర్ ప్రక్రియ అత్యంత ప్రాధాన్యత కలిగినది కావడంతో, పార్టీ తరపున నియమించిన కమిటీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. ఈ ఓటర్ల సవరణ క్రతువులో బూత్ లెవల్ ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకమని సజ్జల స్పష్టం చేశారు. బూత్ లెవల్ ఆఫీసర్లతో (బీఎల్ఓ) నిరంతరం సమన్వయం చేసుకుంటూ, వైసీపీ సానుభూతిపరుల ఓట్లు ఎట్టి పరిస్థితుల్లోనూ జాబితా నుండి తొలగించబడకుండా డ్రాఫ్ట్ స్థాయిలోనే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం బీఎల్ఏలకు త్వరలోనే ప్రత్యేక ఓరియెంటేషన్, శిక్షణ ఇస్తామని ప్రకటించారు. ఇది 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' కావడం వల్ల ఒకసారి ఓటు తొలగిస్తే మళ్లీ చేర్చడం చాలా కష్టమని, ఎన్యూమరేషన్ ఫామ్ ఇస్తేనే ఓటు భద్రంగా ఉంటుందనే విషయాన్ని క్షేత్రస్థాయిలో ఓటర్లకు వివరించి వారిని చైతన్యపరచాలన్నారు. ఈ సుదీర్ఘ ప్రక్రియలో సమర్థవంతంగా పనిచేసి, బాధ్యతలను నెరవేర్చే బీఎల్ఏలకు రాబోయే రోజుల్లో పార్టీలో తగిన గుర్తింపు, పురస్కారాలు తప్పకుండా ఉంటాయని సజ్జల రామకృష్ణారెడ్డి భరోసా ఇచ్చారు.

## కాలిఫోర్నియా మసీదు వద్ద దారుణం.. ముగ్గురిని చంపి, ఆత్మహత్య చేసుకున్న టీనేజర్లు

ఢిల్లీ: కాలిఫోర్నియాలోని శాన్ డియాగోలో దారుణం జరిగింది. స్థానిక ఇస్లామిక్ సెంటర్ వెలుపల ఇద్దరు టీనేజర్లు జరిపిన కాల్పుల్లో సెక్యూరిటీ గార్డు సహా ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనను విద్వేషపూరిత దాడి (హేట్ క్రైమ్) కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సోమవారం మధ్యాహ్నానికి కొంచెం ముందు ఈ ఘటన జరిగింది. శాన్ డియాగో కౌంటీలోనే అతిపెద్దది అయిన ఈ మసీదు ప్రాంగణం వెలుపల కాల్పులు జరగడంతో తీవ్ర భయాందోళన నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, భవనం బయట ముగ్గురు పురుషుల మృతదేహాలను గుర్తించారు. మృతుల్లో ఒకరు సెక్యూరిటీ గార్డు కాగా, ఆయన ధైర్యం వల్ల పెను ప్రమాదం తప్పి ఉండొచ్చని అధికారులు తెలిపారు. దాడి జరిగిన కొద్దిసేపటికే, సమీపంలోని వీధిలో పార్క్ చేసిన వాహనంలో 17, 19 ఏళ్ల వయసున్న ఇద్దరు యువకుల మృతదేహాలను పోలీసులు కనుగొన్నారు. ముగ్గురిని చంపిన తర్వాత వారు తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. నిందితుల్లో ఒకరు తమ తల్లిదండ్రుల తుపాకీని తీసుకువచ్చినట్లు, జాతి అహంకారాన్ని ప్రస్తావిస్తూ రాసిన సూసైడ్ నోట్‌ను వదిలి వెళ్లినట్లు తెలిసింది. వారి ఆయుధాల్లో ఒకదానిపై విద్వేషపూరిత సందేశాలు రాసి ఉన్నట్లు కూడా దర్యాప్తు అధికారులు వెల్లడించారు. ఈ కేసు దర్యాప్తులో ఎఫ్‌బీఐ కూడా పాలుపంచుకుంటోంది. దాడి సమయంలో మసీదు ప్రాంగణంలోని పాఠశాలలో ఉన్న పిల్లలందరూ సురక్షితంగా ఉన్నారని, ఎవరికీ ఎలాంటి హాని జరగలేదని శాన్ డియాగో పోలీస్ చీఫ్ స్కాట్ వాల్ తెలిపారు. ఇదిలా ఉండగా, మసీదుకు కొన్ని బ్లాకుల దూరంలో ఓ వ్యక్తిపై కాల్పులు జరిగినట్లు సమాచారం అందినా, ఆ ఘటనకు ఈ దాడికి సంబంధం ఉందా లేదా అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదని పోలీసులు పేర్కొన్నారు.

## వాహనదారులకు షాక్.. మళ్లీ పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు

ఢిల్లీ: దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు మరోసారి పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు భారీగా పెరగడంతో.. దేశంలో ఇంధన ధరలను పెంచుతూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. గ్లోబల్ మార్కెట్ ఒడిదొడుకుల కారణంగా ఇటీవలే లీటర్ పెట్రోల్, డీజిల్‌పై ఏకంగా రూ.3 పెంచిన సంగతి తెలిసిందే. ఆ భారం మరువక ముందే ఇప్పుడు మళ్లీ రేట్లు పెరిగాయి. తాజా సవరణ ప్రకారం.. దేశవ్యాప్తంగా సగటున లీటర్ పెట్రల్, డీజిల్‌పై 90 పైసలు పెరిగింది. ప్రాంతాన్ని బట్టి ఈ పెంపులో స్వల్ప తేడాలుంటాయి. హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ 99 పైసలు పెరిగి రూ.111.88కి చేరింది. డీజిల్ ధర సైతం 99 పైసలు ఎగబాకి రూ.99.95గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర 87 పైసలు పెరిగి రూ.98.64కి చేరింది. అలాగే డీజిల్ ధర 91 పైసలు పెరిగి రూ.91.58గా నమోదైంది. కోల్‌కతాలో 96 పైసలు పెరగడంతో అక్కడ లీటర్ పెట్రోల్ ధర రూ.109.70కి చేరింది. ముంబయిలో 91 పైసలు పెరిగి రూ.107.59కి, చెన్నైలో 82 పైసలు పెరిగి రూ.104.49కి పెట్రోల్ రేట్లు చేరుకున్నాయి. పెట్రోల్‌తో పాటు డీజిల్ ధరలు కూడా భారీగానే పెరిగాయి. కోల్‌కతా, ముంబయి నగరాల్లో లీటర్ డీజిల్‌పై 94 పైసల చొప్పున పెరిగింది. దీనితో కోల్‌కతాలో డీజిల్ ధర రూ.96.07కి, ముంబయిలో రూ.94.08కి చేరింది. పశ్చిమాసియాలో అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు, యుద్ధ వాతావరణం కారణంగా సరఫరా నిలిచిపోతుందనే ఆందోళనలతో అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర ఏకంగా 100 డాలర్ల మార్కును దాటేసింది. ఈ ప్రభావమే దేశీయంగా ఇంధన ధరల పెరుగుదలకు కారణమైంది.

## తెలంగాణలో భానుడి భగభగలు.. ప్రజలకు బిగ్ అలర్ట్

హైదరాబాద్: రాష్ట్రంలో రానున్న వారం రోజులపాటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదు కానున్నట్లు వాతావరణ గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీ సెల్సియస్ అధికంగా ఉత్తర ప్రాంత జిల్లాల్లో చాలాచోట్ల 45 డిగ్రీ సెల్సియస్ కంటే ఎక్కువ ఉష్ణోగ్ర తలు నమోదు కావొచ్చని హెచ్చరం చింది. రాష్ట్రంలో చాలా చోట్ల ఉష్ణోగ్రతలు సాధారణంకంటే 1 నుంచి 2 డిగ్రీలు అధికంగా నమోదయ్యాయి. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో వడగాలులు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని వాతావరణ శాఖ వివరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల బయటకు వెళ్లొద్దని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే ఆదిలాబాద్‌లో గరిష్ఠ ఉష్ణో గ్రత 44.3 డిగ్రీ సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రత నల్లగొండలో 24.6 డిగ్రీ సెల్సియస్‌గా నమోదైంది. ఈ సందర్భంగా వాతావరణ శాఖ కీలక సూచనలు చేసింది. వడగాడ్పులు ఆరోగ్య సమస్యలను కలిగించే అవకాశమున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరింది. సాధారణంగా తీసుకునే జాగ్రత్తలే కాకుండా అత్య వసరమైతే తప్ప మండే ఎండల్లో (మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు) అసలు బయటకు వెళ్లకపోవడమే మంచిదని సూచించింది. మండుటెండల్లో తగిన జాగ్రత్తలు తీసుకోకుండా బయట తిరిగితే వాంతులు, వికారంతో పాటు శరీరం పొడిగా, ఎర్రబారే అవకాశముందని పేర్కొంది. అంతేకాకుండా తీవ్ర తలనొప్పి, ఆందోళన, తలతిరగడం, స్పృహ కోల్పోయే అవకాశమూ ఉందని.. కండరాలు బలహీనపడి తిమ్మిర్లు రావచ్చని వివరించింది. కొన్నిసార్లు కోమాలోకి వెళ్లాల్సిన పరిస్థితులు కూడా వస్తాయని హెచ్చరించింది. ఇలాంటి సంకేతాలు కనిపిస్తే తగిన వైద్య సహాయం తీసుకోవాలని స్పష్టంచేసింది.

## ఈ నెల 28 నుంచే అమలుకు సన్నాహాలు

మొదటి పేజి తరువాయి

అమల్లోకి తేవాలని ఆయన సూచించినట్లు తెలిసింది. ఒకట్రెండు రోజుల్లో తుది నిర్ణయం తీసుకోవాలనే అంచనాకు వచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో విశ్వసనీయ సమాచారం మేరకు సవరించనున్న అంచనాల వివరాలిలా ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఎకరా ప్రభుత్వ మార్కెట్ విలువ కనిష్ఠంగా రూ.1.75 లక్షలు ఉండగా రూ.2.75 లక్షలకు సవరించనున్నారు. ఓఆర్ఆర్ లోపల ఎకరా ప్రభుత్వ విలువ రూ.8.75 లక్షలు ఉండగా కనిష్ఠంగా రూ.15 లక్షలకు సవరించాలని నిర్ణయించారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న ప్రాంతాల్లో భూముల ధర బహిరంగ మార్కెట్లో భారీగా ఉంది. వట్టినాగులపల్లి తదితర ప్రాంతాల్లో ఎకరా రూ.70-80 కోట్లు పలుకుతోంది. మరికొన్నిచోట్ల రూ.150 కోట్లు కూడా ఉంది. ప్రభుత్వ విలువ రూ.2-2.5 కోట్ల వరకే ఉంది. దీనిని రూ.4 కోట్లు చేయనున్నారు.

అపార్ట్‌మెంట్ల చ.అడుగు విలువ రూ.6 వేలకు

రాష్ట్రంలో అపార్ట్‌మెంట్ల బహిరంగ ధరలను పరిగణనలోకి తీసుకుని రిజిస్ట్రేషన్ల మార్కెట్ విలువను ప్రభుత్వం సవరించనుంది. ఈ క్రమంలో ఫ్లాట్ల చ.అడుగు విలువ 75% వరకు పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం చదరపు అడుగు రూ.3,500 నుంచి రూ.4 వేలు ఉన్నచోట దాదాపు రూ.6 వేలకు పెంచనుంది.

అదనంగా రూ.1,500 కోట్ల రాబడి

స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వార్షిక రాబడి ప్రస్తుతం రూ.15 వేల కోట్ల వరకు ఉంది. అధికంగా హైదరాబాద్ నగర శివార్లలోని భూములు, స్థలాల రిజిస్ట్రేషన్లు, అపార్ట్‌మెంట్లు, హైరైజ్డ్ భవనాలు, విల్లాల రిజిస్ట్రేషన్ల ద్వారా వస్తోంది. అయినప్పటికీ బహిరంగ ధరలకు, ప్రభుత్వ విలువకు మధ్య పెద్దఎత్తున అంతరం ఉంది. 2021, 2022లో చివరిసారి వీటి సవరణ జరిగింది. దీనిని దృష్టిలో పెట్టుకుని బహిరంగ ధరలకు అనుగుణంగా సవరణ చేపట్టాలని నిర్ణయించారు. దీనివల్ల ఏటా రూ.1,500 కోట్ల వరకు రాబడి పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుత సవరణ అమలు అనంతరం ఆరు నెలల తరువాత సమీక్ష చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. ప్రముఖ ఆర్థికవేత్త అరవింద్ సుబ్రహ్మణ్యం సూచనల మేరకు ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు సమాచారం.

350 ప్రాంతాల్లో ఒక్కో మాదిరి

హైదరాబాద్ మహానగరం పరిధిలో ధరలు ఒక్కో ప్రాంతంలో ఒక్కో మాదిరి ఉన్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని 350 ప్రాంతాల్లో ఒక్కో తరహాలో పెంపు చేపట్టాలని భావిస్తున్నారు. ఉదాహరణకు జూబ్లీహిల్స్ ప్రాంతంలో కొన్నిచోట్ల ప్రభుత్వ విలువ చదరపు గజం రూ.80 వేల వరకు ఉండగా దీనిని రూ.90 వేలకు సవరించనున్నారు.

వాణిజ్య ప్రాంతాల్లో.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాణిజ్య ప్రాంతాల్లో విలువ సవరణ ఒకే తరహాలో ఉండేలా కసరత్తు చేస్తున్నారు. ఫ్లాట్ల చదరపు అడుగు ధర బహిరంగ మార్కెట్లో రూ.8 వేల నుంచి రూ.12 వేల వరకు ఉంది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొన్నిచోట్ల రూ.7,800 వరకు ఉంది. ఈ క్రమంలో అన్ని ప్రాంతాలను దృష్టిలోపెట్టుకుని ప్రభుత్వ విలువను రూ.6,600 చేయాలని భావిస్తున్నారు. 100 అడుగుల రోడ్లు, ఇతర అనుసంధాన రోడ్లు ఉన్న ప్రాంతాల్లో విలువ పెంపును అక్కడి బహిరంగ మార్కెట్‌ను అనుసరించి చేపట్టనున్నారు.

## సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే ప్రభుత్వ ధ్యేయం

మొదటి పేజి తరువాయి

ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సుమారు 40 వేల మంది ఉద్యోగులు ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొనగా, ప్రభుత్వ ప్రాధాన్యతలను, పనితీరును సీఎం వారికి వివరించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి ఉద్యోగులు నేరుగా ముఖ్యమంత్రితో మాట్లాడే అవకాశం కల్పించారు. కాకినాడ జిల్లాకు చెందిన ఓ ఉద్యోగి గృహ నిర్మాణ పథకంపై కొన్ని విలువైన సూచనలు చేయగా, సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. "మీరు మంచి సూచన చేశారు, తప్పకుండా అమలు చేస్తాం" అని ఆ ఉద్యోగికి హామీ ఇచ్చారు. సీఎంతో మాట్లాడే అవకాశం లభించడంపై పలువురు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సేవలపై ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ ఆధారంగా సంతృప్తికర సేవలు అందించడంలో నెల్లూరు, తూర్పుగోదావరి, పల్నాడు జిల్లాల కలెక్టర్లు తొలి మూడు స్థానాల్లో నిలిచారని సీఎం అభినందించారు. "విధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెడుతున్నాం. అందరి సమష్టి కృషితోనే మనకు 'బెస్ట్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు దక్కింది. ప్రభుత్వ యంత్రాంగంలోని ప్రతీ ఒక్కరి సహకారంతో వ్యవస్థలు మెరుగుపడ్డాయి" అని చంద్రబాబు అన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా పది సూత్రాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గడిచిన 23 నెలల్లో రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని, తద్వారా 24 లక్షల ఉద్యోగాలకు అవకాశాలు వచ్చాయని వివరించారు. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, ఆమ్కా (ఏఎంసీఏ) వంటి కీలక ప్రాజెక్టులు రాష్ట్రానికి వచ్చాయని, త్వరలోనే బీపీసీఎల్ వంటి మరో భారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. ఆమ్కా ప్రాజెక్టుతో పుట్టపర్తి-బెంగళూరు మధ్య ఏరో స్పేస్ సిటీగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆర్థికేతర సమస్యలను 100 శాతం పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. "ప్రభుత్వ పాలనలో వేగం పెరగాలి. ఆమ్కా ప్రాజెక్టుకు కేవలం 36 రోజుల్లోనే అనుమతులు ఇచ్చి శంకుస్థాపన చేశాం. ఈ వేగం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. పాలనలో ఎక్కడా అవినీతి కనిపించకూడదు, పూర్తి పారదర్శకతతో పనిచేయాలి. ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం కలిగేలా మన పనితీరే బ్రాండ్‌గా మారాలి" అని చంద్రబాబు స్పష్టం చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, చిన్న సమస్య అయినా వెంటనే స్పందించి పరిష్కరించాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల రూపు రేఖలు మార్చడమే మా లక్ష్యం

మొదటి పేజి తరువాయి

2026 మార్చి 31లోగా దేశంలో మావోయిస్టులను నిర్మూలించడంలో కృషి చేసిన పోలీసులు, భద్రతా బలగాలను జగదల్‌పూర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అభినందించారు. దీంతోపాటు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కొత్తగా అందుబాటులోకి వచ్చిన సేవా కేంద్రాలను నేతనార్ గ్రామంలో అమిత్ షా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. తమ దగ్గర అభివృద్ధి జరగకపోవడం వల్లే ఆయుధాలు చేపట్టామనే తప్పుడు ప్రచారం చేస్తూ మావోయిస్టులు బస్తర్ ప్రాంతానికి తీరని అన్యాయం చేశారని విమర్శించారు. ఇటీవల మూడు వేల మంది మావోయిస్టులు లొంగిపోతే, అందులో రెండు వేల మందికి కనీసం రాయడం, చదవడం రాదని, ఈ ప్రాంతానికి మావోయిస్టులు చేసిన అన్యాయాలకు ఇదో ఉదాహరణ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేసిన కృషితో ఈ ప్రాంతం నుంచి మావోయిస్టులను నిర్మూలించామని పేర్కొన్నారు.

15 శాతం బస్తర్ ఆదివాసీల కోసం...

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ సూచనలతో బస్తర్‌లో గుజరాత్ తరహాలో పాడి పరిశ్రమ అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించిందని అమిత్ షా చెప్పారు. ఇకపై వచ్చే ఉద్యోగాల భర్తీ ప్రకటనల్లో 15 శాతం ఉద్యోగాలను బస్తర్ ఆదివాసీల కోసం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన మావోయిస్టులను నిర్మూలించేందుకు 2018 నుంచి విస్తృత ప్రయత్నాలు జరిగాయని అమిత్‌షా అన్నారు. ఢిల్లీలో పెద్ద పెద్ద భవనాల్లో కూర్చుని కాగితాలు, కంప్యూటర్ల మీద ఎన్నో ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించడానికి 2026 మార్చి 31వ తేదీని గడువుగా పెట్టుకున్నామని అమిత్ షా గుర్తుచేశారు. పై స్థాయిలో ఎన్ని ప్లాన్లు వేసినా వాటి క్షేత్రస్థాయిలో ఎలా అమలు చేస్తారనేది కీలకమని, ఆ విషయంలో వివిధ రాష్ట్రాల పోలీసు విభాగాలు, పారా మిలిటరీ బలగాలు, స్పెషల్ ఫోర్సులు తమ ప్రాణాలను పణంగా పెట్టి పని చేశాయని కితాబునిచ్చారు. ఆ ఆపరేషన్‌లో పాల్గొన్న బలగాలకు ఆయన అభినందనలు తెలిపారు.

తెలంగాణకు అభినందనలు

బస్తర్‌లో మావోయిస్టుల ప్రభావం తీవ్రంగా ఉన్నప్పటికీ ఆ పార్టీకి దిశానిర్దేశం చేసే నేతల్లో ఎక్కువ మంది తెలంగాణకు చెందిన వారున్నారు. దీంతో నిర్దేశిత గడువులోగా మావోయిస్టులను నిర్మూలించడంలో తెలంగాణ పోలీస్ అధికారులు కీలకంగా వ్యవహరించారు. ఈ నేపథ్యంలో జగదల్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ భద్రతా సలహాదారు శివధర్‌రెడ్డి (మాజీ డీజీపీ), తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్, మల్కాజ్‌గిరి సీపీ బి.సుమతి (ఎస్ఐబీ మాజీ చీఫ్), డీజీపీ ఆపరేషన్స్ (ఆక్టోపస్, గ్రేహౌండ్స్) అనిల్ కుమార్‌ను అమిత్‌షా సత్కరించారు. మావోయిస్టు కార్యకలాపాల నిరోధానికి శివధర్‌రెడ్డి విశేష కృషి చేశారని కొనియాడారు.

## 'అమ్మ' క్యాంటీన్లను ఆధునికీకరించాలని సీఎం విజయ్ ఆదేశాలు

ఆహార పదార్థాల నాణ్యతను పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ క్యాంటీన్లలో ఆహార నాణ్యత, రుచి ఆశించిన స్థాయిలో ఉండటం లేదని ముఖ్యమంత్రి దృష్టికి వచ్చింది. దీంతో ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. క్యాంటీన్ల వద్ద సౌకర్యాలు, సదుపాయాలు మెరుగుపరచాలని ఆదేశించారు. కొత్త వంట పాత్రలు, సామాగ్రి అందించాలని అన్నారు. ప్రజలకు రుచికరమైన భోజనం అందేలా చూడాలని సూచించారు. ఈ అమ్మ క్యాంటీన్లు జయలలిత హయాంలో ఏర్పాటయ్యాయి. మద్దతుదారులు, పార్టీ కార్యకర్తలచే ఆప్యాయంగా 'అమ్మ' అని పిలుచుకునే జయలలిత పుట్టినరోజున, 2013 ఫిబ్రవరి 24న ఈ క్యాంటీన్లు ప్రారంభమయ్యాయి. మొదట చెన్నైలో ప్రారంభమైన ఈ క్యాంటీన్లను అనంతరం పట్టణాలు, నగరాలకు విస్తరించారు. 2021లో డీఎంకే అధికారంలోకి వచ్చాక మరో 200 క్యాంటీన్లను ప్రారంభించింది. ఇప్పుడు విజయ్ అదే సంప్రదాయాన్ని కొనసాగించారు. గ్రేటర్ చెన్నై మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 383 అమ్మ క్యాంటీన్లు ఉండగా, స్థానిక సంస్థల పరిధిలో 237 క్యాంటీన్ల ద్వారా పేదలకు తక్కువ ధరకు భోజనం అందిస్తున్నారు. రూపాయికే ఇడ్లీ, రూ.3కు పొంగలి, రూ.5కి భోజనం అందిస్తున్నారు.

## విశాఖను ఏఐ, డేటా సెంటర్ల హబ్‌గా అభివృద్ధి చేసే ప్రణాళిక

మొదటి పేజి తరువాయి

తరుణంలో ఇది అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. న్యూఢిల్లీలో న్యూక్లియర్ ఎనర్జీ ఇనిస్టిట్యూట్ (ఎన్ఈఐ), యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరం (యూఎస్ఐఎస్ పీఎఫ్) సంయుక్తంగా నిర్వహించిన "యూఎస్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ మిషన్ టు ఇండియా" సదస్సులో లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ, "ఆధునిక న్యూక్లియర్ సాంకేతికతలైన స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లు, తదుపరి తరం రియాక్టర్ సిస్టమ్స్‌కు విస్తృత అవకాశాలున్నాయి. భారత్‌లో ఇంజనీరింగ్ ప్రతిభ, తయారీ రంగంలో నైపుణ్యం, తక్కువ ఖర్చుతో కూడిన ఉత్పత్తి వంటివి కలిసొచ్చే అంశాలు. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు పారిశ్రామిక మౌలిక వసతులు, పోర్టులు, లాజిస్టిక్స్, వేగవంతమైన అమలు సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఇది భారతదేశానికి, ఏపీకి ఒక చరిత్రాత్మక అవకాశం" అని వివరించారు. రాష్ట్రానికి ఉన్న సువిశాల తీరప్రాంతం, శక్తివంతమైన పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, పారిశ్రామిక కారిడార్లు, ప్రతిష్టాత్మక పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ ఎకోసిస్టమ్ వంటివి అదనపు ప్రయోజనాలని తెలిపారు. పారిశ్రామికీకరణలో వేగం, అమలు అత్యంత ముఖ్యమని, ఇందులో న్యూక్లియర్ ఎకోసిస్టమ్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. ప్రపంచ దేశాలు ఆర్థికవృద్ధి, పారిశ్రామిక వ్యాప్తి, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, కర్బన ఉద్గారాల తగ్గింపు వంటివి ఏకకాలంలో ఎలా సాధించాలని ఆలోచిస్తున్నాయని లోకేష్ అన్నారు. వాతావరణ మార్పులపై ఇచ్చిన హామీలను పాటిస్తూ, ఏఐ యుగానికి అవసరమైన విద్యుత్‌ను తక్కువ ఖర్చుతో, సురక్షితంగా ఎలా అందించాలన్నది పెద్ద సవాల్ అని పేర్కొన్నారు. "ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఆకాంక్షలు విస్తృతంగా ఉన్న నేపథ్యంలో ఇంధన భద్రత (ఎనర్జీ సెక్యూరిటీ) మాకు అత్యంత ప్రాధాన్య అంశం. నేడు ఏపీ దేశంలోనే కీలకమైన పారిశ్రామిక, డిజిటల్ కేంద్రంగా మారుతోంది," అని లోకేష్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో కొత్త పారిశ్రామిక కారిడార్లను నిర్మిస్తున్నామని, ఎలక్ట్రానిక్స్ తయారీ సామర్థ్యాన్ని పెంచుతున్నామని లోకేష్ తెలిపారు. విశాఖపట్నాన్ని ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని, అక్కడ 6 గిగావాట్ల సామర్థ్యం గల డేటా సెంటర్లు రాబోతున్నాయని వెల్లడించారు. భవిష్యత్ పరిశ్రమలకు భారీ పరిమాణంలో, 24/7 నిరంతరాయంగా, కాలుష్యరహిత, తక్కువ ఖర్చుతో కూడిన విద్యుత్ అవసరమని, అందుకే ఇంధన ప్రణాళిక ఆర్థిక ప్రణాళికలో కీలకంగా మారిందని వివరించారు. "మా ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా రెన్యూవబుల్స్, స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్‌మిషన్, గ్రిడ్ ఆధునీకరణ వంటి రంగాల్లో సుమారు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను లక్ష్యంగా పెట్టుకున్నాం," అని ఆయన ప్రకటించారు. భవిష్యత్ పారిశ్రామిక వృద్ధికి కేవలం పునరుత్పాదక శక్తి సరిపోదని తాము వాస్తవికంగా ఆలోచిస్తున్నామని లోకేష్ అన్నారు. ఏఐ కంప్యూటింగ్ విస్తరిస్తున్న కొద్దీ విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరుగుతోందని, ఒక హైపర్‌స్కేల్ ఏఐ-నేటివ్ డేటా సెంటర్ ఒక మధ్యస్థ పట్టణానికి సమానమైన విద్యుత్‌ను వినియోగిస్తుందని ఉదహరించారు. గ్లోబల్ కంపెనీలు విశాఖలో గిగావాట్ సామర్థ్యంగల ఏఐ-నేటివ్ డేటా సెంటర్ల ఏర్పాటుకు ముందుకొస్తున్నాయని, వీటికి భారీ విద్యుత్ అవసరమవుతుందని తెలిపారు. తమ దృష్టిలో డేటా సెంటర్ అంటే కేవలం సర్వర్లతో కూడిన భవనాలకు ఆతిథ్యమివ్వడం కాదని, దాని చుట్టూ ఒక పూర్తిస్థాయి తయారీ ఎకోసిస్టమ్‌ను నిర్మించడమే తమ లక్ష్యమని లోకేష్ స్పష్టం చేశారు. కూలింగ్ సిస్టమ్స్, పవర్ ఎలక్ట్రానిక్స్, ట్రాన్స్‌ఫార్మర్లు, బ్యాటరీ స్టోరేజ్ వంటి వాటిని స్థానికంగా తయారు చేయడాన్ని ప్రోత్సహిస్తామని తెలిపారు. ఏఐ టెక్నీషియన్లు, ఎనర్జీ ఇంజనీర్ల కోసం ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి సంస్థలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. న్యూక్లియర్ ఎనర్జీని కూడా ఒక పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థగా చూడాలని లోకేష్ అభిప్రాయపడ్డారు. కేవలం విద్యుత్ ఉత్పత్తికే పరిమితం కాకుండా, పూర్తి న్యూక్లియర్ వాల్యూ చైన్‌లో భాగస్వామ్యం కావడమే ఏపీకి దీర్ఘకాలిక అవకాశమని అన్నారు. కీలక విడిభాగాలు తయారు చేయడం, అత్యాధునిక ఇంజనీరింగ్ సామర్థ్యాలు నిర్మించడం, ప్రపంచస్థాయి భద్రతా ప్రమాణాలు నెలకొల్పడం, భవిష్యత్ వర్క్‌ఫోర్స్‌కు శిక్షణ ఇవ్వడం వంటి వాటిపై దృష్టి సారిస్తామని వెల్లడించారు. న్యూక్లియర్ ప్రాజెక్టులకు బదులుగా న్యూక్లియర్ పారిశ్రామిక ఎకోసిస్టమ్‌లను నిర్మించడానికి ఇదే సరైన సమయమని లోకేష్ పేర్కొన్నారు. అణుశక్తి విశ్వసనీయ బేస్‌లోడ్ విద్యుత్‌ను అందిస్తుందని, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని, దీర్ఘకాలంలో పోటీ ధరలకు విద్యుత్‌ను అందిస్తుందని వివరించారు. ఆధునిక న్యూక్లియర్ టెక్నాలజీల వల్ల భద్రతా ప్రమాణాలు కూడా గణనీయంగా మెరుగుపడ్డాయని గుర్తుచేశారు. ఏఐ విప్లవం వల్ల ఇంధనానికి డిమాండ్ పెరిగిందని, దీనివల్ల న్యూక్లియర్ ఎనర్జీ ప్రాముఖ్యతను ప్రపంచ దేశాలు గుర్తిస్తున్నాయని లోకేష్ అన్నారు. "ఏఐ భవిష్యత్తు ఇంధన భవిష్యత్తుపై ఆధారపడి ఉంటుంది. భవిష్యత్తులో నమ్మకమైన, స్వచ్ఛమైన బేస్‌లోడ్ విద్యుత్ తప్పనిసరి. ఇది ప్రభుత్వాలు, టెక్నాలజీ ప్రొవైడర్లు, పెట్టుబడిదారుల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాలకు అపారమైన అవకాశాలు సృష్టిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఆ భవిష్యత్తులో భాగస్వామ్యం కావాలని కోరుకుంటోంది," అని ఆయన తెలిపారు. భారత్-అమెరికా సహకారం ఇప్పటికే టెక్నాలజీ, రక్షణ, సెమీకండక్టర్లు వంటి రంగాల్లో మార్పులు తెచ్చిందని, ఈ వ్యూహాత్మక భాగస్వామ్యంలో తదుపరి ప్రధాన అధ్యాయం అణుశక్తి రంగమే కాగలదని లోకేష్ బలమైన విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది కేవలం ఇంధన భాగస్వామ్యంగా కాకుండా, పారిశ్రామిక, తయారీ, ఆవిష్కరణల భాగస్వామ్యంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## ఏపీలో 16,000 ఇ-సైకిళ్లు.. ఉద్యమంగా మార్చాలన్న సీఎం చంద్రబాబు

అమరావతి: రాష్ట్రంలో ఇంధన పొదుపును ప్రోత్సహించడంతో పాటు, పర్యావరణ హితమైన రవాణాను ప్రోత్సాహించే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. విద్యుత్ వాహనాల (ఈవీ) వినియోగాన్ని ఒక ఉద్యమంగా మార్చాలని, దీనికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. తొలి దశలో 16,000 ఎలక్ట్రిక్ సైకిళ్లను స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల సిబ్బందికి అందించాలని నిర్ణయించారు. నాడు సచివాలయం నుంచి ఈవీ కంపెనీల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ సైకిళ్లు, వాహనాల వినియోగాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని దిశానిర్దేశం చేశారు. కార్యాలయ సిబ్బందికి అందించే 16,000 ఇ-సైకిళ్లను సులభ వాయిదాల (ఈఎంఐ) పద్ధతిలో ఇచ్చేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. సామాన్యులు కూడా ఈవీ వాహనాలను సులభంగా కొనుగోలు చేసేందుకు వీలుగా రుణాలు అందించేందుకు ఒక ప్రత్యేక స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఏర్పాటు చేయాలని సీఎం స్పష్టం చేశారు. వాహనాలతో పాటు ఛార్జింగ్ స్టేషన్ల వంటి మౌలిక సదుపాయాల కల్పనపై కూడా దృష్టి సారించాలన్నారు. ఛార్జింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని కంపెనీ ప్రతినిధులకు హామీ ఇచ్చారు.

## ఇరాన్‌పై దాడికి బ్రేక్.. చివరి నిమిషంలో వాయిదా వేసిన ట్రంప్

ఢిల్లీ: ఇరాన్‌పై జరపాల్సిన సైనిక దాడిని చివరి నిమిషంలో వాయిదా వేసినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. గల్ఫ్ దేశాల నేతలు చేసిన విజ్ఞప్తి మేరకు దౌత్యపరమైన చర్చలకు మరింత సమయం ఇచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇరాన్‌తో అణు ఒప్పందంపై చర్చలు తుది దశకు చేరుకున్నాయని వారు చెప్పినట్లు పేర్కొన్నారు. వైట్‌హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ "మంగళవారం ఇరాన్‌పై చాలా పెద్ద దాడికి మేం సిద్ధమయ్యాం. కానీ సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ వంటి దేశాల నేతలు నన్ను సంప్రదించారు. ఇరాన్‌తో ఒప్పందం కుదిరేందుకు చర్చలు చాలా దగ్గరగా ఉన్నాయని, రెండు మూడు రోజుల సమయం ఇవ్వాలని కోరారు. దీంతో దాడిని కొంతకాలం పాటు వాయిదా వేశాను" అని వివరించారు. ఈ వాయిదా శాశ్వతంగా ఉండాలని ఆశిస్తున్నట్లు కూడా ఆయన పేర్కొన్నారు. "ఇరాన్ చేతికి అణ్వాయుధం వెళ్లకుండా నిరోధించగలిగితే, అదే మాకు సంతృప్తినిస్తుంది. వారిపై బాంబుల వర్షం కురిపించకుండానే ఈ పని పూర్తయితే నేను చాలా సంతోషిస్తాను" అని ట్రంప్ స్పష్టం చేశారు. అయితే, దౌత్య ప్రయత్నాలు విఫలమైతే సైనిక చర్యకు తాము సిద్ధంగానే ఉన్నామని హెచ్చరించారు. దాడి వాయిదా విషయాన్ని ఇజ్రాయెల్, ఇతర మిత్రదేశాలకు ఇప్పటికే తెలియజేశామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ తమ సైనిక చర్యలతో ఇరాన్ సైన్యాన్ని, మొదటి స్థాయి నాయకత్వాన్ని ఇప్పటికే పూర్తిగా నాశనం చేశామని సంచలన వ్యాఖ్యలు చేశారు. చర్చలు విఫలమైతే పూర్తిస్థాయి దాడికి సిద్ధంగా ఉండాలని రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్‌ను ట్రంప్ ఆదేశించినట్లు తెలిసింది.

## భారత సైన్యానికి అమెరికా అండ.. 428 మిలియన్ డాలర్ల సైనిక ప్యాకేజీకి ఆమోదం

ఢిల్లీ: భారత్-అమెరికా రక్షణ సంబంధాలు మరింత బలపడ్డాయి. భారత సైనిక సామర్థ్యాన్ని పెంచే దిశగా అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అపాచీ హెలికాప్టర్లు, వీ777 హోవిట్జర్ల నిర్వహణ, మద్దతు కోసం సుమారు 428.2 మిలియన్ డాలర్ల విలువైన రెండు సైనిక ఒప్పందాలకు అమెరికా విదేశాంగ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మేరకు మే 18న అమెరికా కాంగ్రెస్‌కు వేర్వేరుగా నోటిఫికేషన్లు జారీ చేసింది. ఈ ఒప్పందాల్లో మొదటిది వీ777ఎూ2 అల్ట్రా-లైట్ హోవిట్జర్ల దీర్ఘకాలిక నిర్వహణకు సంబంధించింది. దీని విలువ 230 మిలియన్ డాలర్లు. ఈ ప్యాకేజీలో విడిభాగాలు, మరమ్మతులు, శిక్షణ, సాంకేతిక సాయం, ఫీల్డ్ సర్వీస్ వంటివి ఉంటాయి. ఈ ఒప్పందానికి బీఏఈ సిస్టమ్స్ ప్రధాన కాంట్రాక్టర్‌గా వ్యవహరించనుంది. రెండో ఒప్పందంఏూఎ-64ఇ అపాచీ హెలికాప్టర్ల నిర్వహణకు సంబంధించినది. దీని విలువ 198.2 మిలియన్ డాలర్లు. ఇందులో భాగంగా ఇంజినీరింగ్, సాంకేతిక, లాజిస్టిక్స్ మద్దతు, సిబ్బందికి శిక్షణ వంటి సేవలు అందిస్తారు. బోయింగ్, లాక్‌హీడ్ మార్టిన్ సంస్థలు ఈ ఒప్పందానికి ప్రధాన కాంట్రాక్టర్లుగా ఉన్నాయి. ఈ ఒప్పందాలు ఇండో-పసిఫిక్, దక్షిణాసియా ప్రాంతాల్లో రాజకీయ స్థిరత్వం, శాంతి, ఆర్థిక ప్రగతిని ప్రోత్సహించడానికి దోహదపడతాయని అమెరికా విదేశాంగ శాఖ పేర్కొంది. భారత్ తమకు కీలకమైన రక్షణ భాగస్వామి అని, ఈ ఒప్పందాలతో భారత్ తన రక్షణ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోగలదని తెలిపింది. అయితే, ఈ ఒప్పందాల వల్ల ప్రాంతీయ సైనిక సమతుల్యతలో ఎలాంటి మార్పు ఉండదని, అమెరికా రక్షణ సన్నద్ధతపై కూడా ప్రభావం చూపదని స్పష్టం చేసింది.

## 21వ తేదీ నుండి సరస్వతీ నదికి అంత్య పుష్కరాలు



ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: ఈ నెల 21 వ తేదీ నుండి జూన్ 1 వరకు 12 రోజులపాటు సరస్వతీ నదికి అంత్య పుష్కరాలు జరుగుతాయని సీనియర్ జర్నలిస్ట్, జ్యోతిష్య పండితులు ఎస్ వి సూర్యనారాయణ తెలిపారు. సరస్వతీ నదిలో పుష్కర స్నానం ఎంతో పవిత్రమైనదని పేర్కొంటూ జ్ఞానప్రతీక అయిన ఈ దేవతానది వర్ణన మొదటగా ఋగ్వేదంలో ప్రస్తావించబడిందని తెలియజేసారు. 2025 మే 15 నుండి 26 వరకు సరస్వతీ నదికి ఆది పుష్కరాలు నిర్వహించారని, ఈ నెల 21 వ తేదీ నుండి అంత్య పుష్కరాలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. తెలంగాణ లో భూపాలపల్లి జిల్లా మహాదేవ్ పూర్ మండలంలో గల కాళేశ్వరంలో సరస్వతీ నదికి అంత్య పుష్కరాలు జరుగుతాయి.

## సుందరయ్య జీవితం ఆదర్శప్రాయం

**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు పి జగన్**

**-రాయపోల్ గ్రామంలో 41వ వర్థంతి.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మే 19:తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం రాయపోలు గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పోల్కంపల్లి జగన్ మాట్లాడుతూ... జీవితాంతం పేద ప్రజల కోసం నిస్వార్థంగా పోరాడిన యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టిన ఆయన అనునిత్యం అణగారిన వర్గాల కోసమే ఉద్యమించారన్నారు. ప్రజాప్రతినిధిగా నిరాడంబరతకు నిదర్శనంగా జీవించారన్నారు. నేటి రాజకీయాల్లో విలువలు లేవన్నారు. నేటి ప్రజా ప్రతినిధులు ప్రజల కోసం కాకుండా వ్యక్తిగత స్వార్థం కోసం వ్యక్తిగత వ్యాపారాల కోసం పనిచేస్తున్నారని దుయ్యబట్టారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని ఈ పథకం లేకుంటే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉపాధి లేకుండా పోతుందన్నారు ఆందోళన వ్యక్తం చేశారు. రోజురోజుకు పెట్రోల్ డీజిల్ నిత్యవసర సరుకుల ధరలు పెరుగుతున్నాయని దీనివల్ల సామాన్య మధ్యతరగతి ప్రజలు బ్రతకడం కష్టంగా మారిందన్నారు. కామ్రేడ్స్ సుందరయ్య గారి స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఆమనగంటి నరసింహ, చెరుకూరి నరసింహ, రాయపోల్ మాజీ ఎంపీటీసీ నీరుడు బిక్షపతి, సిపిఎం నాయకులు మాచర్ల యాదగిరి పెరిక యాదయ్య, కంబాలపల్లి వెంకటేష్ మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మంథని108 అంబులెన్స్ ను ఆడిట్ చేసిన ఐఎంఆర్ఐ అధికారి ఫయాజ్



మంథని , మే -19,నేటి శుభోదయ:పెద్దపల్లి జిల్లా మంథని మాత శిశు ఆరోగ్య కేంద్రం ఆవరణలో మంథని 108 అంబులెన్స్ ను తెలంగాణ రాష్ట్ర అత్యవసర సర్వీసు ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ సంస్థ క్వాలిటీ ఆడిట్ కంట్రోలర్ ఫయాజ్ మంథని 108 ను ఆకస్మికంగా ఆడిట్ చేశారు. అత్యవసర అంబులెన్స్ లో వినియోగిస్తున్న ప్రతి, ఔషధాలను, అత్యవసర వైద్య పరికరాలు,వాటి పనితీరు పలు రకాల ఆక్సిజన్ సిలిండర్ల, నిర్వహణ గత కొద్దిరోజులుగా అటెండ్ అవుతున్న కేసుల వివరాలు జిపిఎస్ ట్రాకింగ్ సిస్టమును, వెహికిల్ స్థితిగతులను, పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 108 జిల్లా కో-ఆర్డినేటర్ జంపాల కుమారస్వామి, మంథని 108 అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ లక్కిరెడ్డి వంశీధర్ రెడ్డి, పైలెట్ మల్లేష్ పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సమాజ అభ్యున్నతికి సమిష్టిగా కృషి చేయాలి



నేరెడ్ మెట్ , మే 19, నేటి శుభోదయ: మల్కాజిగిరి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన ఆలంపల్లి సురేష్‌ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మామ సూదిని పద్మారెడ్డి, తెలంగాణ గ్రామపంచాయతీ ట్రైబ్యునల్ చైర్మన్ సూదిని రాంరెడ్డి ఘనంగా సన్మానించారు. మల్కాజిగిరిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆర్యవైశ్య సంఘ సభ్యులు, ప్రముఖులు, యువత, అభిమానుల సందడితో ఉత్సాహభరితంగా సాగింది.ఈ సందర్భంగా సూదిని రాంరెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్య సమాజ ఐక్యత, అభివృద్ధి కోసం సంఘ నాయకత్వం సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కొత్త అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఆలంపల్లి సురేష్ యువతను సమాజ సేవ వైపు తీసుకెళ్లడంతో పాటు సంఘాన్ని మరింత బలోపేతం చేస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. సమాజానికి సేవ చేసే నాయకత్వానికి అందరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు.సూదిని పద్మారెడ్డి మాట్లాడుతూ సమాజ సేవలో యువ నాయకత్వం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఆర్యవైశ్యుల అభ్యున్నతి, సామాజిక ఐక్యత, సేవా కార్యక్రమాల విస్తరణలో మల్కాజిగిరి ఆర్యవైశ్య సంఘం ముందుండాలని ఆకాంక్షించారు. సమాజ ప్రయోజనాల కోసం సంఘం చేపట్టే కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.అనంతరం ఆలంపల్లి సురేష్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు, సభ్యులు, మహిళలు, యువకులు పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పకడ్బందీగా జనగణన సర్వే నిర్వహించాలి

**ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి.- జిల్లా కలెక్టర్ అంకిత్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 19,( నేటి శుభోదయ),అశ్వాపురం మండలంలో మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్ పలు కార్యక్రమాలను ఆకస్మికంగా పరిశీలించారు. మల్లెలమడుగు గ్రామంలో నిర్వహిస్తున్న సెన్సస్--2027 జనగణన ఇంటింటి సర్వే ప్రక్రియను పరిశీలించిన అనంతరం మొండికుంట ధాన్యం కొనుగోలు కేంద్రం, సీతారాంపురం లోని శివసాయి రైస్ మిల్‌ను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రాచలం సబ్ కలెక్టర్ మృణల్ శ్రేష్ఠ కూడా కలెక్టర్ వెంట పాల్గొన్నారు. మల్లెలమడుగు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లతో కలెక్టర్ మాట్లాడి, వివరాల నమోదు విధానం, డేటా సేకరణ ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం దేశంలో జరుగుతున్న 16వ జనగణన ఇదేనని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న తొలి జనగణన కావడం విశేషమన్నారు. ఈసారి తొలిసారిగా పూర్తిస్థాయిలో డిజిటల్ విధానంలో సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. జనగణనలో మొత్తం 34 ప్రశ్నలు ఉంటాయని, ఒక్కో కుటుంబానికి సంబంధించిన వివరాలను సుమారు ఐదు నిమిషాల్లోనే నమోదు చేయవచ్చని కలెక్టర్ వివరించారు. ఎన్యూమరేటర్ల ఐడీ కార్డులపై ఉన్న (క్యూ ఆర్ ) కోడ్‌ను స్కాన్ చేస్తే వారి పూర్తి వివరాలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజలు అధికారిక సిబ్బందికి సహకరించి ఖచ్చితమైన సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచార సేకరణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని, ప్రతి ఇంటిని కవర్ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం మొండికుంట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలోని ధాన్యం నిల్వలు, కొనుగోలు ప్రక్రియ, రవాణా ఏర్పాట్లు, రైతులకు అందుతున్న సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిన్నటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, ప్రస్తుతం ఉన్న నిల్వలు, రైతుల నుంచి ధాన్యం రాక పరిస్థితి, ఎదురవుతున్న సమస్యలపై సమగ్రంగా సమీక్షించారు. ప్రస్తుతం కేంద్రంలో 5,550 ధాన్యం బ్యాగులు నిల్వలో ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు.కొనుగోలు కేంద్రానికి మ్యాపింగ్ చేసిన రైస్ మిల్లుల వివరాలు, ధాన్యం తరలింపు ప్రక్రియ, లోడింగ్-- అన్‌లోడింగ్ పరిస్థితులు, లారీల లభ్యత తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. రైతులు ధాన్యం తీసుకొచ్చిన వెంటనే తూకం, రికార్డు నమోదు, నిల్వ, రవాణా వంటి ప్రక్రియలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడా ధాన్యం పేరుకుపోకుండా మిల్లులకు సకాలంలో తరలించేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ధాన్యం నాణ్యతను స్వయంగా పరిశీలించిన కలెక్టర్ తేమ శాతం, శుభ్రత, నిల్వ విధానం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. రైతులు తీసుకొచ్చే ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాల మేరకు పారదర్శకంగా కొనుగోలు చేయాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో పనిచేస్తున్న హమాలీలతో కలెక్టర్ మాట్లాడారు. బీహార్ రాష్ట్రం నుంచి వచ్చిన హమాలీల పని పరిస్థితులు, వసతి, తాగునీరు, ఆహారం తదితర సౌకర్యాలపై ఆరా తీశారు. వారికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న “రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు” కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ అంకిత్ ఆవిష్కరించారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల నిర్వహణ, దిగుబడి పెంపు, సాంకేతిక సూచనలు గ్రామస్థాయిలో అందించేలా కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటిస్తూ ఆధునిక సాగు విధానాలను అవలంబించాలని కలెక్టర్ అన్నారు.అనంతరం అశ్వాపురం మండలంలోని సీతారాంపురం గ్రామంలో ఉన్న శివసాయి రైస్ మిల్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిల్లులో ధాన్యం నిల్వలు, మిల్లింగ్ సామర్థ్యం, స్టాక్ వివరాలు, మిల్లింగ్ ప్రక్రియపై మిల్ యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం రైస్ మిల్లులో సుమారు 6,000 క్వింటాళ్ల ధాన్యం నిల్వలో ఉన్నట్లు మిల్ సిబ్బంది వివరించింది.మిల్లులో ధాన్యం నిల్వ విధానం, భద్రతా చర్యలు, రికార్డు నిర్వహణ, తరలింపు ప్రక్రియలను పరిశీలించిన కలెక్టర్ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మిల్లింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతులు అమ్మిన ధాన్యం వేగంగా మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, నిల్వలు పేరుకుపోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రైతులు కేంద్రాలకు తీసుకొచ్చే ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా కొనుగోలు చేసి, సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా మరియు వేగవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో సర్పంచ్ మద్రి సంధ్యారెడ్డి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, తాసిల్దార్ సూర్యప్రకాష్, వ్యవసాయ శాఖ ఏడి తాతారావు, ఏఎస్ఓ రాజ్యలక్ష్మి, ఆర్ఐ లీలావతి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి బయట నిద్రిస్తున్నారా..జరభద్రం

**పోలీస్ కమిషనర్: సన్ ప్రీత్ సింగ్. హనుమకొండ జిల్లా ప్రతినిధి మౌళి అర్షం;**




నేటి శుభోదయ (మే 19): వేసవి కాలం కొంతమంది ప్రజలు ఆరు బయట నిద్రించే సందర్భాలు ఎక్కువగా ఉన్నాయని దీంతో చోరీలు , మెడలోని బంగారు గొలుసుల దొంగతనాలు ఎక్కువగా అయ్యే ప్రమాదం ఉందని వరంగల్ పోలీస్ కమిషనర్ పేరట మంగళవారం ఒక ప్రింటింగ్ పోస్టర్ విడుదల చేశారు. ఇంటి బయట నిద్రించే సమయంలో బంగారు ఆభరణాలు, ధరించవద్దని, మొబైల్ ఫోన్లు ,నగదు విలువైన వస్తువులను బయట ఉంచవద్దని ,ఇంటి తలుపులు కిటికీలు గేట్లు తప్పనిసరిగా తాళాలు వేయాలని, ద్విచక్ర వాహనాలు లాక్ చేసి సురక్షిత ప్రదేశంలో పార్కు చేయాలని సిపి సూచించారు. అనుమానస్పద వ్యక్తులు వీధులలో సంచరిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిదని ఆయన తెలిపారు. రాత్రి సమయంలో అపరిచిత వ్యక్తులకు ఆశ్రయము ఇవ్వకూడదని, మహిళలు వృద్ధులు ఒంటరిగా బయట నిద్రించకూడదని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు. అత్యవసర పరిస్థితులలో వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్కు సంప్రదించాలని పేర్కొన్నారు. పరిసరాల్లో తగినంత లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలని, రాత్రి వేళలో కాలనీలో ప్రజలు అప్రమత్తంగా ఉండి ,పరస్పరం ఒకరిపై ఒకరు నిఘా పెంచుకోవాలని సిపి తెలియజేశారు. చిన్నపిల్లలను ఒంటరిగా బయట నిద్రించనీవద్దని, ఇంట్లో మహిళ లు మాత్రమే ఉన్నప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. రాత్రి సమయంలో పూర్తిగా చెవులకు సెల్ హెడ్ ఫోన్లు పెట్టుకొని నిదురించడం ప్రమాదకరమని హెచ్చరించారు. స్థానిక గస్తీ పోలీస్ బృందం వారితో ఫోన్ నెంబర్లు పంచుకుని అవసరం అయినప్పుడు సంప్రదించాలని కోరారు. ఒకవేళ దొంగతనాలు జరిగితే ఆధారాలను చెడగొట్టకుండా వెంటనే ముందే పోలీసులకు సమాచారం ఇవ్వాలని

## నూతన అధ్యక్షులతో కాంగ్రెస్‌కు కొత్త జోష్ రావాలి

**పార్టీ బలోపేతానికి సమిష్టిగా పనిచేయాలి : కరుణాకర్**

**మండల, మున్సిపల్ అధ్యక్షులకు ఘన సన్మానం**



షాద్నగర్, నేటి శుభోదయ: కాంగ్రెస్ పార్టీకి గ్రామస్థాయి నుంచి కొత్త ఊపు తీసుకురావాల్సిన బాధ్యత ఇప్పుడు మీ అందరిపై ఉంది.. మీ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలి.. అని మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ పేర్కొన్నారు. ఇటీవల షాద్నగర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలు, మున్సిపాలిటీలకు నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ అధ్యక్షులను ఘనంగా సన్మానించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకులకు కాంగ్రెస్ ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. గ్రామస్థాయి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యలపై పోరాడితే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి భవిష్యత్ ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధ్యక్షులు పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా షాద్నగర్ మున్సిపాలిటీ మండల అధ్యక్షుడు నలమోని శ్రీధర్, కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, ఫరూక్‌నగర్ మండల అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, కొందుర్గు మండల అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, చౌదరిగూడ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, కొత్తూరు మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, నందిగామ మండల అధ్యక్షుడు కుమారస్వామి, కేశంపేట మండల అధ్యక్షుడు రమేష్‌లను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.నూతన అధ్యక్షులంతా పార్టీ కోసం సమిష్టిగా పనిచేసి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కరుణాకర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆగిపోయిన సీసీ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి... ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మే 19: ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని కళ్యాణ్‌నగర్‌లో నిలిచిపోయిన సీసీ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గత కొన్ని రోజులుగా నిలిచిపోయిన రోడ్డు పనులను మంగళవారం సంబంధిత అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్, ఈఈ లక్ష్మణ్‌తో కలిసి రోడ్డు మెజర్‌మెంట్ నిర్వహించి, సంబంధిత ఇంటి యజమానులతో మాట్లాడారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే పనులు పునఃప్రారంభించి నిర్ణీత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు చేపట్టాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో డీఈ లౌక్య, ఏఈ దివ్యజ్యోతి, కాలనీవాసులు శ్రీమాన్‌నారాయణ, ఓంరాజ్, చంద్రకాంత్, బాబు సత్యనారాయణ, కిషోర్, మధుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.3.71 కోట్ల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనచేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



నేరేడ్ మెట్,మే 19: యాప్రాల్--కౌకూర్ డివిజన్ పరిధిలో పలు కాలనీల్లో రూ.3.71 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. లక్ష్మీపురి కాలనీ, మహాలక్ష్మీపురం, మెహర్‌బాబా కాలనీ, సాయి క్రిష్ ఎన్‌క్లేవ్ ఫేజ్-2, భాను ఎన్‌క్లేవ్, మల్లారెడ్డి కాలనీ ప్రాంతాల్లో భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు.లక్ష్మీపురం కాలనీలో రూ.1.33 కోట్లతో, మహాలక్ష్మీపురం కాలనీలో రూ.43 లక్షలతో, మెహర్‌బాబా కాలనీలో రూ.62 లక్షలతో, సాయి క్రిష్ ఎన్‌క్లేవ్ ఫేజ్-2లో రూ.43 లక్షలతో, భాను ఎన్‌క్లేవ్‌లో రూ.57 లక్షలతో, మల్లారెడ్డి కాలనీ కౌకూర్ ప్రాంతంలో రూ.33 లక్షలతో సీసీ రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం కౌకూర్ మెయిన్‌రోడ్డులో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.కార్యక్రమంలో డీఈ పద్మలత, ఈఈ సత్యలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు జీకే హనుమంతరావు, జేఏసీ వెంకన్న, కరంచంద్, శోభ, రమేష్, శివగౌడ్, సాయిగౌడ్, చింతం శ్రీనివాస్, లక్ష్మణ్ యాదవ్, నిర్ణీత్‌రెడ్డి, సురేష్, శివ, నవీన్‌రాజ్, నర్సింగ్, విక్రమ్, మల్లేష్, హనుమాన్‌చారి, రాజేష్, హేమంత్‌పటేల్, వంశీ, రాజశేఖర్, శివసాయి తదితరులు పాల్గొన్నారు.

## నాగారం నుండి నందిపల్లి వరకు వీధిలైట్లు ఏర్పాటు సర్పంచ్ దేశపాగ నరసింహ



( నేటి శుభోదయ మహేశ్వరం మే 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందు పల్లి గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి లక్ష్యంగా గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామంలో ప్రతి సమస్యలు తెలుసుకుని దగ్గరుండి చేయించడం జరుగుతుందన్నారు.. పెద్దపులి నాగారం గ్రామం నుండి నందు పల్లి గ్రామం వచ్చే వరకి ఇరువైపులా. లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ విజ్ఞప్తి చేశారు

## జననేత కాకి ఈశ్వర్ ముదిరాజ్ కి జన్మదిన శుభాకాంక్షలు

**గంగమ్మ కాకి ఈశ్వర్ ముదిరాజ్ దంపతులకు 37 వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు**



( నేటి శుభోదయ మహేశ్వరం మే 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, గంగమ్మ, దంపతులకు 37 వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, ముదిరాజ్ సంఘం మహేశ్వరం మండల అధ్యక్షులు కాకి కుమార్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం నాయకులు కాకి సత్యనారాయణ ముదిరాజ్, గదగూటి జంగయ్య ముదిరాజ్ , మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్ , ముదిరాజ్ సంఘం పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గదగుటి మహేందర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కటికల మైసయ్య ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్, మహేశ్వరం మండల్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడికుడ రాకేష్ ముదిరాజ్, మరియు వారి కుటుంబ సభ్యులు కాకి శివరామకృష్ణ ముదిరాజ్, కాకి సాయిషా ముదిరాజ్,కాకి గౌతమ్ ముదిరాజ్, కాకి సాత్విక్ ముదిరాజ్, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా

## సిరిగిరిపురం గ్రామంలో అండర్ డ్రైనేజ్ పనులు ప్రారంభించిన సర్పంచ్ కృష్ణవేణి శీను



( నేటి శుభోదయ మహేశ్వరం మే 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని సిరిగిరిపురం గ్రామంలో.. గ్రామ సర్పంచ్ కృష్ణవేణి శ్రీను మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి లక్ష్యంగా.. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా గ్రామంలో దోమల బెడద ఎక్కువ కావడంతో.. అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించారు ఈ యొక్క కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగరాణి మహేష్ మరియు వార్డు సభ్యులు కాసుల ప్రేమలత, రవి, చిట్టే పర్వతాలు, ఆవ జంగమ్మ బీరప్ప బండ స్వప్న నరసింహ కాలేజీ సత్యనారాయణ చారి గండికోట ఈదయ్య గండికోట బాబు మరియు గ్రామ పెద్దలు యువకులు వివిధ పార్టీ నాయకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## మేడ్చల్ చెరువుల సుందరీకరణకు హైడ్రా సహకారం కోరిన కాంగ్రెస్ నేతలు

**బోడుప్పల్ రా చెరువు, పీర్జాదిగూడ పెద్ద చెరువును బండ్‌లుగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి**




మేడ్చెల్ మల్కాజ్గిరి,మే 19: మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని చెరువుల పరిరక్షణ, సుందరీకరణ పనులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతూ మంగళవారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ను మేడ్చల్ మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ పట్టణీకరణ వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో చెరువుల పరిరక్షణ అత్యవసరమైందన్నారు. బోడుప్పల్ ప్రాంతంలోని రా చెరువు, పీర్జాదిగూడలోని పెద్ద చెరువులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి బండ్‌లుగా తీర్చిదిద్దాలని కోరారు. చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్‌లు, హరిత వనాలు, ప్రజలకు విశ్రాంతి కలిగించే సౌకర్యాలు ఏర్పాటు చేస్తే స్థానికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అలాగే చెంగిచెర్లలోని చింతల చెరువును సుందరీకరించడంతో పాటు కలుషిత జలాలు చెరువులోకి చేరకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. చెరువులు కాపాడటం ద్వారా భూగర్భ జలాల పరిరక్షణతో పాటు పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమస్యలను సానుకూలంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సాయిపేట శ్రీనివాస్ యాదవ్, తుంగతర్తి రవి, మాజీ కార్పొరేటర్ బొమ్మకు కళ్యాణ్, ఆర్టీఏ సభ్యుడు జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ మ్యూజియం సందర్శించిన గిరి దర్శక్ బృందం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 19,( నేటి శుభోదయ ),భద్రాచలంలోని ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంలో పొందుపరిచిన కళాఖండాలు చాలా అద్భుత ఉన్నాయని, గిరిజన అభివృద్ధి కొరకు పాటుపడడమే కాక వారి సంస్కృతిని ప్రతిబింబించేలా మ్యూజియం రూపకల్పన చేసిన ఐటీడీఏ బి రాహుల్ ను అభినందిస్తున్నట్లు గిరి దర్శక్ రోల్ టూరిస్ట్ గైడ్ ఉబ్బమోహన్రావు అన్నారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హెడ్ క్వార్టర్ లో పౌర రక్షక శాఖ ఆధ్వర్యంలో గిరిదర్శక్ శిక్షణ పొందుతున్న గిరిదర్శక్ బృందం టూరిస్ట్ గైడ్ సభ్యులు శిక్షణలో భాగంగా గిరిజన మ్యూజియంను సందర్శించారు. మ్యూజియంలోని ఆదివాసీలకు సంబంధించిన సంస్కృతి సాంప్రదాయాలను మరియు కళాకృతులను మరియు గిరిజన క్రాఫ్ట్ తయారీ విధానాన్ని వారు పరిశీలించినారు. మారుమూల ఆదివాసి గిరిజనుల యొక్క పురాతన వస్తువులను సేకరించి ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు భావితరాల కు తెలిసే విధంగా మ్యూజియంలో పొందుపరచడం చాలా బాగుందని ఆనందం వ్యక్తం చేశారు. ఆహార సేకరణకు ఉపయోగించే వస్తువులు మరియు నీళ్లకు ఉపయోగించే సొరకాయతో చేసినటువంటి సొరకాయ బుర్రలు బాగున్నాయని, ఆదివాసులు ఆధునిక పోకడలకు పోకుండా పర్యావరణాన్ని కాపాడే వస్తువులను నిత్యజీవితంలో ఉపయోగించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం ఇన్చార్జి వీరాస్వామి,మాధవి, స్రవంతి, సందీప్ కుమార్, ఉదయ్ కుమార్, రవి, ముత్యాలరావు, దేవా, వర్ష సందీప్, అపక సాంబ తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం

**వర్గ పోరాటాలు, సామాజిక పోరాటాలు సాగించడమే సుందరయ్యకిచ్చే ఘన నివాళి.**

**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు....**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 19,( నేటి శుభోదయ),వర్గ పోరాటాలు సామాజిక పోరాటాలు సాగించడమే సుందరయ్యకు మనమిచ్చే ఘన నివాళి అని సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శమని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, ఆదర్శ జీవి అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య తన కుటుంబం నుండి వర్గ,సామాజిక పోరాటం ప్రారంభించారని అన్నారు. మూఢ ఆచారాలకు, నమ్మకాలకు వ్యతిరేకంగా కృషి చేశారని అన్నారు. బహుముఖ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పార్టీ నిర్మాణానికి కృషి చేశారని గుర్తు చేశారు. యువత విప్లవ రాజకీయాల వైపు ఆలోచించాలని ఆదర్శవంతమైన రాజకీయాలు కమ్యూనిస్టులతోనే సాధ్యమని అన్నారు. దేశంలో బిజెపి రాజకీయ కుట్రల ద్వారా, ఎలక్షన్ కమిషన్, ఈ డి, సి బి ఐ మొదలగు రాజ్యాంగ యంత్రాంగాన్ని ఉపయోగించుకొని అధికారంలోకి వస్తుందని అన్నారు. కమ్యూనిస్టుల పని అయిపోలేదని మరిన్ని పోరాటాల ద్వారా ముందుకు సాగుతామని అన్నారు. బిజెపి మతోన్మాద ముప్పు నుండి దేశాన్ని కాపాడడం కోసమే తమిళనాడులో టీవీకె పార్టీకి కమ్యూనిస్టులు మద్దతు ఇచ్చారని అన్నారు. కేంద్రంలోని బిజెపి విధానాల వల్ల దేశ ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడుతోందని బిజెపి విధానాలకు వ్యతిరేకంగా రానున్న కాలంలో ప్రజా పోరాటాలు కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు..



**సుందరయ్య స్ఫూర్తితో స్థానిక సమస్యలపై పోరాటాలు సాగించాలి.. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి.**

రాజకీయ పోరాటంతో పాటు స్థానిక సమస్యలపై ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహించడమే కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యకు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సారెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలులో వైఫల్యం చెందుతుందని తక్షణమే హామీలు అమలు చేయాలని ఆయన అన్నారు. భద్రాచలం పట్టణాభివృద్ధికి ఆటంకంగా ఉన్న ఐదు పంచాయతీలను వెంటనే భద్రాచలంలో కలపాలని కరకట్ట అభివృద్ధికి నిధులు కేటాయించాలని అందుకు ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని వార్డులలో స్థానిక సమస్యలు పెరిగిపోయి ఉన్నాయని ఆ సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహించడమే సుందరయ్యకు మనమిచ్చే నివాలని అన్నారు. సభకు ముందుగా సుందరయ్య చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పూలమాల వేయగా పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ యలమంచి సీతారామయ్య చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, వార్డ్ మెంబర్ బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పి సంతోష్, కుమార్, డి సీతాలక్ష్మి వార్డు మెంబర్ ఇరప అనసూయ, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, నకిరేకంటి నాగరాజు, చుక్క మాధవ రావు, యు జ్యోతి, ఎస్ అజయ్ కుమార్, జీవనజ్యోతి, ధనకొండ రాఘవయ్య, కొలగాని రమేష్,కుంజా శ్రీనివాస్, కనక శ్రీ, సంద్ర భూపేంద్ర, సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, డివైఎఫ్ఐ నాయకులు డి సతీష్ కుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు రవీంద్ర, డి రామకృష్ణ,కుంజా విజయ, జి ఝాన్సీ,వై పూర్ణిమ, అల్లాడి సత్యవతి కాక రమణ రాయల రాములు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి యాదవ్(రాగి అంబలి)పంపిణి

**-వేసవి కాలం(రాగి అంబలి)తో ఆరోగ్యం సుభిక్షం**

**-మానవసేవ యే మాధవసేవ అంటు స్వామి యాదవ్(రాగి అంబలి)పంపిణి**




నేటిశుభోదయ:తలకొండపల్లి :రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన వెల్జాల్ చలివేంద్రం దగ్గర సి హెచ్ స్వామి యాదవ్ (రాగి అంబలి)పంపిణి,చెయ్యడం జరిగింది. వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్వామి యాదవ్ మాట్లాడుతూ వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహర్తిని తీర్చడానికి మంచి మనసు తో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజ్జిగా,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు. గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్ యాదవ్,కిరణ్, సదక్, పారిశుద్ధ్య కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి దరఖాస్తు ను క్షేత్ర స్థాయి లో నివేదిక విచారణ పూర్తి చేయాలి

**- ప్రజా దర్బార్ లో దరఖాస్తుల సమీక్ష లో కలెక్టర్ దివాకర టిఎస్**




నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ప్రజా దర్బార్ లో వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో నివేదిక విచారణను వారం లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. మండల తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ప్రజా దర్బార్ దరఖాస్తుల పై సమీక్ష సమావేశం ను నిర్వహించారు. పలు రికార్డులను పరిశీలించారు. ప్రజా దర్బార్ దరఖాస్తులు ఏ స్థాయిలో ఉన్నాయి. ఏ విధంగా పూర్తి చేస్తున్నారు. అనే విషయాల పై కలెక్టర్ రెవిన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా దరఖాస్తుల పరిశీలనకు తీసుకుంటున్న చర్యలు ఏమిటీ అని తెలుసుకున్నారు. పరిష్కారం కు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను వివరించారు. తగిన సూచనలు, సలహాలు అందించారు. మూడు క్లస్టర్స్ లో వచ్చిన ప్రజా దర్బార్ లో వచ్చిన 686 దరఖాస్తులను దరఖాస్తుల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా దర్బార్ దరఖాస్తు లన్నింటినీ క్షేత్ర స్థాయిలో పరిశీలించి వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఏ ఒక్క దరఖాస్తు కూడా రిజెక్ట్ చేయకుండా అన్ని దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. వారం రోజులలో దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారణ పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన " పలు సమస్య పై వినతి ప్రతాలను అందించారు. వాటిని పరిష్కరించాలని తహశీల్దార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాస్, తహసీల్దార్ రాంప్రసాద్, ఆర్ .ఐ .లు ఆలస్యం మధుసూదన్ రావు, ఆల్లం రవికుమార్ లు ఉన్నారు.

## కలెక్టర్ చే మీడియా అక్రిడిటేషన్ కార్డుల అందజేత



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 19నేటి శుభోదయ:జిల్లాలో పని చేస్తున్న గుర్తింపు కలిగిన జర్నలిస్టులకు 2026 - 2028 కాల వ్యవధి కోసం మంజూరైన తొలి విడత అక్రిడిటేషన్ కార్డులను జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఛైర్మన్, కలెక్టర్ ఇలా త్రిపాఠి లాంఛనంగా అందజేశారు. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ఏ.నర్సింలు, భూపతి, సాయిప్రసాద్, రాందయానంద్, శ్రీకాంత్, గౌస్, మాజీద్ తదితరులు కలెక్టర్ చేతుల మీదుగా కార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్ఓ పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటమే సుందరయ్యకు ఘన నివాళి

**- దేశంలో విద్వేష రాజకీయాలను తిప్పికొట్టాలి**

**- సుందరయ్య 41వ వర్ధంతి సభలో నున్నా**




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక సుందరయ్య భవనంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆర్.ప్రకాష్ అధ్యక్షతన దక్షిణ భారత కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత, పేదల పెన్నిధి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి జరిగింది. మొదట సుందరయ్య విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా విప్లవజోహార్లు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ట్రంప్ కు మోడీ దాసోహమైనట్లు అనిపిస్తుందని అన్నారు. యుద్ధాల పేరుతో కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగినప్పుడు ఇంధన ధరలను పెంచుతున్న ప్రభుత్వం, తగ్గినప్పుడు మాత్రం ధరలను తగ్గించడం లేదని, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల ప్రభావంతో రవాణా ఖర్చులు అధికమై నిత్యావసర సరుకుల ధరలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు. మోడీ అయిదు రాష్ట్రల ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో ధరలు పెంచని కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల అయిపోయిన తర్వాత పెట్రోల్ డీజిల్ గ్యాస్‌ధరలు పెంచటం శోచనీయం అని తెలిపారు. దేశంలోని ప్రజలు పొదుపుచర్యలు పాటించాలని మోదీ ప్రజలకు పిలుపు నివటం సిగ్గుచేటు అన్నారు. దేశంలోని కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ అనేక దేశ పర్యటనలు మోడీ చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో నెలకొన్న విద్వేష రాజకీయాలను తిప్పికొడుతూ, సామరస్య జీవనాన్ని కాపాడటమే సుందరయ్యకు మనమిచ్చే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. పార్టీ విధానం పట్ల వినయ విధేయతలు, నిరాడంబర జీవితం, ఎల్లప్పుడూ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండటం వలన సుందరయ్య అత్యుత్తమ కమ్యూనిస్టు నాయకుడయ్యాడని అన్నారు. ప్రజల మనిషిగా, ప్రజల కోసం చివరి వరకూ జీవించి ప్రజా పోరాటాలకు ప్రాధాన్యతనివ్వడంతో పాటు, సామాజిక పోరాటాలకు, సేవా కార్యక్రమాలకు కూడ అంతే ప్రాధాన్యతను సుందరయ్య ఇచ్చాడని అన్నారు. శ్రమను గౌరవించే సమాజం ఏర్పాటుకు అవిరళ కృషి చేసారని, స్త్రీలను కించపర్చడం, కులాధిక్యత భావాలను ఉపయోగించుకొని దళితులను, బలహీనవర్గాలను పీడించే చర్యలకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారన్నారు. ఎమర్జెన్సీ సమయంలో పార్టీని, కార్యకర్తలను కాపాడుకోవటంలో వివిధ ఎన్నికల సందర్భంగా వచ్చిన ప్రతికూల ఫలితాలలో సైతం కార్యకర్తలను నిలబెట్టడంలో సుందరయ్య కీలకపాత్ర పోషించారన్నారు. మార్క్సిజం పట్ల ఎంచుకున్న లక్ష్యం పట్ల సుందరయ్య స్పష్టతతో వుండి ఉద్యమాన్ని నిర్మాణం చేశారన్నారు. పార్టీని, ప్రజా సంస్థలను, సంఘాలను పోరాట కార్యక్రమాలతో పాటు, ప్రజాసంక్షేమం, సేవా కార్యక్రమాలు చేయాలని, సుందరయ్య చూపిన బాటలో పయనం చేయాలని కోరారు. కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మారుస్తూ దళితులపైన, మైనార్టీలపైన దాడులు చేస్తున్నదని అన్నారు. దేశానికి మతతత్వ రాజకీయాలు చేటు అని ఆరోజే చెప్పారని, నేడు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రతి అంశాన్ని, చివరకు ఉగ్రవాద దాడులను కూడా మతం పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నాయని, రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై ఉద్యమాలను నిర్మించటమే సుందరయ్యకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు యం. సుబ్బారావు, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేష్,మెరుగు సత్యనారాయణ,జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్,పి. ఝాన్సీ,బండారు. రమేష్, తుమ్మ విష్ణువర్ధన్,ఎస్ కే ఏ మీరా, మెరుగు రమణ, జిల్లా నాయకులు కె. దేవేంద్ర,సదానందం,నెల్లూరి వీరబాబు,గాలి వెంకటాద్రి,పగడాల నాగేశ్వరరావు, బివికె మేనేజర్ వై. శ్రీనివాసరావు, ఎస్.కె. అఫ్జల్, నెల్లూరి వీరబాబు, వాసిరెడ్డి వీరభద్రం, శివన్నారాయణ, తిరుమలాచారి,భాగం అజిత, మొహరున్నిసా బేగం, శ్రీదేవి, రావూరి వెంకటేశ్వర్లు, సిహెచ్ పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## యువత కోసం ప్రత్యేక ఆన్‌లైన్ అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: "ప్రజా పాలన - 99 రోజుల ప్రగతి ప్రణాళిక", యువజన క్రీడా వారోత్సవాలలో భాగంగా యువత కోసం నిర్వహించిన ప్రత్యేక ఆన్‌లైన్ అవగాహన కార్యక్రమం విజయవంతంగా పూర్తైనట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలపై అవగాహన పొందారు. కార్యక్రమంలో వివిధ రకాల నైపుణ్య శిక్షణ కోర్సులు, క్రీడా విశ్వవిద్యాలయం, నైపుణ్య విశ్వవిద్యాలయం, భారత ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియపై నిపుణులు సమగ్రంగా వివరించారు. యువత తమ భవిష్యత్తు లక్ష్యాలను సాధించేందుకు నైపుణ్యాభివృద్ధి ఎంతో అవసరమని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వక్తలు సూచించారు. కార్యక్రమాన్ని యూట్యూబ్ లైవ్ ద్వారా జిల్లా యువత ఆసక్తిగా వీక్షించారు.



# యవ్వన బాలిక సంరక్షణ అందరి భాధ్యత

**- కౌమార బాలికల్లో రక్తహీనత లేకుండా చూడాలి : డి ఎం హెచ్ ఓ రామారావు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: యవ్వనదశ లో ఉన్న ఆడపిల్లలను సంరక్షించుకోవాల్సిన భాద్యత సమాజంపైన ఎంతైనా ఉందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ డి రామారావు పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక వెంకటేశ్వరానగర్ అర్బన్ హెల్త్ సెంటర్లో మెప్మా పరిధిలో పనిచేస్తున్న సెల్ఫ్ స్వయం సహాయక సంఘాల బాధ్యుల యవ్వన బాలికలు, తల్లిదండ్రులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బాల్యదశ నుండి కౌమరదశ కు మధ్యలో ఆడపిల్లల్లో అనేక మార్పులు జరుగుతాయని వాటిని గుర్తించి తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రస్తుతం బాలికలు డైటింగ్ పేరుతో సమతుల్య ఆహారం తీసుకోవడం లేదని దీనివల్ల అనేక రకమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. దశకు చేరిన పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి కదలికల్లో అవయవాల్లో జరిగే మార్పులను గుర్తించి తగిన రీతిగా వారికి అవసరమైన సూచనలు సలహాలు ఇస్తూ ఏపీ 26 ఎదుగుదలకు కృషి చేయాలని కోరారు స్నాక్స్ పేరుతో తినేది మొత్తం విశాహారమని ఇంట్లో దొరికే ప్రకృతి సిద్ధంగా దొరికే వాటిలోనే బెల్లం పల్లీలు ఆకుకూరలు సరసమైన ధరలకు దొరికే పళ్ళు వంటివి తీసుకొని సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తయారు కావాలని సూచించారు. డాక్టర్ ఐ దేవిశ్రీ మాట్లాడుతూ యుక్తవయస్సు వచ్చిన ఆడపిల్లల ఆరోగ్యశీ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని కోరారు. ముఖ్యంగా బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత ప్రధానమన్నారు. మెప్మా టి ఎం సి వి సుజాత మాట్లాడుతూ మెప్మా లో పనిచేస్తున్న సిబ్బంది పిల్లలకు అవగాహన కల్పించేందుకు కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ దివాకర ఐఏఎస్ కు జిల్లా వైదధికారి డాక్టర్ డి రామారవు కు కార్యక్రమం నిర్వహించిన డాక్టర్ దేవిశ్రీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ జడ్ ఎస్ జయపాల్, సి ఓ జి ఉపేంద్ర, ఫార్మాసిస్ట్ ముదసర్, స్టాఫ్ నర్సులు హసీనా, షమీమ్ ఏ ఎం ఎం లు కావ్య, రహీంబీ, సంధ్య, శారద తదితరులు పాల్గొన్నారు.

**- హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించండి**

ప్రస్తుతం 15 ఏళ్ల లోపు పిల్లలకు ప్రభుత్వం ఇస్తున్న టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు మహిళల్లో అధికంగా వచ్చే సర్వికెల్ క్యాన్సర్ వ్యాధిని అరికట్టేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తీసుకుందనివివరిస్తూ ప్రతి బాలికకు టీకాను ఇప్పించి నూరుశాతం ఫలితం సాధించేందుకు ప్రతీఒక్కరు కృషిచేయాలనీ కోరారు.

# అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలి

**- హౌసింగ్ సొసైటీ కి 23 ఎకరాల స్థలాన్ని అప్పగించాలి**

**- జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న జర్నలిస్టులకు తీరని అన్యాయం**




ఖమ్మం, నేటి శుభోదయ ::: జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణి జర్నలిస్టు వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయని, గత ప్రభుత్వం క్యాబినెట్ లో 23.2 ఎకరాల భూమిని ఖమ్మం జర్నలిస్టులకు కేటాయిస్తూ జీవో జారీ చేశారని , కానీ వాటిని అమలు చేయడంలో నేటి పాలక పక్షాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ నుంచి మయూరి సెంటర్ మీదుగా అమరవీరుల స్తూపం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద జర్నలిస్టులు నివాళులు అర్పించిన అనంతరం జరిగిన సభలో టి యు డబ్ల్యూ జె (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిశీలిస్తామని అనేక వాగ్దానాలు చేసిన నేటి పాలకులు అధికారంలోకి వచ్చాక జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ద్వంద వైఖరి అవలంబించడం బాధాకరం అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా జర్నలిస్టులకు కేటాయించిన 23.2 ఎకరాల భూమిని హౌసింగ్ సొసైటీ ద్వారా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో కాలయాపన చేయడం మంచిది కాదన్నారు. ఈనెల 21న జరిగే క్యాబినెట్ సమావేశంలో సరైన నిర్ణయం తీసుకొని జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు వచ్చే విధంగా ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనేక చీకటి జీవోలు జారీ చేస్తూ కోత విధించే విధంగా వ్యవహరించడం సరైంది కాదు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, జిల్లా ఉపాధ్యక్షులు మంజుల ఉపేందర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కి గోపి, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా వీడియో గ్రాఫర్స్ అధ్యక్షులు నాగరాజు,ఎలక్ట్రానిక్ మీడియా నగర కార్యదర్శి కె .అశోక్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పానకాలరావు, ముత్యాల కోటేశ్వరరావు, రేపాక యాదగిరి, పులి శ్రీను ,మూల జీవన్ రెడ్డి, నాయకులు మురళి, నరేష్, నల్లమోతు శ్రీను, ఉల్లోజు రమేష్, జక్కుల వెంకటరమణ, హుస్సేన్, ఈసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, శ్రీధర్, ఎన్ రమేష్, సాయి, రామకృష్ణ, తోట గణేష్, పెంటి వెంకటేశ్వర్లు, ఉత్కంఠం శ్రీనివాస్, మహిళ జర్నలిస్ట్ రోజా, రవీందర్ ,నాయుడు, వేణుగోపాల్, శేఖర్, మధు, సుధాకర్, బాబు, లింగయ్య, సతీష్ ,మహేష్, నరసింహారావు, నాగేశ్వరరావు, గుండు శ్రీను, వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# వాసిని వీరయ్య మృతి బాధాకరం

**- తుదిశ్వాస వరకు ప్రజల కోసం పనిచేసిన అమరులకు ఆదర్శంగా ఉద్యమాలు నిర్మించాలి - వాసిని వీరయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్**



జూలూరుపాడు, నేటి శుభోదయ ::: కాకర్ల సీపీఐ సీనియర్ నాయకులు, వాసిని వీరయ్య మృతి బాధాకరం అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ అన్నారు. కాకర్ల గ్రామంలో వాసిని వీరయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప, సానుభూతి తలిపారు. ఆయన మాట్లాడుతూ తుదిశ్వాస వరకు ప్రజలకోసం పనిచేసిన అమరుల ఆదర్శంగా ప్రజాసమస్యలుపై ఉద్యమాలు నిర్మించాలినీ అన్నారు. వాసిని వీరయ్య లేని లోటు కుటుంబానికే కాక పార్టీ కూడా తీరని లోటు అని అన్నారు. పార్టీలో అనేక సేవలు అందించారని గుర్తుచేశారు. త్యాగదనులు అందించిన ఎర్రజెండాని కాకర్ల ప్రాంతంలో సగర్వాంగా నిలబేడదానీ, కుటుంబ సభ్యులకు అండగా కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని తెలిపారు. నివాళులర్పించినవారు కాకర్ల గ్రామ శాఖ కార్యదర్శి చిమాట ముత్తయ్య, ఉదరి నాగయ్య, బెజవాడ సీతయ్య, కంపసాటి నాగేశ్వరరావు, ముత్తిలింగం, బెజవాడ వెంకటేశ్వర్లు తదితరులు నివాళులర్పించారు.

# పుచ్చలపల్లి సుందరయ్య జీవితం అందరికీ ఆదర్శం కావాలి


**- సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను**



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పేర్కొన్నారు. మంగళవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గజ్జల వెంకటయ్య భవన్ లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి పిండిప్రోలు, బచ్చోడ్, హైదర్ సాయి పేట, సుబ్లేడ్ తదితర గ్రామాల్లో వర్ధంతి సభలు నిర్వహించడం జరిగింది. ముందుగా సుందరయ్య చిత్రపటాలకు పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కొమ్ము శ్రీను మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పోరాడి తమ జీవితాన్ని అంకితం ఇచ్చిన మహనీయుడని పార్లమెంటు లో ప్రజల హక్కుల కోసం మాట్లాడి సైకిల్ పై వెళ్లేవాడని తెలిపారు . పేదలకు వ్యవసాయ కార్మిక సంఘం ఉండాలని సంఘాన్ని స్థాపించాడని కుల వివక్షత అంతరాలు పోవాలని ఏర్పాటు చేశాడని సుందర రామిరెడ్డి పేరును మార్చి రెడ్డిని తీసేశాడని పిల్లలు ఉంటే స్వార్థం పెరిగిద్దని పిల్లలు లేకుండా ఆపరేషన్ చేయించుకుని ప్రజలే నా పిల్లలని జీవితాన్ని త్యాగం చేశాడని ఆయన కొనియాడారు. భూస్వామి కుటుంబంలో పుట్టిన పేద వర్గాల కోసం పనిచేసిన మహనీయుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొలిచలం స్వామి, నెరుసుల వెంకటేష్, పప్పుల ప్రసాద్, దొండేటి నిర్మల్ రావు, చల్లా వెంకటేశ్వర్లు, సర్పంచ్ కామల్ల సువార్త, గుండెపుడి సోమన్న, పోలేబోయిన ముత్తయ్య, కొమ్ము నాగేశ్వరరావు, వెంకన్న, మస్తాన్, పప్పుల ఉపేందర్, దొండేటి నిర్మల్ రావు, పప్పుల ప్రసాద్, పిట్టల పాపారావు, రామనబోయిన రవి, పప్పుల చిన్న ఉపేందర్, కామల్ల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండలో నేటి నుంచి వీఓఏల సమ్మె

**కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని**



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి రాజు) సిరికొండలో నేటి నుంచి వీఓఏల సమ్మె తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సిరికొండ మండలంలో వీఓఏలు సమ్మె బాట పట్టారు. సిరికొండ మండల కేంద్రంలో వీఓఏల అధ్యక్షుడు మూన్ సింగ్ ఆధ్వర్యంలో మంగళవారం ఎస్సై రామకృష్ణ, ఎంపీడీవో, ఏపీఎంలకు సమ్మె నోటీసులు అందజేశారు. 58 జీవోను ఎత్తివేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీని వర్తింపజేయాలని, అర్హులైన వీవోఏలను గుర్తించి సీసీలుగా పదోన్నతి కల్పించాలని, రూ.20 లక్షల బీమా వర్తింపజేయాలని, గ్రామాల్లో ఉచిత ట్యాబ్ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని, ఐడీ కార్డులు జారీ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

# ఉద్యమ బిడ్డ కవితమ్మ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ లో బేకరీ రాజు 100 మందితో చేరిక





( నేటి శుభోదయ మహేశ్వరం మే 19:)తెలంగాణ రక్షణ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పాండురంగారెడ్డి, టిఆర్ఎస్ జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు శివకుమార్, ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ చెందిన నాయకులు 100 మంది టిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అమ్మ టిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు ,బేగరి రాజు కాంగ్రెస్ పార్టీ ,యండి అన్వార్ ఖాన్. కాంగ్రెస్ పార్టీ ,మేకగూడెం బిక్షపతి కాంగ్రెస్ పార్టీ ,షేక్ మహమ్మద్ నూర్ భాయ్ కాంగ్రెస్ పార్టీ చాకలి విక్రమ్ బీజేపీ ,బొక్క సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ , బొక్క రవీందర్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ, కావలి శ్రీనివాస్ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ, చాకలి వినోద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ, ఎండి ఇనుస్ కాంగ్రెస్ పార్టీ, మాలని రాజు కాంగ్రెస్ పార్టీ, గాండ్ల సంతోష్ బిఆర్ఎస్ పార్టీ , కుమ్మరి జనార్దన్ బిఆర్ఎస్ పార్టీ , బోడ భాస్కర్ కాంగ్రెస్ పార్టీ , మంగలి శివ, ఎండి వినాయక్ ,ఎండి అలీ ,ఎండి ఏయ్యా,శ్రీకాంత్ తదితరులుపాల్గొన్నారు,చాకలి విక్రమ్ బీజేపీ ,బొక్క సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ , బొక్క రవీందర్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ , కావలి శ్రీనివాస్ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ, చాకలి వినోద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ, ఎండి ఇనుస్ కాంగ్రెస్ పార్టీ, మాలని రాజు కాంగ్రెస్ పార్టీ , గాండ్ల సంతోష్ బిఆర్ఎస్ పార్టీ, కుమ్మరి జనార్దన్ బిఆర్ఎస్ పార్టీ , బోడ భాస్కర్ కాంగ్రెస్ పార్టీ , మంగలి శివ,, ఎండి వినాయక్,ఎండి అలీ,ఎండి ఏయ్యా ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# జనగణన--2027కు ప్రజలు సహకరించాలి:జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్



మల్కాజ్గిరి,మే 19: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు చేపడుతున్న జనగణన--2027 కార్యక్రమానికి ప్రజలందరూ పూర్తి సహకారం అందించాలని జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ విజ్ఞప్తి చేశారు. జనగణన ప్రక్రియలో భాగంగా సిబ్బంది ఇంటింటికి వెళ్లి కుటుంబాలు, గృహాలకు సంబంధించిన వివరాలను సేకరిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగణన ద్వారా సేకరించే సమాచారం దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అందువల్ల ప్రజలు సరైన, నిజమైన సమాచారాన్ని అందించి సిబ్బందికి సహకరించాలని కోరారు. జనగణన సిబ్బంది అధికారిక గుర్తింపు కార్డులతోనే విధులు నిర్వహిస్తారని, ప్రజలు వివరాలు అందించే ముందు వాటిని పరిశీలించవచ్చని తెలిపారు.అదేవిధంగా గృహ యజమానులు, అపార్ట్మెంట్ సంఘాలు, కాలనీ సంక్షేమ సంఘాలు, స్థానిక ప్రజాప్రతినిధులు కూడా జనగణన సిబ్బందికి అవసరమైన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. జనగణన--2027 దేశ భవిష్యత్ అభివృద్ధికి ఎంతో కీలకమని, ప్రతి పౌరుడు బాధ్యతగా ఈ కార్యక్రమంలో భాగస్వామి కావాలని సంచిత్ గంగ్వార్ కోరారు.

# టీఎస్ ఆర్ జె సి ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులతో త్రివేణి కి అగ్రస్థానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇటీవల విడుదలైన టీఎస్ ఆర్ జె సి ఫలితాల్లో ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. ఈ ఫలితాల్లో సి హెచ్ సాయి దీక్షిత్ 117 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 21 వ ర్యాంక్, కె రిషిత 111 మార్కులతో 27 వ ర్యాంక్ , బి హరిచందన 110 మార్కులతో 32 వ ర్యాంక్, హర్షవర్ధన్ 112 మార్కులతో 38 వ ర్యాంక్,దేవి వెంకట సాయి 110 మార్కులతో 46 వ ర్యాంక్, 100 ర్యాంక్ ల లోపు 10 మంది విద్యార్థులు, 1000 ర్యాంక్ ల లోపు 16 మంది సాధించి త్రివేణి ని మరొక్కసారి అగ్రపధాన నిలిపారు.ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించడం త్రివేణి విద్యార్థులకు అలవాటని, అది సాధారణంగా జరిగే విషయమేనని ఆయన అన్నారు. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కేవలం ఎస్ఎస్సి ఫలితాల్లోనే కాదు ఏ పోటీ పరీక్షల్లో అయినా త్రివేణి విద్యార్థులు ముందంజలోనే ఉంటారని అన్నారు. విజయం సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పటిష్ట ప్రణాళికా బోధనతో పాటు,ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడం వలన ఈ ర్యాంకులు సాధించడం జరిగిందని, దీని పట్ల త్రివేణి యాజమాన్యానికి ,ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులపై వేధింపులు ఆపాలి

**అశ్వారావుపేట ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన..**

**ఆర్ఎంపీ--పీఎంపీ సిపి ఈ పి సంఘం నాయకుల వినతి...**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 19,( నేటి శుభోదయ ),భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రామీణ వైద్యులపై జరుగుతున్న రైడింగ్లు, జరిమానాలను నిలిపివేయాలని టీఎస్ ఆర్ఎంపి పిఎంపి సి పి, ఈపీ సంఘం నాయకులు సోమవారం నాడు అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ను నియోజవర్గ కేంద్రంలో కలిసి వినతి పత్రం ఇచ్చి కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాలు అందజేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. అలాగే మున్సిపల్ చైర్పర్సన్ శశికళ, వైస్ చైర్పర్సన్ జూపల్లి రమేష్లను కూడా సంఘ నాయకులు కలిసి సమస్యలను వివరించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యవరపు జగదీష్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు పి. వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి టి. రామదాసు, జిల్లా ఖజాంచి టి. కృష్ణతో పాటు జిల్లా, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రాత్రింబవళ్లు ప్రజలకు ప్రథమ చికిత్స అందిస్తూ అవసరమైతే ప్రభుత్వ ఆసుపత్రులకు రోగులను రిఫర్ చేస్తున్నామని తెలిపారు. తమ పరిధి దాటి వైద్యం చేయవద్దని సూచిస్తే తప్పకుండా పాటిస్తామని చెప్పారు. పెద్ద కేసులను ప్రభుత్వ ఆసుపత్రులకు పంపించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.పల్స్ పోలియో వంటి ప్రభుత్వ వైద్య కార్యక్రమాల్లో ఆర్ఎంపీ, పీఎంపీలను భాగస్వామ్యం చేయాలని కోరారు. మెడికల్ అధికారులు వచ్చినప్పుడు పూర్తి సహకారం అందిస్తామని, మొదటిసారి సూచనలు ఇచ్చి, అదే తప్పు పునరావృతమైతే మాత్రమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# గ్రామ అభివృద్ధి కొరకు కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన సర్పంచ్ ఆర్మీ రవి



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుద్దవాగు తండా గ్రామపంచాయతీ ముజాహితీపురం గ్రామాల అభివృద్ధి పనుల కొరకు మంగళవారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో శుద్ధ వాగు తండా సర్పంచ్ ఆర్మీ రవి, గ్రామ ప్రజలు కలెక్టర్ దివాకర టిఎస్ కలిసి గ్రామ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్ త్వరలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారని ఆర్మీ రవి తెలిపారు. శుద్ధ వాగు తండా గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్లు తదితర అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన నిమిత్తం ఎంపీడీవో సిలార్ సాహెబ్ గ్రామంలో పర్యటించి అభివృద్ధి పనులను పర్యవేక్షించారు.

# జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల పోలీస్ ఫైరింగ్ రేంజ్ నందు జిల్లాలోని పోలీసు అధికారులు,సిబ్బందికి యాన్యువల్ ఫైరింగ్ ప్రాక్టీస్



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఆర్మడ్ రిజర్వ్ అధికారుల ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బందికి వారం రోజుల పాటు యాన్యువల్ ఫైరింగ్ ప్రాక్టీస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలీస్ శాఖలో వినియోగించే అన్ని రకాల ఆయుధాలతో ఫైరింగ్ ప్రాక్టీస్ చేస్తారు.జిల్లాలోని మొత్తం 1469 మంది పోలీసు అధికారులు, సిబ్బంది ఫైరింగ్ ప్రాక్టీస్ నకు హాజరు కానున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం ప్రజలకు సేవలు అందిస్తూ విధులు నిర్వర్తించే పోలీసు అధికారులు,సిబ్బంది ప్రతి ఏడాది పోలీస్ శాఖలో వినియోగించే ఆయుధాలతో జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్,హేమచంద్రపురం నందు గల పోలీస్ ఫైరింగ్ రేంజ్ నందు ప్రాక్టీస్ చేయడం జరుగుతుంది. విడతల వారీగా జిల్లాలోని పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరూ ఈ ఫైరింగ్ ప్రాక్టీస్ నందు పాల్గొననున్నారు.

# వింత సంఘటనలతో భయాందోళనలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: భారతదేశంలో ఎంతో పేరు ప్రఖ్యాతలు గడించిన ప్రజాసేవకై నిరంతరం సేవలందించిన ఎందరో నాయకులు వారి వారి పుత్ర రత్నాల వల్ల అపఖ్యాతిని కూడగట్టుకున్నారు. కిందిస్థాయి నుండి ఉన్నత స్థాయికి ఉన్నత పదవులు అలంకరించిన ఎందరో మహానుభావుల నాయకులు పుత్ర రత్నాల వల్ల కొన్ని సందర్భాలలో ఓటమిపాలైన సంఘటనలు కూడా లేకపోలేదు. వారసత్వ రాజకీయాల వ్యామోహం ధనార్జన, భూకబ్జాలు, సెటిల్మెంట్, లైంగిక వేధింపులు వంటి అంశాలలో నాయకుల పుత్ర రత్నాలు వేలు పెట్టడం వల్ల తమ ఖ్యాతి ను కూడా కట్టుకున్న నాయకులు లేకపోలేదు. సర్పంచ్ స్థాయి నుండి ప్రధాని స్థాయి వరకు ఎవ్వరు అతీతులు కారు. అందరూ వారి వారి కుమారుల వల్ల ఇబ్బందుల పాలైన సంఘటనలు ఉన్నాయి. ఇటీవల కాలంలో ఇవి ఎక్కువైనాయి. తమ పిల్లలను రాజకీయ వారసత్వ నాయకులకు అందించాలని తపనతో వారు ఏం చేస్తున్నారు. వారి పేరును వాడుకొని సక్రమమైన రీతిలో నడవకపోవడం వల్ల అపఖ్యాతి పాలవుతున్నారు. వారి రాజకీయ భవిష్యత్తును వారి వారసులు చేతులారా నాశనం చేసుకుంటున్నారు. మంచి పేరు ప్రఖ్యాత ఉన్న నాయకుల కుమారుల చేష్టల వల్ల వారు రాజకీయంగా ఎదగకపోగా కనుమరుగైన సంఘటనలు ఉన్నాయి. వారిని అపఖ్యాతి పూజ చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇటువంటి సంఘటన మూలంగా రాజకీయాల్లో తమ వారసులను దింపిన కొన్నిచోట్ల ఓటర్ల తీర్పు వల్ల ఓటమిపాలయ్యారు. ఇది కేవలం వారసుల అనుసరించిన తీరు వల్లే కారణం. అందరికీ విషయం వర్తించదు. వారసత్వ రాజకీయాలు చేపట్టి తల్లిదండ్రులు చేపట్టిన పేరు ప్రఖ్యాతలు ద్వారా ప్రత్యక్ష రాజకీయాల్లో దిగి సేవలు అందిస్తున్న వారు కూడా ఉన్నారు. ప్రజాసేవ ప్రజా దృక్పథం ప్రజల కష్టసుఖాలను బాధలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వారికి అండదండగా నిలిచే వారికి వారసత్వ రాజకీయాల్లో సేవలు చేస్తే ప్రజలు ఆదరిస్తారు. లేకుంటే ప్రజలు వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలికేలా తీర్పునిచ్చే అవకాశం ఉంది. వారసత్వం ద్వారా రాజకీయాలకు వచ్చే యువ నాయకులు ప్రజాసేవకై పునరింకితమై మీ తల్లిదండ్రులు చేసిన మంచి పనులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగిపోతే మీ రాజకీయ భవిష్యత్తుకు తిరుగుండదు. మీ మంచితనమే మీసేవ తత్తరతే నీ రాజకీయ భవిష్యత్తుకు పునాదికా కలదు. ఇది అన్ని రాజకీయ పార్టీలకు వర్తిస్తుందని అనుభవ పూర్వకంగా కొందరు చెప్పిన సలహాలు సూచనలు గా భావించవచ్చు.

## సదాశివపేటలో ఘనంగా హెచ్ పి వి ఆరోగ్య అవగాహన శిబిరం

### పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ అంజమ్మ ,13వ వార్డ్ కౌన్సిలర్ విశాలి నాగరాజు గౌడ్




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి :సదాశివపేట పట్టణంలో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కల్పించే దిశగా మరో ముందడుగు పడింది. పట్టణంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన హెచ్ పి వి ఆరోగ్య శిబిరం అత్యంత విజయవంతంగా ముగిసింది. మహిళల్లో వచ్చే గర్భాశయ క్యాన్సర్ నివారణకు దోహదపడే ఈ హెచ్ పి వి వ్యాక్సిన్ మరియు ఆరోగ్య పరీక్షలపై ప్రజలకు ఈ శిబిరం ద్వారా అవగాహన కల్పించారు.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ అంజమ్మ , అలాగే 13వ వార్డు కౌన్సిలర్ ఎర్ర విశాలి నాగరాజ్ గౌడ్ హాజరయ్యారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వైద్య సేవలను, శిబిరం జరుగుతున్న తీరును వారు స్వయంగా పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.?ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ అంజమ్మ మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ఇటువంటి ఉచిత ఆరోగ్య శిబిరాలను సదాశివపేట ప్రజలు, ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.?వార్డు కౌన్సిలర్ ఎర్ర విశాలి నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ... 13వ వార్డుతో పాటు పట్టణంలోని ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం కృషి చేస్తామని, ఇలాంటి అవగాహన శిబిరాలు మరిన్ని నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పెన్షన్ లబ్ధిదారులు ఆధార్ తో పేర్లు నమోదు చేసుకోవాలి

### - ఎం వెంకటాయపాలెం గ్రామ పంచాయతి సర్పంచ్ ఏగినాటి విజయ్ కుమార్

ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: పెన్షన్ లబ్ధిదారులు,ఆధార్ తో తమ యొక్క పేర్లను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని ఎం , వెంకటాయపాలెం గ్రామ పంచాయతి సర్పంచ్ ఏగినాటి విజయ్ కుమార్ గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.ఎం , వెంకటాయపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని వృద్ధాప్య, వికలాంగుల,వితంతు,ఒంటరి మహిళ ల పెన్షన్ లబ్ధిదారులు తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియ ఈ నెల 15 నుండి వచ్చే జూన్ నెల 5 వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి పెన్షన్ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయానికి రాలేని వారు కార్యదర్శి కిషోర్ కుమార్ కే కి సమాచారం అందిస్తే ఇంటి వద్దకే వచ్చి నిర్ధారణ చెయ్యడం జరుగుతుందన్నారు.ఆధార్ కార్డ్ వెరిఫికేషన్ చేయించుకోని వారి పెన్షన్లు ప్రభుత్వం నిలిపివేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ విషయాన్ని గమనించి పెన్షన్ దారులు సహకరించాలని కోరారు.

## కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను కొనసాగించాలని

### -డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్

### -సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య




ఇబ్రహీంపట్నం(నేటి శుభోదయ)ప్రతినిధి మే 19:మంగళవారం ఇబ్రహీంపట్నంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో సుందరయ్య 41 వ వర్ధంతి సభను నిర్వహించారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ సుందరయ్య ఆశయాలు ప్రతి కార్యకర్త కొనసాగించాలని అన్నారు.1913 మే 1న ఆంధ్రప్రదేశ్ లోని, నెల్లూరు జిల్లా, అలగానిపాడు గ్రామంలో సంపన్న భూస్వామ్య కుటుంబంలో జన్మించినారు. భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో అగ్రగాన్యుడు స్వాతంత్ర సమరయోధుడు, నిరాడంబరలతకు నిదర్శనం.1930 లో మహాత్మా గాంధీ పిలుపు మేరకు తన చదువును మధ్యలోనే వదిలేసి రెండేళ్లు జైలు శిక్ష అనుభవించారు. స్వాతంత్ర దినోత్సవ సమయంలోనే కమ్యూనిజం వైపు ఆకర్షితులయ్యారు. నిజాం నిరంకుశ పాలన భూస్వామ్య, దోపిడీకి వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి తెలంగాణలో 10 లక్షల ఎకరాల భూములను పంచిన గొప్ప యోధుడని కొనియాడారు. కులవ్యక్ష వ్యతిరేకంగా అంటరానితనం నిర్మూలన కోసం పాటుబడి ఆదర్శమూర్తి అన్నారు.నేటి పాలకులు సుందరయ్యను ఆదర్శం తీసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల పైన బారాలు మోపుతూ గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం వల్ల పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.యుద్ధాలకు కారణమైన సామ్రాజవాదాన్ని వ్యతిరేకించకుండా మోడీ మౌనం వహించడం సిగ్గుచేటు అన్నారు. ఇరాన్ పై ఇజ్రాయిల్ చేసిన యుద్ధం కారణంగా మనదేశంలో గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల ఇతర నిత్యవసర సరుకుల ధర లు పెరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రజలను పొదుపు చేయాలని చెప్తూ మోడీ మాత్రం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తు విదేశీ పర్యటనలు చేయడం సరైనది కాదన్నారు. విదేశీ పర్యటన ద్వారా అమెరికా ప్రయోజనాల కోసం మోడీ పాటుపడుతున్నాడని ఎద్దేవా చేశారు. ప్రజ సమస్యల పరిష్కారం కోసం కార్మిక, కర్షకులు హక్కుల కోసం జరిగే పోరాటంలో పార్టీ శ్రేణులు ప్రజలను కలుపుకొని పోరాటాలు నిర్వహించినప్పుడే సుందరయ్య కు ఇచ్చే నిజమైన నివాళులన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందుకూరు జగన్, ఏర్పుల నర్సింహ,జిల్లా కమిటీ సభ్యులు ఆలంపల్లి నర్సింహ, అంజయ్య, చాతాళ్ల జంగయ్య, బుగ్గరాములు,రావుల జంగయ్య, పి. జగన్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మూసిలయ్య,మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షకార్యదర్శులు శారద,గణేష్,మహిళ సంఘం జిల్లా అధ్యక్షులు విజయమ్మ,అరుణ, నాయకులు నర్సింహ, ప్రభుదాసు, విగ్నేష్, శ్రీమన్నారాయణ, యాదగిరి, అశోక్, సత్తన్న, వీరేష్, తావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# బొగ్గు రవాణాలో కేసీహెచ్‌పిది కీలక పాత్ర

### మల్టీ- డిపార్ట్మెంట్ బృందం కన్వీనర్ దుర్గం రామచందర్, మణుగూరు (జిఎం),

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 19,( నేటి శు భోదయ),మన సంస్థ, మన గని, మన బాధ్యతలను వివరించే మల్టి డిపార్ట్మెంట్ బృందం మణుగూరు ఏరియా వ్యాప్తంగా ఈ నెల 18వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమలలో భాగంగా మంగళవారం నాడు మల్టి డిపార్ట్మెంట్ బృందం తనిఖీ బృందం మణుగూరు ఏరియా కేసిహెచ్‌పిను సందర్శించి ఉద్యోగులకు, అధికారులకు మన సంస్థ, మన గని, మన బాధ్యత అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడశీ జరిగింది.ఈ అవగాహన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మల్టీ- డిపార్ట్మెంట్ బృందం కన్వీనర్ దుర్గం రామచందర్ (జిఎం) ముందుగా కేసిహెచ్‌పిలో ప్రసంగిస్తూ... బొగ్గు రవాణాలో కేసిహెచ్‌పి కీలక పాత్ర పోషిస్తుంది కాబట్టి బొగ్గు సరఫరాలో, రవాణాలో ఎలాంటి ఆటంకం కలుగకుండా యంత్రాల పనితీరును అనుక్షణం పర్యవేక్షిస్తూ ఉండాలి. కేసిహెచ్‌పి పని తీరు ప్రతిక్షణం ఎంతో విలువైనది కాబట్టి బ్రేక్ డౌన్ జరిగే అవకాశాలను ముందుగానే పసిగట్టి వెంటనే తగు చర్యలు తీసుకోవడం అలాగే ఏదేని కారణం వల్ల బ్రేక్ డౌన్ జరిగిన ఎడల వెంటనే మరమ్మత్తులు జరిపేందుకు సంబందిత అదనపు పరికరాలు ముందస్తుగానే సిద్దంగా ఉంచుకోవాలి. ముఖ్యంగా బొగ్గు రవాణాలో వినియోగదారులకు సంతృప్తి కలిగేలా నాణ్యమైన బొగ్గును అందించేందుకు సెల్ పిక్కింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి. అలాగే నిత్యం బొగ్గు లోడింగ్ ప్రక్రియలో పాల్గొనే కార్మికుడు, సుపర్వైజర్లు ఎల్లపుడూ పూర్తి స్థాయిలో రక్షణ పరికరాలు ధరిస్తూ, రక్షణ పరిధిలో పని చేయాలి. అలాగే దుమ్ము, ధూళి మరియు వాయు కాలుష్యం తో ఉద్యోగుల ఆరోగ్యం దెబ్బతినకుండా అనునిత్యం కేసిహెచ్‌పి ప్రాంగణంలో, పరిసరాలలో



వాటర్ స్ప్రెయింగ్ చేస్తుండాలని సూచించారు. అలాగే వాయు కాలుష్య నివారణలో వృక్షాలు ముఖ్య పాత్ర పోషిస్తాయి కాబట్టి కేసిహెచ్‌పి పని ప్రదేశాలలో, పరిసర ప్రాంతాల్లో విరివిగా మొక్కలను నాటి వాటిని పరిరక్షిస్తూ వృక్ష్య సంపదను పెంచేందుకు కృషి చేయాలని తెలియజేశారు. కేసిహెచ్‌పి నుండి నిర్ధేశించిన బొగ్గు రవాణా లక్ష్యాలను సాధించడానికి ఉద్యోగులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. అలాగే కేసిహెచ్‌పి పరిసర ప్రాంతములను పరిశుభ్రముగా మరియు పర్యావరణానికి మెరుగుపర్చడానికి తగిన చర్యలు తీసుకుంటునందుకు కేసిహెచ్‌పి అధికారులను మరియు ఉద్యోగులను జిఎం అభినందించారు. మణుగూరు ఏరియా కేసిహెచ్‌పి వార్షిక బొగ్గు రవాణా లక్ష్యం గురించి పవర్ పాయింట్ ప్రేసెంటేషన్ ద్వారా వివరిచారు. అలాగే ఈ రోజు 2వ షిఫ్ట్ లో పికేఓ నందు ఉద్యోగులతో మాట్లాడుతూ.. 2026-27 సంవత్సరంలో మణుగూరు వార్షిక ఉత్పత్తి లక్ష్యమైన 96.26 లక్షల టన్నులు మరియు సింగరేణి వ్యాప్తంగా 65 మిలియన్ టన్నులను సమిష్టి కృషితో సాధిశీచాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రక్షణతో సాధిశీచడానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచిస్తూ కంపెనీ ముందున్న సవాళ్ళు మరియు ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా తదితర అంశాల పై పవర్ పాయింట్ ప్రేసెంటేషన్ ద్వారా కూలంకషంగా వివరించడం జరిగింది. సింగరేణి వ్యాప్తంగా మరియు మణుగూరు ఏరియాకు సంబంధించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా మరియు ఓబిగ వెలికితీత వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం బి. శ్రీనివాస చారి , ఏరియా ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్, పీఓ పీకేఓసీ ఎం. శ్రీరమేశ్ , ఏజిఎం(ఐఈడ్న్) సిహెచ్. రాంబాబు , ఏజీఎం(పర్సనల్) ఎస్. రమేశ్ , డిజిఎం(కేసిహెచ్‌పి) వి.మధన్ నాయక్, ఆర్.ఎస్. గౌడే , డిజిఎం(క్వాలిటీ) నాగ రమేశ్ , ఓసి-4 మేనేజర్ రమణారెడ్డి , ఫైనాన్స్ మేనేజర్ పి. రమేశ్ మరియు ఇతర అధికారులు, అలాగే గుర్తింపు సంఘం ( ఏఐటియుసి) బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్ , ప్రాతినిధ్య సంఘం( ఐ ఎన్ టి యు సి) వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు, డిజిఎం(కేసిహెచ్‌పి) వి.మధన్ నాయక్ , ఓసి -2 సంక్షేమ అధికారి చంద్రకిరణ్ మరియు కేసిహెచ్‌పి ఫస్ట్ షిఫ్ట్, నైట్ షిఫ్ట్, ఓసిశ-×ఎ సెకండ్ షిఫ్ట్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.




## ఉద్యమ బిడ్డ కవితమ్మ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ లో బేగరి రాజు 100 మందితో చేరిక



నేటి శుభోదయ ప్రతినిధి:తెలంగాణ రక్షణ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పాండురంగారెడ్డి, టిఆర్ఎస్ జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు శివకుమార్, ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ చెందిన నాయకులు 100 మంది టిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అమ్మ టిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు ,బేగరి రాజు కాంగ్రెస్ పార్టీ ,యండి అన్వార్ ఖాన్. కాంగ్రెస్ పార్టీ ,మేకగూడెం బిక్షపతి కాంగ్రెస్ పార్టీ ,షేక్ మహమ్మద్ నూర్ భాయ్ కాంగ్రెస్ పార్టీ చాకలి విక్రమ్ బీజేపీ ,బొక్క సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ , బొక్క రవీందర్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ, కావలి శ్రీనివాస్



ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ, చాకలి వినోద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ, ఎండి ఇనుస్ కాంగ్రెస్ పార్టీ, మాలని రాజు కాంగ్రెస్ పార్టీ, గాండ్ల సంతోష్ బిఆర్ఎస్ పార్టీ , కుమ్మరి జనార్దన్ బిఆర్ఎస్ పార్టీ , బోడ భాస్కర్ కాంగ్రెస్ పార్టీ , మంగలి శివ, ఎండి వినాయక్ ,ఎండి అలీ ,ఎండి ఏయ్యా,శ్రీకాంత్ తదితరులుపాల్గొన్నారు,చాకలి విక్రమ్ బీజేపీ ,బొక్క సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ , బొక్క రవీందర్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ , కావలి శ్రీనివాస్ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ, చాకలి వినోద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ, ఎండి ఇనుస్ కాంగ్రెస్ పార్టీ, మాలని రాజు కాంగ్రెస్ పార్టీ , గాండ్ల సంతోష్ బిఆర్ఎస్ పార్టీ, కుమ్మరి జనార్దన్ బిఆర్ఎస్ పార్టీ , బోడ భాస్కర్ కాంగ్రెస్ పార్టీ , మంగలి శివ,, ఎండి వినాయక్,ఎండి అలీ,ఎండి ఏయ్యా ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఆస్బెస్టాస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ను అభినందించిన పి ఎ సి చైర్మన్ గాంధీ..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. : వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని ఆస్బె స్టాస్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలవల తోసన్మానించి, అభినందనలు తెలిపిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా పి ఎ సి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ ఆస్బెస్టాస్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శు భాకాంక్షలు తెలియచేయడం జరిగినది.

అదేవిధంగా ఆస్బె స్టాస్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని , ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి గాని తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని,నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులందరికి ఎల్లవేళలో అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యల పై స్పందిస్తూ ,ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధి కి పాటుపడాలని ఒక ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దే క్రమం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పి ఎ సి చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు.

ఆస్బె స్టాస్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తానని, మౌలిక వసతుల కల్పనకై పెద్ద పీట వేస్తానని, కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యం తో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఆస్బె స్టాస్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ నరేష్, వైస్ ప్రెసిడెంట్ నర్సిములు, జనరల్ సెక్రటరీ మహ్మద్ హుస్సేన్, జాయింట్ సెక్రటరీ రఫిక్, ట్రెజరర్ పుష్ప , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువును చెర బట్టిన వారిపై పిర్యాదులు చేసిన చర్యలేవి

### వందల కోట్ల విలువైన భూమి వెనక అదృశ్యశక్తి ఎవరు

### పానుగంటి పర్వతాలు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా కి భూ కబ్జాల పై పిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటాము అని తెలిపిన హైడ్రా, రెవెన్యూ అధికారులు ఖానామెట్ ఈదుల కుంట చెరువు విషయంలో పిర్యాదులు బుట్ట దాఖలు చేయడం గమనార్హం కోట్ల రూపాయలు విలువ చేసే భూమి అన్యాక్రాంతం అవుతున్నదని మంగళవారం రోజు రంగారెడ్డి జిల్లా జయింట్ కలెక్టర్ కిరణ్మయి ఐఏఎస్ ని కలిసి. శేర్లింగంపల్లి లోని ఖానా మెట్ సర్వే నెంబర్ 7 లో గల ఈదులకుంట చెరువు లో సెల్లార్ లు తవ్వుతున్న భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కాపాడాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ పర్వతాలు విలేకరులతో మాట్లాడుతూ.. కూకట్పల్లి సర్వే నెంబర్ పేరుతో ఖానామేట్ ఈదులకుంట చెరువులు కబ్జా చేసినా కన్స్ట్రక్షన్ యజమానిపై చర్యలు తీసుకోవాలని. శేర్లింగంపల్లి మండలశీ ఖానామెట్ ఈదులకుంట చెరువు కనుమరుగవుతుంది. ఇంకో నాలుగు రోజులు గడిచితే చెరువు స్థలములో బహుళ అంతస్తులు నిర్మాణం చేస్తారు. ఇప్పటికే చెరువును ఎన్ వి ఎస్ అనే.రియల్ ఎస్టేట్ సంస్థ ఆధీనంలోకి తీసుకొని ఈదులకుంట చెరువును చేరవేగంగా సెల్లార్ తోడిస్తున్నారు అందులో నిర్మాణాలు చేసేందుకు సన్నదమవుతున్నారు గతంలో హైడ్ర కమీషనర్ రంగనాథ్ చెరువు ను సందర్శించి ఇది ఈధులకుంట చెరువేనని డిక్లరేషన్ చేసినారు కానీ ఇప్పుడు హైడ్రా శాఖ ఎందుకు కోట్ల విలువైన చెరువును విస్మరించారో తెలియడం లేదు ఖానా మెట్ సర్వేనెంబర్ 7లో 6ఎకరాల 5గుంటలు ఇది ప్రభుత్వ భూమి అని నిధులకుంట చెరువు గా పేర్కొంటూ రెవెన్యూ అధికారులు రాతపూర్వకంగా వివరాలు ఇచ్చారు. హైడ్రా ఏర్పాటు తర్వాత మరోసారి కబ్జానుండి కాపాడాలంటూ హైడ్రా కమీషనర్ రంగనాథ్ కి లిఖితపూర్వకంగా వినతి పత్రాలు సమర్పించారు స్థానిక ప్రజలు.దీనిపై స్పందించిన కమిషనర్ ఈదులకుంట చెరువును మూడుసార్లు స్వయంగా సందర్శించి రెవెన్యూ ఇరిగేషన్ శాఖకు చెందిన అధికారులకు చెరువు వద్దకే పిలిపించి హద్దులను నిర్ణయించాలని ఆదేశించారు. అప్పటికి చెరువు చుట్టూ ఉన్న పెన్షన్ పరిశీలించిన ఆయన రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు కానీ ఇప్పుడు పెద్ద పెద్ద జెసిబిలతో సెల్లార్ కొడుతూ చెరువును కనుమరుగు చేశారు. దయచేసి చెరువును కాపాడాలని కోరుతున్నాము. తక్షణమే పనులను ఆపివేయాలి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి రామకృష్ణ. సిపిఐ శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్యదర్శి కె చందు యాదవ్, ఏఐటిసి మండల అధ్యక్షులు తుపాకుల రాములు, తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై నిరసన

### - సామాన్యుడిపై భారం మోపడం సరికాదు

### కప్పాటి పాండురంగారెడ్డి



( నేటి శుభోదయ మహేశ్వరం మే 19:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ...అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరల పెరుగుదలను సాకుగా చూపుతూ, చమురు సంస్థలు సామాన్యుడిపై మరోసారి ధరల భారాన్ని మోపడం అత్యంత బాధాకరం. ఐదు రోజుల వ్యవధిలోనే రెండోసారి పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడంపై రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... “గత శుక్రవారం (మే 15) లీటరుకు రూ. 3 పెంచిన చమురు సంస్థలు, ఆ గాయం మానకముందే నేడు మరోసారి లీటరుకు సుమారు రూపాయి వరకు పెంచడం దారుణం. తాజా పెంపుతో హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర 111.88కి చేరింది. జిల్లాల్లో రవాణా ఖర్చుల వల్ల ధరలు మరింత భారంగా మారాయి,” అని ఆవేదన వ్యక్తం చేశారు.అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినప్పుడు ఆ ప్రయోజనాన్ని సామాన్యులకు అందించని కంపెనీలు, ధరలు పెరిగినప్పుడు మాత్రం వెంటనే భారాన్ని వినియోగదారులపై నెట్టేయడం శోచనీయం. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు వల్ల రవాణా ఖర్చులు పెరిగి, చివరికి నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకే ప్రమాదం ఉంది. ఇది మధ్యతరగతి, పేద ప్రజల బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం చూపుతుంది.ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహించకుండా, తక్షణమే స్పందించాలి. పెట్రో ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాలు, వ్యాట్ ( వీఏటి) తగ్గించి సామాన్యులకు ఉపశమనం కల్పించాలని కప్పాటి పాండురంగా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.?చమురు సంస్థలు తమ లాభాల కోసం ప్రజల నడ్డి విరుస్తున్నాయని, ఇప్పటికైనా ధరల పెంపును నిలిపివేయాలని ఆయన హెచ్చరించారు.

## పాత పద్ధతిలోనే అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

**పత్రికలకు జిల్లాకు 4 అక్రిడేషన్ కార్డులు ఇస్తామంటే తిరస్కరించిన కమిటీ....**

**ఎం ప్యానల్ లో ఉండి దరఖాస్తు చేసుకున్న ప్రతి జర్నలిస్టు కు కార్డులు ఇవ్వాలని అక్రిడేషన్ కమిటీ తీర్మానం...**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 19,( నేటి శుభోదయ),ప్రభుత్వ కొత్త జీవో 252 నిబంధనలు పాత్రికేయులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని భద్రాద్రి జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు కలెక్టర్ ముందు అభ్యంతరం వ్యక్తం చేశారు.మంగళ వారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ సభ్యుల సమావేశం మంగళవారం నిర్వహించారు.పెద్ద పత్రికల విషయంలో నిబంధన ప్రకారం అక్రిడేషన్ కమిటీ సభ్యులతో పాటు నాలుగు కార్డులు అందిస్తా మని డి పి ఆర్ ఓ ప్రస్తావన తీసుకురాగా జిల్లా కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తిరస్కరించారు.కమిటీ సభ్యులకు ప్రస్తుతం అక్రిడేషన్ కార్డులు అవసరం లేదని జిల్లాలోని అన్ని మండలాల వారీగా వివిధ పత్రికలలో దరఖాస్తు చేసుకున్న మండలాల రిపోర్టర్లకు అక్రిడేషన్ కార్డులు ఇచ్చినప్పుడు మా కమిటీ సభ్యులను కూడా తీసుకుంటామని కమిటీ సభ్యులు కలెక్టర్ ముందు స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రభుత్వం నిబంధన ప్రకారం పెద్ద పత్రికలు తొలుత నాలుగు కార్డులను మంజూరు చేస్తున్నామని తెలిపారు. తమ జిల్లా వ్యాప్తంగా మండలాలలో చిన్నప్పుడే ఆ నాలుగు కార్డులు కూడా తీసుకోవడం జరుగుతుందని కమిటీ సభ్యులు కలెక్టర్ ముందు స్పష్టం చేశారు.ఎం ప్యానల్ ఉన్న ప్రతి పత్రికకు ఎలక్ట్రానిక్,కేబుల్ ఛానెల్ లకు సైతం కార్డులు ఇవ్వాలని కమిటీ సభ్యులు పట్టుబట్టారు.కమిటీ సభ్యుల నిర్ణయాలకుస్పందించిన కలెక్టర్ జిల్లాలో ఏ రిపోర్టర్ కు అన్యాయం జరగకుండా చూస్తామని మీకు సంబంధించిన డిమాండ్లు ఏమైనా ఉంటే దరఖాస్తు సమర్పించాలని సూచించారు. పెద్దపత్రికలకు జిల్లా కేంద్రంలో కార్పొరేషన్, భద్రాచలం టెంపుల్ ఏరియా, నియోజకవర్గాల తోపాటు ఎలక్ట్రానిక్ మీడియా కు జిల్లాలో 9 కార్డులు,కేబుల్ చానళ్లకు కూడా జిల్లా అక్రిడేషన్కార్డులు ఇవ్వాలని కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేసి కలెక్టర్ కు అందించారు. తీర్మానం చేసిన కాపీని కలెక్టర్ తీసుకుని ఐ ఎండ్ పి ఆర్ కమిషనర్ తో మాట్లాడి జిల్లాలోని జర్నలిస్టులు అందరికీ న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో డిపిఆర్ఓ అజ్గర్ హుస్సేన్, కమిటీ సభ్యులు కల్లోజీ శ్రీనివాస్, బి వి. రమణారెడ్డి, వట్టి కొండ రవి, ఎం ఏ. వాహెద్, జి. వెంకటేశ్వర్లు, మొబగాపు ఆనంద్, మాటేటి మధు, ఎండి. యాకుబ్ పాషా, నాగ చంద్ర, ప్రశాంత్, ఆర్టీసీ అధికారి వైఎన్ రావు, పిల్లి రాజేష్, ఫణికుమార్, మోక్షిత్, సిబ్బంది పాల్గొన్నారు.

## గుడేపాడు “గుడి” లో దోపిడి

**గస్తీ పోలీస్ వారికి చిక్కిన దొంగలు..!**

**రూ 2 లక్షల పైగా విలువైన వస్తువుల అపహరణ...**


హనుమకొండ జిల్లా ప్రతినిధి ( ఆత్మకూర్) నేటి శుభోదయ;(మే 19): హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం లోని గుడిపాడు గ్రామంలోని రామాలయం గుడిలో సోమవారం రాత్రి దొంగలు దోపిడీ చేసినట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది. గుడిపాడు జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న రామాలయ దేవాలయంలో గుర్తుతెలియని వ్యక్తులు గుడి తాళాలు పగలగొట్టి దోపిడీ చేసినట్ల గ్రామస్తులుచర్చించుకుంటున్నారు. గుడిలో విలువైన వెండి వస్తువులు రెండు లక్షల విలువ కలిగిన వివిధ సామాగ్రిని అపహరించకపోయినట్లు తెలిసింది. మంగళవారం తెల్లవారుజామున గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గుడి తలుపులు తెరిచి ఉండగా లోపలికి వెళ్లి చూడగా దోపిడి జరిగినట్లు గుర్తించి వెంటనే స్థానిక పోలీస్ వారికి సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. దొంగలు దోచుకుని కమ్మగా తాగి నిద్రపోతే.... దేవుడు నిద్ర పోతాడా...గుడిపాడు రామాలయం గుడిలో దొంగలు దోపిడి చేసి అందులో ఉన్న విలువైన వస్తువులను తీసుకొని ఒక వాహనంలో ఆత్మకూరు శివారులో కి ప్రయాణించి గ్రామ శివారులో ఆదిమరసి నిద్రపోయినట్లు తెలిసింది. అదే సమయంలో స్థానిక ఆత్మకూరు పోలీస్ స్టేషన్ గస్తీ బృందం రాత్రి పెట్రోలింగ్ చేస్తూ తెల్లవారుజామున ఈ దొంగల వాహనం మీద దృష్టి పడినట్లు తెలిసింది. వారి దగ్గర రామాలయంలోని గుడి వస్తువులు దొరికినట్లు తెలిసింది. అయితే ఇది ఇలా ఉండగా రామాలయం గుడి లో దొంగలు పడ్డ విషయం పై రామాలయం చైర్మన్ స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ విషయమై స్థానిక పోలీస్ అధికారులు దర్యాప్తు చేసి దోపిడి పై ముమ్మరంగా ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఈ దొంగల ముఠా ఎక్కడ నుండి వచ్చింది. అందులో ఎవరు ఉన్నారు ఎంతమంది ఎక్కడనుండి? ఇంకా ఏమి దోపి

## అధిక ధరలతో మినరల్ ప్లాంట్ వాటర్



ఏన్కూర్, నేటి శుభోదయ::బిజెపి పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్ ఆధ్వర్యంలో ఏన్కూర్ మండల తాహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు కు వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రంలో ని అంశాలను వివరించారు... ఏన్కూర్ వాటర్ ప్లాంట్ లో ఐ ఎస్ ఐ మార్క్ బ్రాండ్ లేకుండా అధిక ధరలతో పాటు అధిక కెమికల్స్ ను వాడుతూ ప్రజల అనారోగ్యం పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర విచారణ కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గూగులోతు రాములు, బానోతు సుజాత తదితరులు పాల్గొన్నారు.

## కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ కు అభినందనల వెల్లువ



కూకట్ పల్లి నేటి శుభోదయ ..మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ని ఈసీఐఎల్, కాప్రా, దమ్మాయిగూడ, తార్నాక, కమ్మ సంఘాల ప్రతినిధులు బండి రమేష్ ను కలసి అభినందనలు తెలియజేశారు. అదే విధంగా బండి రమేష్ కి తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎ.రేవంత్ రెడ్డి కి కమ్మ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. కమ్మవారి ఐక్యత కోసం కమ్మవారి పిల్లల భావితరాల భవిష్యత్తు కోసం సాయశక్తుల కృషి చేస్తానని ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాప్రా మాజీ కార్పొరేటర్ పాతూరి రామారావు, తార్నాక అడుసు మల్లి చిట్టి వీరయ్య, మన్నే నాగమల్లేశ్వరి, వేమూరి రమేష్ బాబు రాంబాబు, కొల్లి కల్పనా చౌదరి, దుద్దిపూడి శ్రీనివాసరావు, మాధవి, గద్దె భవాని, ముప్పాళ్ళ నవీన్ చౌదరి, జిఏ చౌదరి, నాగేశ్వరరావు, చంద్రమౌళి మొదలగువారు పాల్గొన్నారు.

## గోవుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు

**-మహేశ్వరం జోన్ డీసీపీ నారాయణ రెడ్డి**




ఇబ్రహీంపట్నం(నేటి శుభోదయ) ప్రతినిధి మే 19:రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకుని గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపట్టింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ కేపివి. రాజు ఆధ్వర్యంలో హిందువాహిణి, గోరక్షక్, బీజేపీ నాయకులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం జోన్ డీసీపీ నారాయణ రెడ్డి హాజరై, పోలీసుల భద్రతా ఏర్పాట్లు మరియు కార్యాచరణను వివరించారు. మాల్ గ్రామంలో నిర్వహించే పశువుల సంతను సందర్శించి క్రయవిక్రయాల గురించి ఆరా తీసారు. అనంతరం మీడియాతో మాట్లాడుతు అక్రమ రవాణాకు ఆస్కారం ఉన్న ప్రధాన మార్గాలపై నిఘా పెట్టేందుకు రెండు కీలక ప్రాంతాల్లో ప్రత్యేక చెక్‌పోస్ట్‌లను ఏర్పాటు చేసినట్లు డీసీపీ తెలిపారు.శ్రీశైలం హైవే సమీపంలో రెండు చెక్‌పోస్ట్‌లు రోజుకు మూడు షిఫ్టుల చొప్పున 24 గంటలూ (24/7) పనిచేస్తాయని, ప్రతి షిఫ్ట్‌కు ఒక సబ్-ఇన్‌స్పెక్టర్ ఎస్సై ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తారని స్పష్టం చేశారు. ప్రధాన రహదారులే కాకుండా, లోపలి ప్రత్యామ్నాయ మార్గాల్లో గత 10 రోజులుగా రాత్రి వేళల్లో రాండమ్ వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని, రాబోయే రోజుల్లో వీటిని మరింత ముమ్మరం చేస్తామని చెప్పారు.గోసంరక్షణ సమితి సభ్యులకు ప్రస్తుతమున్న చట్టాలపై అవగాహన కల్పించారు. సమాచార మార్పిడిని వేగవంతం చేసేందుకు ప్రత్యేక వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసినట్లు డీసీపీ వెల్లడించారు. అయితే, గోరక్షకులు గానీ, మరెవరైనా గానీ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని, రోడ్లపై వాహనాలను ఆపడం వంటి పనులు చేయకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఏదైనా అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు చేరవేయాలని,వారిపై చట్టపరమైన చర్యలు పోలీసులే తీసుకుంటారని సూచించారు.కలెక్టర్ మున్సిపల్ అధికారుల సహకారంతో పట్టుబడిన పశువులను సురక్షితంగా ఉంచడానికి ఇబ్రహీంపట్నంలో ఒకటి, ఆమంగల్‌లో మరొక పశువుల కొట్టాన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. ఒక వాహనంలో నిర్దేశిత సంఖ్య కంటే ఎక్కువ పశువులను రవాణా చేస్తే జంతు హింస నిరోధక చట్టం కింద కఠిన కేసులు నమోదు చేస్తామన్నారు. అలాగే వెటర్నరీ వైద్యులు ధృవీకరించిన సర్టిఫికెట్లు ఉంటేనే రవాణాకు అనుమతి ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని డీసీపీ నారాయణ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి, యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ఇక రాజీ లేదు

**- ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ తుది హెచ్చరిక**

**- త్వరలో ముగ్గురు మంత్రులకు అల్టిమేటం జారీ**




ఖమ్మం, నేటి శుభోదయ ::: జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం ఇకనైనా స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ జ్వాలలు రగులుతాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్-హెచ్ 2843) ఖమ్మం జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం దక్కే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వాన్ని ముందుగానే అప్రమత్తం చేసిన సంఘటన తమ ఫెడరేషన్ ఆధ్వర్యంలోనే జరిగిందని వారు పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల కేటాయింపులో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తే ఇక ఉద్యమం తప్పదన్నారు. త్వరలో జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులకు అల్టిమేటం జారీ చేసి, స్పష్టమైన కార్యాచరణ కోరనున్నట్లు తెలిపారు. కలం పట్టిన చేతులు ఇక ఉద్యమ జెండా ఎత్తుకుంటాయి అంటూ నాయకులు హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించకపోతే పెన్‌డౌన్, భారీ నిరసన ర్యాలీలు, ధర్నాలు, మండల కేంద్రాల నుంచి హైదరాబాద్ వరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను తమ ఫెడరేషన్ ఎట్టి పరిస్థితుల్లో సహించదన్నారు.ఇప్పటి వరకు గాంధేయ మార్గంలో వినతిపత్రాలు, శాంతియుత నిరసనలు చేపట్టామని, కానీ ప్రభుత్వ వైఖరిలో మార్పు కనిపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి అర్హులైన ప్రతి జర్నలిస్టు హక్కు సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల కల నెరవేరే దాకా ఉద్యమం ఆగదు అని వారు తేల్చిచెప్పారు.

## ఇబ్రహీంపట్నంలో విద్యార్థినిపై లైంగిక దాడి కేసు

**-వివరాలు వెల్లడించిన మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డి**




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ )ప్రతినిధి మే 19:ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి కేసు వివరాలను మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ కేసులో నిందితుడైన ఉదయ్ అనే విద్యార్థిని పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు.నిందితుడు ఉదయ్ ఇద్దరూ ఇబ్రహీంపట్నం పరిధిలోని ఒకే ఇంజనీరింగ్ కాలేజీలో థర్డ్ ఇయర్ చదువుతున్నారు. వీరిద్దరి మధ్య కొంతకాలంగా స్నేహం ఉంది. ఈ క్రమంలో ఈ నెల 15వ తేదీన ఉదయ్ సదరు విద్యార్థినికి ఫోన్ చేసి దిల్ సుఖ్‌నగర్ వెళ్లి టీ తాగుదామని నమ్మించి, ఆమె ఉంటున్న హాస్టల్ నుండి బైక్‌పై తీసుకెళ్లాడు.దిల్ సుఖ్‌నగర్‌లో టీ తాగిన అనంతరం తిరిగి వస్తుండగా, మార్గమధ్యంలో ఒక మద్యం షాపు వద్ద ఉదయ్ మద్యం కొనుగోలు చేశాడు. అక్కడ నుండి బిడిఎల్ (బీడీఎల్) రోడ్డు వైపు కారును తీసుకెళ్లి, నిర్మానుష్య ప్రాంతంలో ఆపి విద్యార్థినితో బలవంతంగా మద్యం తాపించాడు.ఆ తర్వాత రాత్రి 11 గంటల సమయం కావడంతో, “ఈ రాత్రికి మా ఫ్రెండ్ రూమ్‌లో ఉందాం” అని చెప్పి ఆమెను తన స్నేహితుడి గదికి తీసుకెళ్లాడు. అక్కడ ఆమెపై బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డాడు. మరుసటి రోజు ఉదయం బాధితురాలు హాస్టల్‌కు చేరుకుని జరిగిన విషయాన్ని గ్రహించి,బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసిందని?ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, నిందితుడు ఉదయ్‌ను శనివారం అదుపులోకి తీసుకుని జుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు డీసీపీ నారాయణ రెడ్డి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా డిసిపి ?విద్యార్థులకు పలు హెచ్చరికలు, సూచనలు:చేశారు: ఇబ్రహీంపట్నం పరిధిలో అనేక ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయని, వేలాది మంది విద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్నారని తెలిపారు. స్నేహం పేరుతో పరిమితులు దాటి ప్రవర్తిస్తే కఠిన చట్టాల కింద కేసులు నమోదవుతాయని, దీనివల్ల జీవితాలు నాశనమవుతాయని హెచ్చరించారు.రాత్రి సమయాల్లో తిరగొద్దు: విద్యార్థులు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, రాత్రి 9 లేదా 10 గంటల తర్వాత హాస్టళ్లు దాటి బయటకు రావద్దని సూచించారు. రాత్రి 11 గంటల తర్వాత రోడ్లపై తిరిగే విద్యార్థులను పోలీస్ స్టేషన్‌కు తరలించి కౌన్సిలింగ్ ఇస్తామని, చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే కేసులు పెడతామని స్పష్టం చేశారు.కళాశాల యాజమాన్యాల బాధ్యత: విద్యార్థుల ప్రవర్తనలో ఏదైనా తేడా కనిపిస్తే కాలేజీ యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారం అందించి కౌన్సిలింగ్ ఇప్పించాలని డీసీపీ కోరారు.

## ఖాకీల నిర్బంధంలో లంబాడీల గళం..

**కొత్తూరు ఎల్.హెచ్.పి.ఎస్ మండల అధ్యక్షుడు బాబు రాజ్ నాయక్ అక్రమ అరెస్ట్!**

**ప్రభుత్వానికి గిరిజన శ్రేణుల ఘాటు హెచ్చరిక!**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 19: షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలంలో తమ ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ దేవాలయాన్ని ఎవీణూ పరిధిలో నిర్మించాలంటూ, హక్కుల సాధన కోసం శాంతియుతంగా పోరాడుతున్న గిరిజన పోరాట యోధులను చూసి ప్రభుత్వం వణికిపోతోందనీ ఎద్దేవ చేశారు. నేడు హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నివాస ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో, ఎల్ హెచ్ పి ఎస్ కొత్తూరు మండల అధ్యక్షుడు బాబురాజ్ నాయక్ మరియు యూత్ కమిటీ అధ్యక్షుడు వినోద్ నాయక్ ను ఈరోజు ఉదయాన్నే కొత్తూరు పోలీసులు ఆయన నివాసం వద్ద అత్యంత అక్రమంగా అదుపులోకి తీసుకున్నారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు -- ఖాకీల గస్తీకి లొంగేదే లేదు!

లంబాడిల ఆత్మగౌరవ పోరాటాన్ని అణచివేయాలని చూడటం రేవంత్ రెడ్డి ప్రభుత్వ దివాళాకోరుతనానికి నిదర్శనం. తెల్లవారకముందే ఇళ్లపై పడి నాయకులను నిర్బంధిస్తే ఉద్యమాలు ఆగిపోతాయనుకోవడం పాలకుల భ్రమ. ఈ అక్రమ అరెస్టులను గిరిజన సమాజం తీవ్రంగా ఖండిస్తోంది.అక్రమ అరెస్టులతో మా గుండెల్లో రగులుతున్న ఉద్యమ స్ఫూర్తిని ఆపలేరనీ నిర్బంధాలు ఎక్కువైతే తిరుగుబాటు అంతకంతకూ రెట్టింపవుతుందనీ బాబురాజ్ నాయక్ హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని లేనిపక్షంలో రానున్న రోజుల్లో ప్రభుత్వ పతనం ఖాయం.. భారీ ఎత్తున రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి ఊపిరి పోస్తామని తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

## - యాదాద్రిలో తెలంగాణ కేబినెట్ భేటీ..

**- రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర చర్చ**

**- యాదగిరిగుట్టలో కేబినెట్ సమావేశం**

**- గతంలో మేడారంలో కేబినెట్ భేటీ**

**- తనదైన శైలిలో సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాలు**

హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాజకీయాలు, పాలనా నిర్ణయాల్లో ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గ (కేబినెట్) సమావేశం నిర్వహణ అత్యంత ఆసక్తికరంగా మారింది.ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం కాకుండా, కేబినెట్ సమావేశాన్ని వాయిదా వేసే యోచనలో రేవంత్‌రెడ్డి సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి ప్రధాన కారణం ప్రముఖ పుణ్యక్షేత్రమైన బాసరలో ప్రారంభం కానున్న ‘సరస్వతి అంత్య పుష్కరాలు’ కావడం గమనార్హం. అదే సమయంలో, ఈ కేబినెట్ భేటీని కేవలం వాయిదా వేయడమే కాకుండా, హైదరాబాద్ వెలుపల మరో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టలో నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భావిస్తుండటం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

### - బాసర అంత్య పుష్కరాల ప్రభావం

రాష్ట్రంలో అత్యంత పవిత్రమైన, చరిత్రాత్మక ఆధ్యాత్మిక వేడుకగా భావించే ‘బాసర సరస్వతి అంత్య పుష్కరాలు’ ఈ నెల 21వ తేదీన ప్రారంభం కానున్నాయి. గోదావరి నది తీరాన వెలసిన బాసర క్షేత్రంలో జరిగే ఈ అంత్య పుష్కరాలకు తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు చేస్తోంది. ఈ చరిత్రాత్మక వేడుకకు రాష్ట్ర మంత్రివర్గంలోని మెజార్టీ మంత్రులు హాజరుకానున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటం, పుష్కరాల పనులను పర్యవేక్షించడం మంత్రులకు విధిగా మారింది.

### - నిమగ్నమైన యంత్రాంగం

మంత్రులంతా పుష్కరాల పనుల్లో, అధికారిక పర్యటనల్లో నిమగ్నమవ్వడం, బాసరకు వెళ్లనుండటంతో, అదే రోజు నిర్వహించాలనుకున్న కేబినెట్ సమావేశాన్ని వాయిదా వేయడమే ఉత్తమమని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.



### - యాదగిరిగుట్టలో కేబినెట్ సమావేశం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేబినెట్ భేటీని కేవలం వాయిదా వేయాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ నెల 23వ తేదీన ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట (యాదాద్రి)లో కేబినెట్ సమావేశాన్ని నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి యోచిస్తున్నారు. రాజధాని హైదరాబాద్‌లోని సచివాలయానికే పరిమితం కాకుండా, ప్రజలకు, పుణ్యక్షేత్రాలకు దగ్గరగా పాలనను తీసుకెళ్లాలనే ఆలోచనలో భాగంగానే ఈ వ్యూహాన్ని రచిస్తున్నారు. యాదగిరి లక్ష్మీనరసింహస్వామి కొలువై ఉన్న ఈ పవిత్ర క్షేత్రంలో కేబినెట్ భేటీ నిర్వహించడం ద్వారా ఆధ్యాత్మిక, రాజకీయ సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లవచ్చని సీఎం భావిస్తున్నారు.

### - గతంలో మేడారంలో కేబినెట్ భేటీ

రాజధాని హైదరాబాద్ వెలుపల కేబినెట్ భేటీలు నిర్వహించడం సీఎం రేవంత్‌రెడ్డికి ఇది కొత్తేమీ కాదు. గతంలో ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన సమ్మక్క - సారలమ్మ జాతర సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన మంత్రివర్గ సహచరులతో కలిసి మేడారంలోనే కేబినెట్ సమావేశాన్ని నిర్వహించారు. అక్కడికక్కడే జాతర ఏర్పాట్లు, భక్తుల సౌకర్యాలు, నిధుల విడుదలపై కీలక నిర్ణయాలు తీసుకుని రికార్డు సృష్టించారు. ఇప్పుడు అదే తరహా వ్యూహాన్ని యాదగిరిగుట్టలోనూ అమలు చేయాలని చూస్తున్నారు. దీనివల్ల స్థానిక సమస్యలపై తక్షణమే స్పందించే అవకాశం లభిస్తుందని నమ్ముతున్నారు.

### - తనదైన శైలిలో సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాలు

తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తనదైన శైలిలో నిర్ణయాలు తీసుకుంటూ ముందుకెళ్తోంది. బాసర అంత్య పుష్కరాల కారణంగా ఈ నెల 21న జరగాల్సిన కేబినెట్ వాయిదా పడటం, దానిని ఈ నెల 23న యాదగిరిగుట్టకు మార్చాలని యోచించడం అందులో భాగమే. మేడారంలో సాధించిన విజయవంతమైన అనుభవంతో, ఇప్పుడు యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా తెలంగాణ కేబినెట్ ఎలాంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోబోతుందో తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే. ఈ పరిణామం అటు ఆధ్యాత్మిక రంగంతో పాటు ఇటు తెలంగాణ రాజకీయాల్లోనూ పెద్ద ఎత్తున ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# దేశంలోకి 'ఆర్థిక తుఫాన్

**– మోడీ విధానాలపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు**

**సామాన్యుడిపైనే ఆర్థిక భారం**



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: దేశ ఆర్థిక పరిస్థితిపై లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ తప్పుడు విధానాల వల్ల దేశంలో త్వరలోనే భారీ 'ఆర్థిక తుఫాన్' రాబోతోందని, దీనివల్ల సామాన్య ప్రజలు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.మంగళవారం రాయ్‌బరేలీలో విలేకరులతో మాట్లాడిన ఆయన, ప్రధాని నరేంద్ర మోడీ ఆర్థిక వ్యూహాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

### - సామాన్యుడిపైనే ఆర్థిక భారం

ప్రధాని మోడీ మార్చిన ఆర్థిక నిర్మాణం (అదానీ-అంబానీ మోడల్) ఎక్కువ కాలం నిలబడదని, అది త్వరలోనే కుప్పకూలిపోతుందని రాహుల్ గాంధీ జోస్యం చెప్పారు. రాబోయే ఆర్థిక సంక్షోభం వల్ల మోడీకి కానీ, అదానీ- అంబానీలకు కానీ ఎటువంటి నష్టం జరగదని కేవలం సామాన్య ప్రజలు మాత్రమే అపూర్వమైన కష్టాలను ఎదుర్కొంటారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థ క్లిష్ట పరిస్థితుల్లో ఉంటే, ప్రధాని తగిన చర్యలు తీసుకోకుండా ప్రజలను విదేశీ పర్యటనలు మానమంటున్నారని, కానీ ఆయనేమో ప్రపంచ పర్యటనలు చేస్తున్నారని విమర్శించారు.

# ఐకేపీ వివోఏల ఆవేదన, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా సమ్మెబాట

**– మండల కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం**



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: 20 ఏళ్లుగా గ్రామీణ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ఐకేపీ వివోఏలు ఇప్పుడు తమ హక్కుల కోసం రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది గ్రామ దీపికల సమైక్య అధ్యక్షురాలు వేల్పుల సుశీల, మండల ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ ఉమా అన్నారు. మే 19 న మంగళవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో వివో ఏల జేఏసీ ఆధ్వర్యంలో రెండు టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వ్యాప్తంగా ఉన్నటువంటి వివో ఏ లు సభ్యులు అందరూ ఏకమై 22న జరపతలపెట్టిన సమ్మె పై సుదీర్ఘ చర్చలు జరిపి అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు .ప్రభుత్వం మాపై చిన్న చూపు చూస్తుందని మా సమస్యల పరిష్కార కోసం ఎన్నిసార్లు విన్నవించుకున్న స్పందన లేదు అందుకే సమ్మె మార్గం ఎంచుకోవాల్సి వచ్చిందని, ప్రస్తుతం ప్రారంభమైన సమ్మెతో గ్రామీణ స్థాయిలో ఐకేపీ కార్యకలాపాలు నిలిచిపోయే పరిస్థితి నెలకొంది అని, అయితే తమ పోరాటం న్యాయమైనదే అని స్పష్టం చేస్తున్నారు. మా సమస్యలు పరిష్కరించేంత వరకు ఈ సమ్మె కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. గ్రామాల్లో మహిళా సంఘాల బలోపేతం నుంచి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వరకు ఎన్నో బాధ్యతలు నిర్వర్తించినా, తమ సేవలకు సరైన గుర్తింపు దక్కలేదని వివోఏలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైగా మహిళల శ్రమను గౌరవించాల్సిన ప్రభుత్వాలు వారిపై పని ఒత్తిడి పెంచుతూ కనీస భద్రత కల్పించక పోవడంపై విమర్శలు విమర్శలు గుప్పిస్తున్నారు. గ్రామీణ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న బీవో నిర్లక్ష్యం చేయడం సరైనదా అనే ప్రశ్నలు ఇప్పుడు వినిపిస్తున్నాయి. "గ్రామ అభివృద్ధికి మేమే వెన్నెముక, కానీ మా కష్టానికి విలువ ఎక్కడ?" అంటూ మహిళా కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఏళ్ల తరబడి తక్కువ వేతనాలతో, ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తూ కుటుంబాలను పోషించడం కష్టమైందని వారు చెబుతున్నారు.వెట్టిచాకిరిలా మారిన ఉద్యోగంరోజంతా గ్రామాల్లో తిరుగుతూ ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేస్తున్నప్పటికీ, కనీస హక్కులు కూడా లభించకపోవడం బాధాకరమని వివోఏలు పేర్కొంటున్నారు. పని మాత్రం పెరుగుతూనే ఉందిగానీ, వేతనాలు మరియు సౌకర్యాలు మాత్రం అదే స్థాయిలో ఉండిపోయాయని విమర్శిస్తున్నారు.మమ్మల్ని వీడని ప్రభుత్వం రోడ్డు ఎక్కిన మహిళా కార్మికులుసమస్యలను ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతోనే సమ్మెబాట పట్టామని మహిళలు తెలిపారు. మండల కేంద్రాల్లో నిరసనలు, ర్యాలీలు నిర్వహిస్తూ తమ డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా పోరాటం కొనసాగిస్తున్నారు."సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం ఆగదు" అని వివోఏల జేఏసీ స్పష్టం చేసింది. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగ భద్రత, గౌరవ వేతనం, గుర్తింపు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.గ్రామీణ మహిళల సాధికారత కోసం పనిచేసిన మహిళలే ఈరోజు తమ హక్కుల కోసం రోడ్డెక్కడం సామాజిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది."గ్రామీణ అభివృద్ధి వెనక ఉన్న మహిళల బాధ ఎవరికి కనిపించదా?" అనే ప్రశ్న ఇప్పుడు ప్రతి ఒక్కరినీ ఆలోచింప జేస్తోంది. ఈ కార్యక్రమం లో ఐకెపి వివో ఏ ల జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల, గౌరవాధ్యక్షురాలు పోలూరి విజయలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ ఉమా, పోలిశెట్టి అరుణ, మేకల కృష్ణవేణి, ఉపేంద్ర, గుంతేటి విజయ్ కుమారి, గుగ్గిళ్ళ విజయ, కామినేని కరుణ, బొడ్డు కుసుమ, గడ్డి కొప్పుల ఉష, నాగమణి, తాళ్లపల్లి నరేష్, మహంకాళి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఏదులాపురం మున్సిపల్ ఇంటిగ్రేటెడ్ భవన సముదాయాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: తరుణిహట్లో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ భవన సముదాయ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.ఏదులాపురం మున్సిపాలిటీ తరుణిహట్ వద్ద చేపట్టిన ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణ పనులు ఆమె మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతం చేయడం, నాణ్యత ప్రమాణాలు పాటించడం పై ఆమె ఇప్పటికే అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. భవన నిర్మాణ పనుల పురోగతిని, నిర్మాణ ప్రమాణాలను, అందుబాటులో ఉన్న వసతులను ఆమె క్షేత్రస్థాయిలో సమీక్షించారు.ఈ భవన నిర్మాణం సుమారు రూ. 22కోట్లతో నిర్మించబడుతుందని, దీన్ని సకాలంలో నిర్మించేలా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సముదాయంలో మొత్తం 17 రకాల కార్యాలయాలు నిర్మించబడుతున్నాయన్నారు. ఇది పూర్తయితే ప్రజలకు అన్ని రకాల సేవలు ఒకేచోట లభ్యమవుతాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఈఎంసీ చైర్‌పర్సన్ పీ.అనిత, ఆర్అండ్బీ డీఈ భగవాన్, కమిషనర్, తహసీల్దార్ విజయేంద్ర రెడ్డి, ఎంపీడీవో రవికుమార్, ఎంఈవో మూడ్ శ్రీనివాస్, ఆర్ అండ్ బీ ఏఈ కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# పశువుల సంతను సందర్శించి తనిఖీలు

**-మహేశ్వరం డిసిపి నారాయణరెడ్డి.-ఇబ్రహీంపట్నం ఏసిపి కె వి రాజు.**

**-యాచారం ఎస్ హెచ్ ఓ నందీశ్వర్ రెడ్డి.**




ఇబ్రహీంపట్నం(నేటి శుభోదయ)ప్రతినిధి మే 19:మంగళవారం పోలీసు సిబ్బంది మాల్ గ్రామంలోని పశువుల సంత సందర్శించి, పశువుల రవాణా, కొనుగోలు విక్రయాలపై తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పశువుల యజమానులు,వ్యాపారులు రవాణా వాహన డ్రైవర్లకు అక్రమ వధ నివారణ, జంతువులపై క్రూరత్వం నివారణ పశువుల సురక్షిత రవాణాకు సంబంధించిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సరైన గాలి, ఆహారం, నీరు అవసరమైన జాగ్రత్తలు లేకుండా పశువులను అధిక సంఖ్యలో వాహనాల్లో తరలించవద్దని హెచ్చరించారు.డ్రైవర్లు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే పత్రాలను కలిగి ఉండాలని, నిబంధనల ప్రకారం మాత్రమే పశువులను రవాణా చేయాలని సూచించారు. అలాగే, పశువైద్య అధికారి పశువుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి,రవాణాకు ముందు సరైన ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆదేశించారు. అక్రమ వధ, జంతువులపై క్రూరత్వం లేదా నిబంధనలకు విరుద్ధంగా పశువుల రవాణా వంటి ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు తెలియజేశారు.

# రేపు సిడి తాండకు ఎమ్మెల్యే రాక

**రూ.20 లక్షలతో అండర్ డ్రైనేజ్ పనులు ప్రారంభోత్సవం**

**కాంగ్రెస్ పార్టీ నందిగామ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 19: నందిగామ మండలంలోని సిడి తాండ గ్రామపంచాయతీ పరిధిలోని రేపు ఉదయం 10 గంటలకు అయ్యప్ప టెంపుల్ సమీపంలోని రెడ్డి కాలనీలో సర్పంచ్ గబ్రు చౌహాన్ ఆధ్వర్యంలో రూ. 20 లక్షలతో అండర్ డ్రైనేజ్ పనులు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న పాల్గొన్ననున్నట్లు కాంగ్రెస్ పార్టీ నందిగామ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు,వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు,మీడియా సోదరులు,పార్టీ నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

# పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయండి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం**

**పెండింగ్ బిల్లుల చెల్లింపుకు ప్రభుత్వం సిద్ధం**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 19:పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ దగ్గరుండి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లా మంత్రులకు ఎమ్మెల్యేలకు స్వయంగా సూచించారు. మంగళవారం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని మంత్రులు జూపల్లి కృష్ణారావ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి, రాకేష్ రెడ్డి, వంశీకృష్ణ, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితరులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారితో మాట్లాడినట్లు చైర్మన్ వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి పలు కీలక సూచనలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసినట్లు వీర్లపల్లి శంకర్ తెలిపారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి వీలైనంత త్వరగా భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. భూసేకరణ నిధుల విషయంలో జాప్యం జరగకుండా వెంటనే చెల్లింపులు జరిగేలా చూస్తామని సీఎం పేర్కొన్నారని ఆయన స్పష్టం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులపై జిల్లా మంత్రులు సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఇతర సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మంత్రులు ఎమ్మెల్యేలు తీసుకెళ్లారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు. జిల్లాలో సమస్యల పరిష్కారం పనుల్లో పురోగతిపై మంత్రుల ఆధ్వర్యంలో తరచూ తనను కలవాలని సీఎం ఆదేశించినట్లు తెలిపారు. ఇ భేటీ సందర్భంగా ఎమ్మెల్యే, రాష్ట్ర భద్రత సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ సంతోషం వ్యక్తం చేశారు. యుద్ధ ప్రాతిపదికన పాలమూరు రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్టు తీరుపై స్పందించి భూసేకరణ వాటికి చెల్లించాల్సిన బిల్లులతో పాటు పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేయడం ఎంతో శుభ పరిణామం అని తెలిపారు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణానికి ఒక్కొక్కటిగా సమస్యలు తీరిపోతున్నాయని వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వయంగా ధన్యవాదాలు తెలియజేసినట్లు తెలిపారు..

# నక్సల్ రహిత తెలంగాణకు కృషి చేసిన పోలీసు అధికారులకు కేంద్ర హోంమంత్రి సన్మానం



మల్కాజిగిరి కమిషనరేట్ , మే 19: తెలంగాణను నక్సల్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో విశేష కృషి చేసిన తెలంగాణ పోలీసు శాఖ సీనియర్ అధికారులను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పూర్‌లో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్, రాష్ట్ర భద్రతా సలహాదారు బి. శివధర్‌రెడ్డి, ఆపరేషన్స్ డీజీపీ డాక్టర్ అనిల్‌కుమార్, మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, తెలంగాణ ప్రత్యేక నిఘా విభాగం బృందాన్ని అభినందించారు. నక్సలిజం నిర్మూలనలో తెలంగాణ పోలీసులు చూపిన అప్రమత్తత, వ్యూహాత్మక చర్యలు, అంకితభావాన్ని కేంద్ర హోంమంత్రి ప్రశంసించారు.అంతర్గత భద్రత బలోపేతం, ప్రజల ప్రాణాలు--ఆస్తుల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఈ సన్మానం తెలంగాణ పోలీసుల ధైర్యసాహసాలకు, నిరంతర కృషికి లభించిన గౌరవంగా అధికారులు అభిప్రాయపడ్డారు

# సెల్‌ఫోన్ డ్రైవింగ్‌పై జవహర్‌నగర్ ట్రాఫిక్ పోలీసుల ఉక్కుపాదం

**నాగారం--దమ్మాయిగూడలో ప్రత్యేక తనిఖీలు ఒక్కరోజే వందకుపైగా కేసులు నమోదు**




జవహర్ నగర్,మల్కాజిగిరి కమిషనరేట్ , మే 19 : వాహనాలు నడుపుతూ సెల్‌ఫోన్‌లో మాట్లాడుతున్న డ్రైవర్లపై జవహర్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. మల్కాజిగిరి కమిషనరేట్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జవహర్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం, దమ్మాయిగూడ ప్రాంతాల్లో మంగళవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపిన వందకుపైగా వాహనదారులపై కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ సీఐ శివశంకర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్‌ఫోన్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. ఒక చేత్తో ఫోన్ పట్టుకుని మరో చేత్తో వాహనం నడపడం ప్రాణాలతో చెలగాటమాడటమేనన్నారు. ఫోన్‌లో మాట్లాడుతున్న సమయంలో డ్రైవర్ దృష్టి పూర్తిగా రోడ్డుపై ఉండదని, ఏకాగ్రత కోల్పోవడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. అనుకోకుండా ఎదురుగా వాహనాలు, పాదచారులు వచ్చినప్పుడు వాహనంపై నియంత్రణ కోల్పోయి ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు.మొబైల్ డ్రైవింగ్ కారణంగా గతంలో ఎన్నో ఘోర ప్రమాదాలు చోటుచేసుకున్నాయని గుర్తుచేశారు. ముఖ్యంగా మెదక్ జిల్లాలో స్కూల్ బస్సు డ్రైవర్ సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనం నడపడం వల్ల జరిగిన రైలు ప్రమాదంలో చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన ఘటనను ఉదాహరణగా ప్రస్తావించారు. పరధ్యానంతో డ్రైవింగ్ చేయడం వల్ల అమాయకుల ప్రాణాలు బలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వాహనదారులు అత్యవసర కాల్ వచ్చినప్పుడు వాహనాన్ని రోడ్డు పక్కన సురక్షితంగా ఆపి మాట్లాడిన తర్వాత మాత్రమే ప్రయాణం కొనసాగించాలని సూచించారు. "మనకు వచ్చే కాల్స్‌లో ఎక్కువశాతం అత్యవసరమైనవి కావు.. ప్రాణాల కంటే ఫోన్ ముఖ్యం కాదు" అని స్పష్టం చేశారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, సంగీతాన్ని ఆస్వాదిస్తూ నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు.ఇకపై సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని, ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ జోజి, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని అన్నదాతలకు చేయూత

**50 శాతం డిస్కౌంట్‌తో పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ**

**– రైతులకు కీలక సూచనలు చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**




హైదరాబాద్, నేటి శుభోదయ ::: రాష్ట్రంలోని రైతులకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. 'రైతునేస్తం' కార్యక్రమంలో భాగంగా సచివాలయంలో ఇవాళ పచ్చిరొట్ట విత్తనాల పంపిణీని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారికంగా ప్రారంభించారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ఈ విత్తనాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రైతులకు మేలు చేసేందుకు గాను పచ్చిరొట్ట, జీలుగ, జనుము, పిల్లపెసర విత్తనాలను 50 శాతం భారీ రాయితీ తో అందిస్తున్నామని ప్రకటించారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని మంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రైతులు యూరియా వాడకాన్ని తగ్గించి, భూసారాన్ని పెంచేందుకు పచ్చిరొట్ట పంటలను ఎక్కువగా సాగు చేయాలన్నారు. సేంద్రీయ పద్ధతుల ద్వారా భూమిని కాపాడు కుంటూనే అధిక దిగుబడులు సాధించాలి మంత్రి తుమ్మల ఆకాంక్షించారు.

### - రైతులకు కీలక సూచనలు

నిస్సారంగా మారిన నల్లబీడు భూములను తిరిగి సాగులోకి తెచ్చేందుకు, వాటి పునరుద్ధరణకు రైతులు జిప్సం ను వినియోగించాలని మంత్రి తుమ్మల సూచించారు. అదేవిధంగా సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా, రైతులకు అధిక ఆదాయాన్ని తెచ్చిపెట్టే ఆయిల్ పామ్ వంటి లాభదాయకమైన పంటల వైపు అన్నదాతలు దృష్టి పెట్టాలని మంత్రి తుమ్మల పిలుపునిచ్చారు.

# - స్నేహం కోసం- మరణించిన స్నేహితుని కుమార్తె వివాహానికి బాసట

**– రూ.5.60 లక్షల వితరణ అందజేసిన తోటి స్నేహితులు**

**– చేయి చేయి కలిపి స్నేహబంధం చాటిన వేళ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్వార్థం, సంకుచితత్వం రాజ్యమేలుతున్న ఈ రోజుల్లో ఆ స్నేహితులు స్నేహ బంధాన్ని చాటుకున్నారు. భౌతికంగా ఈ లోకంలో లేని తన స్నేహితుని కుమార్తె వివాహానికి బాసటగా నిలిచారు. పన్నెండేళ్ళ కిందట మరణించిన తన స్నేహితుడు మెచ్చేలా మిత్ర ధర్మాన్ని ఈ లోకానికి చాటి చెప్పారు. "స్నేహమంటే ఇదేరా" అంటూ చేయి చేయి కలిపి చనిపోయిన స్నేహితుని కుటుంబ వివాహంలో వాళ్ళంతా పెళ్లి పెద్దలయ్యారు. ఖమ్మం నగరానికి చెందిన ఎండి మహబూబ్ అలీ మున్సిపాలిటీ కార్యాలయంలో ఉద్యోగిగా పని చేసేవాడు. 2013లో ఆయన అకస్మాత్తుగా గుండె పోటుకు గురై మృత్యువాత పడ్డాడు. ఆ సమయంలో పెద్దదిక్కు కోల్పోయిన ఆ కుటుంబం ఎన్నో రకాలుగా ఇబ్బందులను ఎదుర్కొంది. ఇప్పుడు మహబూబ్ అలీ కుమార్తెకు పెళ్లి నిశ్చయమైంది. ఇదే సమయంలో ఖమ్మం జమ్మిబండ ప్రాంతంలోని జ్యోతి బాలమందిర్ 1986-87తెలుగు మీడియం బ్యాచ్ అతని పదవ తరగతి మిత్రులు తమ స్నేహ బంధాన్ని చాటుకోవాలని గట్టిగా నిర్ణయించుకున్నారు. వివిధ రంగాల్లో ఉన్నతంగా స్థిరపడిన ఆ స్నేహితులు చేయి చేయి కలిపి అనూహ్యంగా లక్షల సొత్తును సేకరించారు. పదో తరగతిలో కలిసి చదువుకున్న తన స్నేహితుని జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ తలా కొంత సాయంగా వేసుకొని రూ.5.60 లక్షల మొత్తాన్ని కూడబెట్టారు. మంగళవారం ఖమ్మం లో జరిగిన తమ స్నేహితుడి కుమార్తె వివాహంలో రూ.5.60 లక్షల మొత్తాన్ని అందజేసి వారంతా మిత్ర ధర్మాన్ని చాటి చెప్పారు. మహబూబ్ అలీ స్నేహితులైన ఎన్ ఆర్ ఐ లు డాక్టర్ సుధాకర్, నాగుబండి ముత్యాలరావు, చింతలపూడి శ్రీకాంత్, ఎం .మాధవి ,శివాజి,స్థానికంగా ఉంటున్న డాక్టర్ రామరాజు,ఆర్.సత్యనారాయణ ,పవన్ తదితరులు ఈ వితరణ సేకరణను ముందుండి నడిపించడం హర్షణీయం. నిజంగా ఇదే కదా స్నేహం అంటే స్నేహానికి అర్థం మారుతున్న ఈ కాలంలో ఎప్పుడో చనిపోయిన పదో తరగతి స్నేహితుడిని గుర్తు పెట్టుకుని ఆయన కుమార్తె పెళ్లికి తోటి స్నేహితులంతా సహకరించడం అద్భుతమే మరి.

# డబ్బు కోసం.. మట్టి తింటున్నారు

**నక్షబాటలను, పాటు కాలువలను ఆక్రమిస్తే సహించం**

**భూ బకాసురుల భరతం పడతాం**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 19:ప్రకృతి సిద్ధమైన వనరులకు ఆటంకం కలిగిస్తే మానవ మనుగడ ప్రశ్నార్థకమవుతుందని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు అన్నారు. మంగళవారం నందిగామ మండలం మొదల్లగూడెంలోని సర్వేనెంబర్ 292 భూముల్లో ఆక్రమణకు గురైన నీటి పరివాహ ప్రదేశాలను పరిశీలించారు. సర్కారు భూములను చౌకగా తీసుకొని న క్షబాటులను,కాలువలను, కుంటలను ధ్వంసం చేస్తే రాబోయే రోజుల్లో భారీ వరద విపత్తుకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. గతంలో టిడిపి హయాంలో పాటు కాలువలు, చెక్ డ్యాములు నిర్మించిందని, జన్మభూమి, ప్రజల వద్దకు పాలన వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు లబ్ధి చేకూర్చిందన్నారు. ప్రకృతి సిద్ధంగా వచ్చే నీటి పరివాహక ప్రదేశంలో కళాశాలను నిర్మించి వరద నీటిని పక్కదారి మళ్లించిన వారిపై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాల నిర్మాణం పేరుతో ప్రభుత్వ భూముల్లోని మట్టిని తీసి వ్యాపారం చేయడం సిగ్గుచేటు అన్నారు. మొదల్లగూడలో వంతెన వద్ద వరద నీరు రాకుండా వేసిన సిమెంటు పలకలను తొలగించే లా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ ఇఇ చంద్ర ప్రకాష్ కు సూచించారు. సింబాసిస్ ఇచ్చిన 40 ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే వెంట మామిడిపల్లి శ్రీకాంత్ రెడ్డి, గడ్డం జంగయ్య, చీకుర్తి సుదర్శన్, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# గుడేపాడు "గుడి" లో దోపిడి...

**గస్తీ పోలీస్ వారికి చిక్కిన దొంగలు..**

**రూ 2 లక్షల పైగా విలువైన వస్తువుల అపహరణ...**

హనుమకొండ జిల్లా ప్రతినిధి ( ఆత్మకూర్) నేటి శుభోదయ;(మే 19): హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం లోని గుడిపాడు గ్రామంలోని రామాలయం గుడిలో సోమవారం రాత్రి దొంగలు దోపిడీ చేసినట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది. గుడిపాడు జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న రామాలయ దేవాలయంలో గుర్తుతెలియని వ్యక్తులు గుడి తాళాలు పగలగొట్టి దోపిడీ చేసినట్ల గ్రామస్తులుచర్చించుకుంటున్నారు. గుడిలో విలువైన వెండి వస్తువులు రెండు లక్షల విలువ కలిగిన వివిధ సామాగ్రిని అపహరించకపోయినట్లు తెలిసింది. మంగళవారం తెల్లవారుజామున గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గుడి తలుపులు తెరిచి ఉండగా లోపలికి వెళ్లి చూడగా దోపిడి జరిగినట్లు గుర్తించి వెంటనే స్థానిక పోలీస్ వారికి సమాచారం ఇచ్చినట్లు తెలిసింది.

దొంగలు దోచుకుని తాగి నిద్రపోయారా.

గుడిపాడు రామాలయం గుడిలో దొంగలు దోపిడి చేసి అందులో ఉన్న విలువైన వస్తువులను తీసుకొని ఒక వాహనంలో ఆత్మకూరు శివారులో కి ప్రయాణించి గ్రామ శివారులో ఆదిమరసి నిద్రపోయినట్లు తెలిసింది. అదే సమయంలో స్థానిక ఆత్మకూరు పోలీస్ స్టేషన్ గస్తీ బృందం రాత్రి పెట్రోలింగ్ చేస్తూ తెల్లవారుజామున ఈ దొంగల వాహనం మీద దృష్టి పడినట్లు తెలిసింది. వారిని అదుపులోకి తీసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు.వారి దగ్గర రామాలయంలోని గుడి వస్తువులు దొరికినట్లు తెలిసింది. అయితే ఇది ఇలా ఉండగా రామాలయం గుడి లో దొంగలు పడ్డ విషయం పై రామాలయం చైర్మన్ స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ విషయమై స్థానిక పోలీస్ అధికారులు దర్యాప్తు చేసి దోపిడి పై ముమ్మరంగా ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఈ దొంగల ముఠా ఎక్కడ నుండి వచ్చింది.? అందులో ఎవరు ఉన్నారు ఇంకా ఏ

# రేవంత్ పోవాలి, కేసీఆర్ రావాలి అనే నినాదంతో ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వం కోసం ఎదురు చూస్తున్నారు

**: మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**- ఖమ్మం 44వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లోకి చేరికలు**

**- పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి పువ్వాడ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పోవాలి, కేసిఆర్ రావాలి అనే నినాదంతో ముందుకు వెళ్ళాలని తెలంగాణ రాష్ట్ర మాజీ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం నగరంలో గల 44వ డివిజన్ లో పార్టీ చేరికల కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ మోసం చేసి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని, ఇందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని చెప్పారు. 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకోవడం కాదు ప్రజలకు ఏం చేశారో చెప్పాలి అని తెలిపారు.ఆనాడు బీఆర్ఎస్ చేసిన ఖమ్మం అభివృద్ధిని కాంగ్రెస్ నేతలు మేము చేశామని మందికి పుట్టిన బిడ్డను మా బిడ్డ అన్నట్టు ముద్దుపెట్టుకున్నారు అని చెప్పారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని కాంగ్రెస్ నేతలు ఫ్లెక్సీలు, బ్యానర్ల వేసుకొని ప్రచారం చేస్తున్నారు. అన్నీ మతాలకు వర్గాలకు మంచి చేసిన పార్టీ మా బీఆర్ఎస్ మాత్రమే అని తెలిపారు. చెడు తర్వాత మంచి, చీకటి తర్వాత వెలుగు వస్తుంది. తప్పకుండా మళ్లీ వస్తాం అని తెలిపారు. కష్టపడి జీవనం సాగించే పేదలు నాతో కలిసి నడిచారు అని తెలిపారు. 44వ డివిజన్ లో పువ్వాడ తో ఉన్న పేదలను కాంగ్రెస్ నాయకులు ఇబ్బందులకు గురిచేశారు కానీ గుండె ధైర్యంతో పువ్వాడ వెంటే నిలబడ్డారు అని తెలిపారు. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చారు. ఓట్లు వేసిన పేదల మీదనే మార్కెట్ లో ఇబ్బందులు పెట్టారు అని తెలిపారు. మార్పు అన్నారు కానీ ప్రజలు బతుకులు ఏం మారలేదు కాక ఉన్న కరెంట్ పోతుంది, అపరిశుభ్రంగా నగరం తయారయింది అని తెలిపారు. పదవులు చూసుకుని మురిసిపోవడం, తప్పా ప్రజలకు కాంగ్రెస్ చేసింది ఏమీ లేదు అని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతీ ఊరూవాడా తిరిగి పార్టీ కోసం పనిచేస్తా, ప్రజల్లో చైతన్యం తీసుకోస్తాం అని పువ్వాడ తెలిపారు. వెలుగుమట్లలో పేదల ఇళ్లు కూల్చి కబ్జాదారులకు అప్పగిద్దామని కాంగ్రెస్ నేతలు అనుకుంటే మేము ప్రతిఘటించి పేదలకు అండగా నిలిచాం అని గుర్తు చేశారు. కేబుల్ బ్రిడ్జి మంజూరు చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం, కాంగ్రెస్ నేతలు కేబుల్ బ్రిడ్జి తీగలు పట్టుకుని వేలాడినా ఎవరు మంజూరు చేశారో ప్రజలకు తెలుసని దుయ్యబట్టారు. కార్యక్రమంలో మెహమూద్,మొయిన్,జానీ,సాయి,అజాస్,సోహైల్,జావీద్ తదితరులు పార్టీలో చేరారు.నాయకులు ఆర్ జె సి కృష్ణ,పగడాల నాగరాజు,తాజుద్దీన్,మక్బుల్,బచ్చు విజయ్ కుమార్,బత్తుల మురళీ,శీలంశెట్టి వీరభద్రం,బుర్రి వెంకటేశ్వర్లు,బుర్రి వినయ్,బుడిగం శ్రీను,పాలడుగు పాపారావు,గొల్లపుడి రాంప్రసాద్, మాటేటి కిరణ్,మోరంపూడి సాయి,షకీనా,ఖదీర్,మోహన్ రావు, షకీల్,గౌరీనాద్,వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంస్కృతి పరిరక్షణ కోసం కళాకారులంతా ఐక్యం కావాలి

- కళల ద్వారా ప్రజల్లో అభ్యుదయ భావజాలాన్ని పెంపొందించాలి-- బహుళ సంస్కృతిని దెబ్బతీసే మనువాద ఫాసిస్టు భావజాలాన్ని ఓడిద్దాం- ప్రజా కళాకారులు సమాజాన్ని చైతన్యపరిచే కర్తవ్యాన్ని ముందుకుతీసుకెళదాం- మే 25, 26తేదీల్లో హైద్రాబాద్లో ప్రజానాట్లమండలి రాష్ట్ర మహాసభలు- ఐదు వేల మంది కళాకారులతో భారీ ప్రదర్శనను విజయవంతం చేయాలి- ఘనంగా ప్రజానాట్య మండలి మహాసభలు, ఇప్టా ఆవిర్భావ ఉత్సవాలు- ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి వేముల కొండల రావు



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: ప్రజా సంస్కృతి పరిరక్షణ కోసం కళాకారులంతా ఐక్యం కావాలని, కళల ద్వారా ప్రజల్లో అభ్యుదయ భావజాలాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి వేముల కొండల రావు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజానాట్య మండలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం 'శేషగిరిభవన్'లో 4వ రాష్ట్ర మహాసభల ప్రచార వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుళ సంస్కృతిని దెబ్బతీసే మనువాద ఫాసిస్టు భావజాలాన్ని ఓడిద్దాం అనే నినాదంతో ఈ మహాసభలు జరుగుతున్నాయని, ప్రజా కళాకారులు సమాజాన్ని చైతన్యపరిచే కర్తవ్యాన్ని బాధ్యతగా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. మే 25, 26 తేదీల్లో ప్రజానాట్యమండలి రాష్ట్ర మహాసభలు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్నాయని ఆయన వెల్లడించారు. మే 25న ఇప్టా 84వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హిమాయత్ నగర్ లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయం నుండి నారాయణగూడా మార్వెల్ ఫంక్షన్ హాల్ వరకు ఐదు వేల మంది కళాకారులతో నిర్వహించే భారీ ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మే 26న హిమాయత్ నగర్ లోని తేరా ఫంథ్ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరగబోయే ప్రజానాట్య మండలి మహాసభలు, ఇప్టా ఆవిర్భావ ఉత్సవాలకు ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సినీ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న, సిపిఐ నాయకులు ఈటి నరసింహ, చాడ వెంకటరెడ్డి పాల్గొంటున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు శనిగారపు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి నిమ్మల రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షురాలు మేదిని లక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు కటకం కొమరయ్య దార్ల లక్ష్మి, జిల్లా కోశాధికారి రామడుగు రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స కోసం లక్ష రూపాయల ఎల్ఓసి అందజేత

**. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**



మంథని, మే-19,నేటి శుభోదయ:మంథని నియోజకవర్గం రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామానికి చెందిన రాగుల సతీష్ అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు తెలుపగా వెంటనే స్పందించి సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తశీ వీరికి ఒక లక్ష ఎల్ఓసి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. లక్ష రూపాయల ఎల్ఓసి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని విస్తృతంగా పెంచాలి

**: ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ - అండర్గ్రౌండ్ విద్యుత్ లైన్ల పనులు నాణ్యతతో పూర్తి చేయాలి- మోడల్ సోలార్ విలేజ్లలో రెండు నెలల్లో సోలార్ ప్యానెల్ల ఏర్పాటు పూర్తి చేయాలి- సబ్స్టేషన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలి- గిరిజన ప్రాంతాలు, మిగిలిన హాబిటేషన్లకు వంద శాతం విద్యుత్ కనెక్టివిటీ కల్పించాలి - విద్యుత్ శాఖ పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ :::జిల్లాలో గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని విస్తృతంగా పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లో విద్యుత్ శాఖ పనుల పురోగతిపై టీజీఎన్పీడీసీఎల్, టీజీ రెడ్కో అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రత్యేకంగా గిరిజన గ్రామాల్లో విద్యుత్ సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందుబాటు లోకి రావాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో సోలార్ ప్యానెల్ల ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. మిగిలిన అన్ని హాబిటేషన్లు, గృహాలకు వంద శాతం విద్యుత్ కనెక్టివిటీ కల్పించాలని ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలను ప్రత్యక్షంగా సందర్శించి విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయో లేదో పరిశీలించాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో 52 అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుదీకరణ పనులు పెండింగ్లో ఉన్నాయని, వీటిని అత్యంత త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ లైన్ల పనులను అత్యుత్తమ నాణ్యతతో చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి వంద మీటర్లను ఒక బ్లాక్గా గుర్తిస్తూ భవిష్యత్తులో నిర్వహణ, మరమ్మత్తులు అవసరమైన సమయంలో ఖచ్చితమైన ప్రాంతాన్ని సులభంగా గుర్తించే విధంగా వ్యవస్థ రూపొందించాలని సూచించారు.జిల్లాలో విద్యుత్ స్తంభాలపై కేబుల్, నెట్ లైన్లు ఉండటం వల్ల అంతరాయాలు కలగకుండా సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. మధిర పట్టణంలో అండర్గ్రౌండ్ విద్యుత్ లైన్ల ఏర్పాటులో భాగంగా కేబుల్, ఇంటర్నెట్ సేవల సంస్థలతో సమన్వయ సమావేశం నిర్వహించాలని సూచించారు. విద్యుత్ లైన్లతో పాటు కేబుల్, నెట్ లైన్లను కూడా భూగర్భంలో ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని ఆదేశించారు.భవిష్యత్తులో మున్సిపల్, త్రాగునీటి, తదితర శాఖల పనుల సమయంలో భూగర్భ విద్యుత్ లైన్లు దెబ్బతినకుండా స్పష్టమైన సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రత్యేక అండర్గ్రౌండ్ కంపార్ట్మెంట్ కేటాయింపు సాధ్యతను కూడా పరిశీలించాలని సూచించారు.జిల్లాలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా అన్ని రంగాలకు సరిపడేలా సబ్స్టేషన్ మౌళిక వసతులను నవీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. సబ్స్టేషన్ నిర్మాణాలకు సంబంధించిన భూసమస్యలను అత్యంత త్వరగా పరిష్కరించాలని, ప్రతి సబ్స్టేషన్ పనిని వేగవంతం చేసి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సూచించారు.సాంకేతికంగా అనుకూలమైన భూమి అందుబాటులో లేని ప్రాంతాల్లో భూసేకరణ ప్రక్రియ చేపట్టాలని, అవసరమైన అంచనాలు సక్రమంగా పూర్తి చేసి త్వరితగతిన సమర్పించాలని అధికారులకు సూచించారు.ఖమ్మం జిల్లాలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద రెండు చోట్ల ఒక మెగావాట్ సోలార్ ప్రాజెక్టులు నిర్మిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో ఒక ప్రాజెక్టు పూర్తయిందని, రెండవ ప్రాజెక్టు పనులు ఈ నెలాఖరులోగా పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు.మోడల్ సోలార్ విలేజ్ పథకం క్రింద ఖమ్మం జిల్లాలో 27 గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇందులో బోనకల్ మండలంలోని 22 గ్రామాలు ఉన్నాయని చెప్పారు. గృహ జ్యోతి పథకం లబ్ధిదారుల ఇళ్లలో 2 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఇంటి ద్వారా సుమారు 240 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని తెలిపారు. అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్ను గ్రిడ్కు విక్రయించడం ద్వారా ప్రజలకు నెలకు 300 నుండి 400 రూపాయల వరకు ఆదాయం లభించడంతో పాటు ఉచిత విద్యుత్ ప్రయోజనం కూడా అందుతుందని వివరించారు.మోడల్ సోలార్ విలేజ్లలో వ్యక్తిగత గృహాలు, ప్రభుత్వ సంస్థలు కలిపి మొత్తం 9 వేల 418 నిర్మాణాల్లో సోలార్ ప్యానెల్ల ఏర్పాటును వచ్చే రెండు నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 27 గ్రామాల్లో మొత్తం 4,371 మంది రైతులకు సోలార్ పంప్సెట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. టీజీ రెడ్కో పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని మరింత పెంచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో టీజీఎన్పీడీసీఎల్ ఎస్ఈ శ్రీనివాస చారి, టెక్నికల్ డిఈ బాబురావు, డిఈలు రామారావు, నాగేశ్వర రావు, రమేష్, భద్రుపవర్, శ్రీనివాస రావు, రెడ్కో జి.ఎం. అజయ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వర్గ పోరాటాలు సాగించడమే సుందరయ్యకిచ్చే ఘన నివాళి

**: సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**



భద్రాచలం, నేటి శుభోదయ ::: వర్గ పోరాటాలు సామాజిక పోరాటాలు సాగించడమే సుందరయ్యకు మనమిచ్చే ఘన నివాళి అని సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శమని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, ఆదర్శ జీవి అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య తన కుటుంబం నుండి వర్గ,సామాజిక పోరాటం ప్రారంభించారని అన్నారు. మూఢ ఆచారాలకు, నమ్మకాలకు వ్యతిరేకంగా కృషి చేశారని అన్నారు. బహుముఖ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పార్టీ నిర్మాణానికి కృషి చేశారని గుర్తు చేశారు. యువత విప్లవ రాజకీయాల వైపు ఆలోచించాలని ఆదర్శవంతమైన రాజకీయాలు కమ్యూనిస్టులతోనే సాధ్యమని అన్నారు. దేశంలో బిజెపి రాజకీయ కుట్రల ద్వారా, ఎలక్షన్ కమిషన్, ఈ డి, సి బి ఐ మొదలగు రాజ్యాంగ యంత్రాంగాన్ని ఉపయోగించుకొని అధికారంలోకి వస్తుందని అన్నారు. కమ్యూనిస్టుల పని అయిపోలేదని మరిన్ని పోరాటాల ద్వారా ముందుకు సాగుతామని అన్నారు. బిజెపి మతోన్మాద ముప్పు నుండి దేశాన్ని కాపాడడం కోసమే తమిళనాడులో టీవీకె పార్టీకి కమ్యూనిస్టులు మద్దతు ఇచ్చారని అన్నారు. కేంద్రంలోని బిజెపి విధానాల వల్ల దేశ ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడుతోందని బిజెపి విధానాలకు వ్యతిరేకంగా రానున్న కాలంలో ప్రజా పోరాటాలు కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.



### సుందరయ్య స్ఫూర్తితో స్థానిక సమస్యలపై పోరాటాలు సాగించాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి

రాజకీయ పోరాటంతో పాటు స్థానిక సమస్యలపై ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహించడమే కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యకు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సారెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలులో వైఫల్యం చెందుతుందని తక్షణమే హామీలు అమలు చేయాలని ఆయన అన్నారు. భద్రాచలం పట్టణాభివృద్ధికి ఆటంకంగా ఉన్న ఐదు పంచాయతీలను వెంటనే భద్రాచలంలో కలపాలని కరకట్ట అభివృద్ధికి నిధులు కేటాయించాలని అందుకు ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని వార్డులలో స్థానిక సమస్యలు పెరిగిపోయి ఉన్నాయని ఆ సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహించడమే సుందరయ్యకు మనమిచ్చే నివాలని అన్నారు. సభకు ముందుగా సుందరయ్య చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు పూలమాలవేయగా పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ యలమంచి సీతారామయ్య చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పి సంతోష్, కుమార్, డి సీతాలక్ష్మి వార్డు మెంబర్ ఇరప అనసూయ, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, నకిరేకంటి నాగరాజు, చుక్క మాధవరావు, యు జ్యోతి, ఎస్ అజయ్ కుమార్, జీవనజ్యోతి, ధనకొండ రాఘవయ్య, కొలగాని రమేష్,కుంజా శ్రీనివాస్, కనక శ్రీ, సంద్ర భూపేంద్ర, సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, డివైఎఫ్ఐ నాయకులు డి సతీష్ కుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు రవీంద్ర, డి రామకృష్ణ,కుంజా విజయ, జి ఝాన్సీ,వై పూర్ణిమ, అల్లాడి సత్యవతి కాక రమణ రాయల రాములు తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపాలెంలో గ్రామపంచాయతీ స్థలం ఆక్రమణ

**- హెచ్చరిక బోర్డు తొలగించి ఇంటి నిర్మాణం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: రఘునాథపాలెం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీకి చెందిన స్థలాన్ని ఆక్రమిస్తూ ఓ వ్యక్తి ఇంటి నిర్మాణ పనులు చేపట్టడం స్థానికంగా కలకలం రేపుతోంది. గత ఏడాది ఇదే స్థలంలో ఆక్రమణదారుడు ఫెన్సింగ్ ఏర్పాటు చేయగా, గ్రామ పంచాయతీ కార్యదర్శి అనురాధ స్పందించి ఫెన్సింగ్ తొలగించారు "ఇది గ్రామపంచాయతీ స్థలం ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అంటూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసారు.అయితే తాజాగా అదే స్థలంలో హెచ్చరిక బోర్డును తొలగించి మళ్లీ నిర్మాణ పనులు ప్రారంభించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బహిరంగంగానే నిర్మాణ సామగ్రి నిల్వ చేసి పనులు కొనసాగిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీ స్థలాన్ని కబ్జా చేస్తూ ఇంటి నిర్మాణం సాగుతున్నా చర్యలు లేకపోవడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గ్రామంలో ప్రజా అవసరాలకు వినియోగించాల్సిన స్థలాలను కొందరు అక్రమంగా స్వాధీనం చేసుకుంటే భవిష్యత్లో పంచాయతీకి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే రెవెన్యూ, పంచాయతీ అధికారులు జోక్యం చేసుకుని ఆక్రమణను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.


- స్థానికులు ఆగ్రహం

"గతంలో అధికారులు స్వయంగా ఫెన్సింగ్ తొలగించి హెచ్చరిక బోర్డు పెట్టారు. ఇప్పుడు అదే బోర్డును తొలగించి నిర్మాణం చేస్తున్నా చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యకరం" అని స్థానికులు మండిపడుతున్నారు. గ్రామపంచాయతీ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, లేకపోతే మరిన్ని ఆక్రమణలకు తావుంటుందని హెచ్చరిస్తున్నారు.

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగల పరమేష్ పెండ్లి రోజు వేడుక

**-ఆరుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నూకం బాలరాజ్**

**-ప్రధాన కార్యదర్శి చిందం శ్రీశైలంఇందిరమ్మ కమిటీ సభ్యులు**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మే 19;మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో సోమవారంరాత్రి జరిగినయూత్ కాంగ్రెస్ ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షుడు బుడిగల పరమేష్ మొదటి పెండ్లి రోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామశాఖ అ ధ్యక్షుడు నూకం బాలరాజ్ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి చిందం శ్రీశైలం ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బుడిగల పరమేష్ వివాసానికి వెళ్లి కేక్ కట్ చేయించి పరమేష్ దంపతులకు పెండ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుడ్డిమల్ల చంద్రయ్య ముదిరాజ్ కావలి శ్రీనివాస్ ముదిరాజ్ హోటల్ఇందిరమ్మకమిటీ సభ్యులు చెరుకు నరసింహ గౌడ్ బుట్టి కృష్ణ ముదిరాజ్ కంబాలపల్లిపల్లి బుగ్గ రాములు నాయకులు దాసరమోని రమేష్ ము దిరాజ్ వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ తలారి కృష్ణ ముదిరాజ్ మనిపాటి వెంకటేష్ చిందం ఐలయ్య నూకం మల్లేష్ ముదిరాజ్ మహమ్మద్ అశ్రప్ బుస్సు రాజు ముదిరాజ్ ఆడేపు మధురావుల జంగయ్యతదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని ఆరుట్ల గ్రామంలో సమ్మర్ క్యాంపు

**-సందర్శించిన మాజీ సర్పంచ్ పెసరకాయల జంగారెడ్డి**

**-హై స్కూల్ ప్రిన్సిపల్ గిరిధర్ ఆధ్వర్యంలో**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మే 19:మంగళవారం ఆరుట్ల మాజీ గ్రామ సర్పంచ్, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీ పెసరగాయల జంగారెడ్డి మంచాల మండల టీ.ఎస్. యు.టి.ఎఫ్. అధ్యక్షుడు డాక్టర్ అజ్మత్ ఖాన్ తో కలిసి ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలోని వసతుల గురించి, వనరుల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.

పాఠశాలలో సమ్మర్ క్యాంపు నిర్వహించడం ఎంతో సంతోషకరమని ఆయన అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ గిరిధర్ ఆధ్వర్యంలో పాఠశాల కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తి అవుతున్నట్టు ఆయన గిరిధర్ గౌడ్ ని ప్రశంసించారు.

పాఠశాలలో ఆహ్లాద కరమైన వాతావరణం ఉన్నదని, ఆయన పాఠశాలలోని క్రీడా మైదానాలు తరగతి గదులు మరియు సైన్స్ ల్యాబ్లు,నూతనముగా కిచెన్ షెడ్లు చూసి ఆయన తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. గత ఎన్నో సంవత్సరాల నుంచి ఆరుట్ల ఉన్నత పాఠశాల ఎంతోమంది మేధావులను తయారు చేసిందని,ఎందరికో విద్యను అందించి వారికి భవిష్యత్తు కల్పించిందని ఆయన ప్రశంసించారు.

పాఠశాలలో ఆవరణలో ఉన్న హాస్టల్స్ ను ఆయన సందర్శించి తన సంతృప్తిని వ్యక్తం చేశారు పాఠశాల ఆవరణలో ఉన్న నర్సరీని పరిశీలించి అందులో ఉన్న మొక్కల గురించి తెలుసుకున్నారు ఆరుట్ల పబ్లిక్ స్కూల్ రంగారెడ్డి జిల్లాలోనే రాష్ట్రంలోనే ఒక నూతన ఒరవడిని సృష్టిస్తుందని ఆయన అన్నారు.

ఉన్నత విద్యా గల ఉపాధ్యాయులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందరూ కలిసి పాఠశాల అభివృద్ధికి తినలేని కృషి చేస్తున్నారన్నారు భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం తప్పనిసరిగా అందిస్తామన్నారు.బాల బాలికల తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల, కళాశాలలకు పంపించాలన్నారు.

ప్రభుత్వం విద్యార్థుల కొరకు పౌష్టికరమైన ఆహారం,ఉచిత దుస్తులు, ఉచిత పుస్తకాలు అందిస్తున్నదని అన్నారు.

